ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

బుధ వారం, ఆగస్టు 05, 2009
తొమ్మిదవ సమావేశము, సంపుటము V నంబరు 3
విరోధినామ సంవత్సర శ్రావణ శు. 15.

**WENESDAY, THE 5TH AUGUST, 2009**

**NINTH SESSION, VOLUME V, NO.3**

**14 SRAVAN, 1931 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వి. భూపాల్‌రెడ్డి<br>శ్రీ వాసిరెడ్డి వరద రామారావు<br>డా. రాయపాటి శ్రీనివాస్<br>డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీ ఎ. రాంరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### బుధ వారం, ఆగస్టు 05, 2009

#### విషయ సూచిక


1. సభా కార్యక్రమము ః
   విషయము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు ః

4. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు (కొనసాగింపు) ః

5. స్వల్ప వ్యవధి ప్రశ్నలు (కొనసాగింపు) ః

6. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

7. ప్రకటనలు ః
   విషయం: i) కమిటీ చైర్‌పర్సన్ల సమావేశం 5-8-2009 న 4 గంటలకు నిర్వహించడం గురించి.
   ii) 4.30 గంటలకు బి.ఎ.సి. సమావేశం నిర్వహించడం గురించి.
   iii) బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థిక శాఖామంత్రి సమాధానం ఐదు గంటలకు చేపట్టటం గురించి.

8. సభా కార్యక్రమము ః
   విషయం: 311 వ నియమం క్రింద చేపట్టు విషయములు మొదలగు వాటి గురించి.

9. లఘుచర్చ ః
   విషయం: ప్రాథమిక, మాధ్యమిక, మరియు ఇంటర్మీడియట్ విద్యపై చర్చ (కొనసాగింపు).

10. సభాకార్యక్రమము ః
   విషయం: i) ఆలస్యంగా ప్రారంభమయిన సభ గురించి.
   ii) శాసన పరిషత్తు కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం గురించి.

11. 2009 – 2010 సంవత్సర వార్షిక ఆదాయ, వ్యయ పట్టిక (బడ్జెట్) పై సాధారణ చర్చకు ఆర్థిక శాఖమంత్రి ప్రత్యుత్తరం ః

*****

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

**2009, ఆగస్టు 05వ తేది, బుధ వారము**

**తొమ్మిదవ సమావేశపు తొమ్మిదవరోజు**

**(సభ ఉదయం గం.10.00 లకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మెన్ ఉన్నారు.)**

<u>సభాకార్యక్రమము</u>

<u>వాయిదా తీర్మానముల అనుమతి గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లి) : అధ్యక్షా, అధ్యక్షా....

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది. సభలో ఇచ్చిన హామీలు, హామీలుగా ఉంటున్నాయి. వాటిని అమలుపరచే చర్యలు ఏమీ తీసుకోవడం లేదు. క్వశ్చన్ అవర్‌లో హామీ ఇస్తున్నారు. సదరు హామీలు అమలు జరగడం లేదు. మరొక రూపంలో ప్రశ్నించే పరిస్థితి ఉంది. అప్పుడు మళ్లీ ఎక్స్‌ట్రా టైమ్ అవుతుంది. రుణ మాఫీని కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. 29.2.08 వరకూ చెల్లించని రుణాలకు వర్తించేలా జరిగింది. కేంద్ర ప్రభుత్వం 31.3.07 వరకూ బకాయిలు ఉన్న వాటికి రద్దు చేసింది. షెడ్యూల్డ్ బ్యాంకులన్నీ అమలుచేసాయి. కానీ మన రాష్ట్రంలో కోఆపరేటివ్ బ్యాంక్స్ 31.12.06 వరకూ బకాయిలు రద్దు చేస్తున్నట్లు ఆప్కాబ్ సర్క్యులర్ ఇచ్చింది. దీని వల్ల కేంద్రం నుండి రావలసిన నిధులు పోతున్నాయి.

MR.CHAIRMAN: I will post this matter.

శ్రీ దాడి వీరభద్రరావు : 50 శాతం రైతులు నష్టపోతున్నారు. హైకోర్ట్‌లో వారు ఉత్తర్వులు ఇచ్చారు. కేంద్రం గైడ్‌లైన్స్ ప్రకారంగా అమలుచేయమనండి. విశాఖపట్టణం జిల్లాలో 43 జడ్జిమెంట్స్ ఇచ్చారు. హైకోర్ట్ ఇచ్చిన జడ్జిమెంట్ లెక్క చేయకపోతే ఎలా?

MR.CHAIRMAN: We will discuss this matter.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, పోలీస్ స్టేషన్‌లో లాకప్ డెత్స్ పెరుగుతున్నాయి. గత వారంలో కృష్ణా జిల్లాలో జరిగింది. నిన్న ఎల్.బి. నగర్‌లో జరిగింది. అందుకే మా ఆందోళనను తెలుపుతున్నాము. కాబట్టి దీనిని ప్రియారిటీగా తీసుకొని చర్చించాలని కోరుతున్నాము.

MR.CHAIRMAN: Mr.Nageshwar Rao, give notice. I will take up this matter.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లి) : కరువు కాలం, నీరు లేదు. కరువు రాష్ట్రంగా ప్రకటించవలసిన అవ సరం ఉంది.

MR.CHAIRMAN: We have decided to take up under the short duration discussion. We have also fixed the date. We will decide at 5.00 P.M. Now, we are proceeding to Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు–వాగ్రూప సమాధానాలు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డురవాణా సంస్థలో గరుడ బస్సులు

ప్రశ్నసెం. 71 (2870)

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు

గౌ.న రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రాష్ట్రంలో గరుడ బస్సులను నడుపుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఎక్కువగా ఈ బస్సులు మధ్యలో బ్రేక్‌డౌన్ అవుతున్నందువలన ప్రయాణీకులకు ఇబ్బంది కలుగుతున్న విషయం కూడా వాస్తవమేనా;

ఇ) ఈ బస్సుల నిర్వహణను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లేదా ఏవేని ఇతర ఏజెన్సీలు చేపడుతు న్నాయా;

ఈ)అయితే, ఆ వివరాలేమిటి? బ్రేక్‌డౌన్‌ను నివారించడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌ.వ రవాణా శాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామరాజు)

అ) అవునండి

ఆ) లేదండి

ఇ) గరుడ బస్సులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉన్న దృష్ట్యా, మొదటి సంవత్సరంలో వాటి నిర్వ హణను తయారీదారుల అధీకృత సర్వీసు కేంద్రాలు చేపట్టాయి. ఆ తరువాత వాటి నిర్వహణను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చేపడుతుంది. భారీ మరమ్మతుల కోసం కొన్ని సౌకర్యాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వద్ద అందుబాటులో లేనందున, శ్రద్ద వహించడం కోసం ఈ వాహనాలను మర మ్మత్తు చేయడానికి అధీకృత సర్వీసు కేంద్రాలను పంపడమయింది.

ఈ) ఈ వాహనాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా సంస్థ డిపోలలో అధీకృత సర్వీసు కేంద్రాల టెక్నీషియన్లను డెప్యూట్ చేసుకోవడం ద్వారా తయారీదారులు మెకానిక్‌లు, సూపర్‌వైజర్లు, డ్రైవర్లకు శిక్షణ ఇచ్చారు. సంస్థ ఈ వాహనాల నిర్వహణను అన్ని స్థాయిలలో నియతకాలిక వ్యవధులలో సమీ క్షిస్తూ ఈ వాహనాల బ్రేక్‌డౌన్‌లను నివారించడానికి అన్ని చర్యలను చేపడుతున్నది.

ఉ.10.10

శ్రీ గాదె శ్రీనివాసుల నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, అత్యవసర పరిస్థితులలో సమావేశాలకు హాజరు కావడం కోసం విశాఖపట్టణం నుండి రాజధాని నగరానికి రావడానికి చాలా సార్లు ఆర్టీసీ గరుడ బస్సులు ఉపయోగపడుతున్నాయి. రైల్వే రిజర్వేషన్ దొరకనప్పుడు, ప్రయివేట్ బస్సులలో రిజర్వేషన్ దొరకనప్పుడు ఈ సేవలను వినియోగించుకుంటున్నాం. చాలా సార్లు గరుడ బస్సులలో ఉన్న ఏ.సీ పనిచేయకపోవడం, వీడియో ద్వారా వచ్చే సినిమా రాకపోవడం, బెడ్ షీట్‌లు సరిగా లేకపోవడం ఇవన్నీ యాదృచ్ఛికంగా పొరపాట్లు జరుగుతాయనే ఉద్దేశంతో సరిపెట్టుకొనే వాడిని. కాని, క్రితం సమావేశాలు ముగిసిన తరువాత జూన్ 7వ తేదీన హైదరాబాద్ నుండి షిరిడీకి ఆర్టీసీ గరుడ బస్సులో వెళ్లడం జరిగింది. సగం దూరం వెళ్ళే సరికి బస్సులో ఏ.సీ పనిచేయడం లేదని చెప్పారు. మరల తిరుగు ప్రయాణంలో కూడా ఏ.సీ పనిచేయడం లేదని చెప్పారు. అప్పుడు కూడా రెక్టిఫై చేయలేదనే ఉద్దేశంతో సరిపెట్టుకున్నాను. మరల, జూన్ 12 వ తేదీన హైదరాబాద్ నుండి విశాఖపట్టణం వెళ్లేటప్పుడు కూడా దారిలో యలమంచిలి దగ్గర బస్సు బ్రేక్ డౌన్ అయింది. అప్పుడు నేను దీని మీద విచారణ చేస్తే ఈ గరుడ బస్సుల నిర్వహణ కర్నాటక రాష్ట్రంలో అయితే వోల్వో కంపెనీ ద్వారా నిర్వహించుట వల్ల అక్కడి బస్సులు చాలా బాగా నడుస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ మన రాష్ట్రంలోని గరుడ బస్సుల నిర్వహణను ఆర్టీసీ వారే సొంతగా చేపట్టడం వల్ల మరియు ఆర్టీసీలో సరైన టెక్నీషియన్స్ లేకపోవడం వల్ల గరుడ బస్సులలో ఏర్పడే చిన్న చిన్న సాంకేతిక లోపాలను సరిచేయకపోవడం వల్ల గరుడ బస్సులు తరచుగా బ్రేక్ డౌన్ అవుతున్నాయని తెలిసింది. ప్రైవేట్ బస్సులలో టికెట్లు దొరక్క వెయిటింగ్ లిస్ట్ కంటిన్యూ అవుతుంటే మన ఆర్టీసీ గరుడ బస్సులలో సీట్లు ఖాళీగా ఉండి వెళ్లడానికి కారణం ఏమిటి? ప్రైవేట్ ఆపరేటర్లు నిర్వహిస్తున్న గరుడ బస్సులలో సీట్లు ఖాళీలు లేకుండా నడపడానికి కారణం ఏమిటి? ఈ గరుడ బస్సు సర్వీసులను ఏ విధంగా సర్దుబాటు చేసి సామాన్యప్రజలకు అందుబాటులోకి తీసుకురావచ్చో ఆలోచన చేయాలని, గరుడ బస్సులను ఇంకా ఎక్కువగా నడపటం ద్వారా ఆర్టీసీకి లాభం చేకూరేందుకు ప్రయత్నించాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, గుంటూరు డిపో నుండి హైదరాబాద్‌కు రెండు గరుడ బస్సులు నడుస్తున్నాయి. గత ఆరు నెలల నుండి దీనిలో ఒకటి పూర్తిగా బ్రేక్ డౌన్ అయిన మాట వాస్తవమేనా? మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, గరుడ బస్సులకు సంబంధించి డెస్టినేషన్లను నిర్ణయించడానికి ఉన్న ప్రాతిపదిక ఏమిటి? తెలంగాణ ప్రాంతంలో కరీంనగర్‌కు ఒకటి, వరంగల్‌కు ఒకటి, గోదావరిఖనికి ఒకటి మొత్తం కలిపినా ఐదారు బస్సులకన్నా ఎక్కువ లేవు. ఈ గరుడ బస్సులను నడపటానికి ఏమైనా అధ్యయనం ఉందా, గరుడ బస్సు నడపటానికి ప్రాతిపదిక ఏమిటని మంత్రిగారిని మీ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : నెల్లూరు, చిత్తూరు ప్రధానమైన జిల్లా కేంద్రాలు. అక్కడ నుండి హైదరాబాదు కు నేరుగా ఆర్టీసీ గరుడ బస్సుల సౌకర్యం లేదు కాబట్టి వాటిని అక్కడ నుండి నడిపేందుకు ఏమైనా అవకాశం ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూలు) : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఉన్న కడప జిల్లాకే గరుడ బస్సు లేదు. దాని గురించి ఏమైనా ఆలోచన చేస్తున్నారని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సెలవిచ్చినట్లు గరుడ బస్సులను ఆర్టీసీ మొట్టమొదటి సారిగా ప్రారంభించడం జరిగింది. మొట్టమొదటిగా 2003 వ సంవత్సరంలో 8 గరుడ బస్సులతో ఈ వోల్వో బస్సు సర్వీసులు ప్రారంభించడం జరిగింది. ఇది స్వీడన్ టెక్నాలజీ. పాత మోడల్స్‌లో ఉన్న గరుడ బస్సులకు మార్గమధ్యమంలో తరచుగా బ్రేక్ డౌన్స్ రావడం వాస్తవం. తరువాత 2006-07 సంవత్సరంలో గరుడ బస్సులను 79 కి పెంచడం జరిగింది. అవి కూడా పాత మోడల్ బస్సులే. తరువాత 2007-08 సంవత్సరం వచ్చేసరికి 89 బస్సులకు పెరిగినాయి. 2008-09 సంవత్సరం వచ్చేసరికి 108 బస్సులకు పెరిగాయి. తక్కువ బస్సులున్నప్పుడు 96 సార్లు బ్రేక్ డౌన్ అయితే 2007-08 వ సంవత్సరంలో 89 బస్సులుంటే 112 సార్లు బ్రేక్ డౌన్ అయ్యాయి. 2008-09 వ సంవత్సరంలో 108 బస్సులుంటే 105 సార్లు మాత్రమే బ్రేక్ డౌన్ అయ్యాయి. మొదట్లో గరుడ బస్సులకు ఏమైనా సాంకేతిక లోపాలు వస్తే బాగుచేయడానికి స్వీడన్ ఇంజనీర్లు వచ్చి చేసేవారు. ఇప్పుడు మన వాళ్లకు కూడా ఈ బస్సుల నిర్వహణలో ట్రైనింగ్ ఇచ్చినప్పటికీ నామమాత్రం రిపేయిర్స్ అంటే ఆయిల్ మార్చడం, టైర్లకు గాలి కొట్టడం మొదలైనవి మాత్రమే చేయడం తప్ప మేజర్ ప్రాబ్లమ్స్ అంటే ఇంజన్‌కు సంబంధించి కాని, లేదా గేర్ బాక్స్ రిపేయిర్ చేయడం వంటివి చేయడానికి స్వీడన్ ఇంజనీర్లే వస్తున్నారు. అధీకృత కేంద్రాలు ఒక్క హైదరాబాద్‌లోనే గాక, విజయవాడ, విశాఖపట్టణం, తిరుపతి పట్టణాలలో కూడా ఉన్నాయి. స్వీడన్ ఇంజనీర్లు అక్కడ ఉండి గరుడ బస్సులకు సర్వీసు చేస్తున్నారు. బెంగుళూరులో వోల్వో బస్సుల తయారీ కేంద్రం ఉంది. గతంతో పోలిస్తే బ్రేక్ డౌన్స్ అంతగా లేవు. ఆక్యుపెన్సీ రేటు విషయానికి వస్తే వోల్వో బస్సులలో 79 శాతం ఉంటే, ఆర్డనరీ బస్సులలో 72 శాతం మాత్రమే ఉంది. అంటె, ఆక్యుపెన్సీ రేటు ఆర్డనరీ బస్సుల కంటె గరుడ బస్సులలో ఎక్కువగా ఉంది. ప్రయివేట్ బస్సులలో ఏమిటంటే గంట, అర గంట లేటుగా బయలుదేరతాయి. వారికి సమయపాలన ఉండదు. కాని, ఆర్టీసీ సమయ పాలనకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన దృష్ట్యా టైం ప్రకారం గమ్యం చేరడానికి ప్రయాణీకులు తగినంత మంది లేకపోయినా ఖాళీగానే వెళ్లుతున్నాయి. సర్వీసులు ఎన్ని ఉన్నాయి, బస్సులు ఎన్ని ఉన్నాయని అడిగిన దానికి రాష్ట్రంలో ప్రస్తుతానికి గరుడ బస్సులు 108 ఉన్నాయి. రాష్ట్ర పరిధిలో 48 రూట్లలో అవి నడుస్తున్నాయి. ఇతర రాష్ట్రాలకు 56 గరుడ సర్వీసులు, ఒక్క హైదరాబాద్‌లో మాత్రం 4 రూట్లలో గరుడ బస్సులు నడుస్తున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులు ఫ్రీక్వెంట్ బ్రేక్ డౌన్స్ గురించి అడుగుతున్నారు.

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, ఫ్రీక్వెంట్ బ్రేక్ డౌన్స్ విషయంలో హైదరాబాద్, విశాఖపట్టణం, తిరుపతి, విజయవాడలలో ఉన్న ఆథరైజ్డ్ డీలర్ల వర్క్‌షాపులకు స్వీడన్ ఇంజనీర్లు వచ్చి మన వాళ్లకు ట్రైనింగ్ ఇస్తున్నారు. ఇప్పుడు గరుడ బస్సుల నిర్వహణలో పరిపూర్ణమైన జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతోంది. డిపోకు బస్సు వచ్చిన వెంటనే క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నారు. గతంతో పోలిస్తే బ్రేక్ డౌన్స్ చాలా వరకు తగ్గాయి. యావరేజ్ బ్రేక్ డౌన్స్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే జరుగుతోంది. గతంలో మార్గమధ్యమంలో చాలాసార్లు బ్రేక్‌డౌన్స్ అయ్యేవి. అది మా రేషియో.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారూ, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ వచ్చింది. ఆసుపత్రులలో పేషంట్లకు కేసు షీట్లు ఎలా ఉంటాయో అదే విధంగా బస్సు వారీగా ఒక కేసు షీట్ పెట్టి ఆధునిక టెక్నాలజీ ద్వారా నమోదు చేయడం వల్ల ఎన్ని కిలోమీటర్లకు, ఎన్ని సార్లు బస్సు బ్రేక్‌డౌన్ అయిందనేది తేలికగా తెలిసిపోతుంది.

శ్రీ యస్. విజయరామరాజు : అధ్యక్షా, కేసు షీటులు కాదు కాని బస్సు ఎన్ని కిలోమీటర్లు ప్రయాణం చేసింది, ఎన్ని సార్లు రిపేయిర్ వచ్చింది అనేది నమోదు చేయడానికి ఒక సిస్టం ఉంది.

## <u>ఎం.పి.డి.ఓ పదవుల ఖాళీలు</u>

ప్రశ్న నం. 72 (2579)

శ్రీ జి. తిప్పే స్వామి(అసెంబ్లి);

గౌరవనీయులైన పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా ;

అ) రాష్ట్రంలోని అనేక మండలాలలో ఎంపిడిఓ పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, అనంతపురం జిల్లాలో ఖాళీగా ఉన్నట్లు గుర్తించిన ఎంపిడిఓ పదవులు ఎన్ని; వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్సా సత్యనారాయణ):

అ) అవునండీ.

ఆ) అనంతపురం జిల్లాలో నేరు నియామకానికి కేటాయించిన 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా కేటాయించిన అభ్యర్థుల ద్వారా ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుంది.

శ్రీ జి. తిప్పే స్వామి : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత ఎంపిడిఓల అవసరం చాలా పెరిగింది. జిల్లాలలో కలెక్టర్లు ఏ విధంగా ఉన్నారో మండలాల్లో ఎంపిడిఓలు మండల కలెక్టర్లుగా ఉన్నారు. దేశంలో ఎక్కడా లేనటువంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ప్రవేశపెడుతున్నారు కాబట్టి సంక్షేమ కార్యక్రమాలన్నీ పూర్తి స్థాయిలో అమలు జరగాలంటే ఎంపిడీవోలు అన్ని మండలాల్లో పూర్తి స్థాయిలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ రోజు చాలా మండలాల్లో సూపరింటెండెంట్లు, ఈవో పిఆర్‌డిలు ఇన్‌చార్జ్ ఎంపిడీఓలుగా ఉన్నారు. అన్ని మండలాలకు పూర్తి స్థాయి ఎంపిడిఓలను నియమించడానికి నేను జడ్‌పి ఛైర్మన్‌గా ఉన్నప్పటి నుండి ప్రయత్నిస్తున్నా ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. అర్హులైన ఈవో, పిఆర్‌డీలకు, సూపరింటెడెంట్లకు పదోన్నతులు ఎప్పుడు కల్పిస్తారు, అదే విధంగా, అనంతపురం జిల్లాలో అన్ని మండలాలకు పూర్తిస్థాయిలో ఎంపిడిఓలను ఎప్పటిలోగా నియమిస్తారో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని అడుగుచున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రత్యేకంగా అనంతపురం జిల్లా గురించి ప్రస్తావించడం జరిగింది. అనంతపురం జిల్లాలో ఉన్న 63 మండలాలకు గాను 45 మండలాల్లో మాత్రమే పూర్తి స్థాయి ఎంపిడిఓలున్నారు. మిగతా 18 మండలాల్లో ఇన్‌ఛార్జ్ ఎంపిడిఓలున్నారు. 14 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మిగతా 4 గురు ఇతర శాఖలకు డెప్యూటేషన్ మీద వెళ్లడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న 1097 మండలాలకు గాను వివిధ కారణాలతో సస్పెండ్ అయిన వారిని, డెప్యుటేషన్ మీద వెళ్లిన వారిని, సెలవుపై వెళ్లిన వారందరిని కూడా కలుపుకుంటే మొత్తం సుమారు 225 వరకు ఖాళీలున్నాయి.

ఉ. 10.20

2007వ సంవత్సరంలో రిక్రూట్‌మెంట్ చేయడం జరిగింది. అందులో సుమారు 63 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగింది కానీ, వివిధ కారణాలవల్ల వాళ్లు జాయిన్ కాలేదు. అందుకని ఆ ఖాళీలు, ఇప్పుడు ఉన్న ఖాళీలు అన్నీ కలుపుకొని కొత్తగా ఏపిపియస్‌సి ద్వారా భర్తీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. ఇప్పటికే ఏపిపియస్‌సి వారికి ప్రభుత్వం లేఖ వ్రాయడం జరిగింది. పూర్తి స్థాయిగా ఎమ్‌డివోలుగానీ, క్రింది స్థాయి ఉద్యోగాలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని గౌరవ సభ్యులు అడిగారు. తప్పకుండా ఎమ్‌డివోల సీనియారిటీ లిస్టు ఫైనలైజ్ చేస్తున్నాము. ఒకటి రెండు నెలల్లో ఫైనలైజ్ అవుతుంది. ఈలోపు ఈవోపిఆర్‌డిలను గానీ లేదా ఆ మండలంలో ఉన్న సూపరింటెండెంట్‌లలో ఎవరైతే సీనియర్‌గా ఉన్నారో వారిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టి కార్యక్రమాలు పూర్తిచేయడం జరుగుతుంది. ఇప్పటికీ ఆ ప్రక్రియ జరుగుతోంది. ప్రమోషన్లు విషయమై గౌరవ సభ్యులు అడిగారు - ప్రమోషన్లు ఇచ్చినప్పుడు కొన్ని అబ్జెక్షన్లు రావడం, వాటిపై కొన్ని న్యాయపరమైన చిక్కులు రావడం జరుగుతుంది కాబట్టి ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం త్వరలో తగు చర్యలు తీసుకుంటుందని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

## <u>చెక్కర కర్మాగారాల పనితీరు</u>

ప్రశ్న నెం. 73 (2695)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, అరికెల నర్సారెడ్డి, బోద కుంటి వెంకటేశ్వర్లు ;

గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) కడప, తెనాలి, నిజామాబాదులలోని సహకార చక్కెర ఫ్యాక్టరీలు చెరుకు కొరత కారణంగా గత సంవత్సరం నుండి మూసివేయబడి ఉన్న విషయం వాస్తవమేనా;

ఆ) ఇతర సహకార చక్కెర ఫ్యాక్టరీల ప్రాంతాలలో ఏదేని చెరుకు కొరత ఉందా;

ఇ) అయితే, చెరుకు అభివృద్ధి కోసం తీసుకున్న చర్య ఏమిటి;

ఈ) కొన్ని ఫ్యాక్టరీలలో రైతులకు చెల్లింపులు బకాయి ఉన్న విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, చెల్లింపులు చేసేందుకు తీసుకున్న చర్య ఏమిటి?

చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీల శాఖ మంత్రి (శ్రీమతి డి.కె. అరుణ) ః

అ)అవునండీ.

ఆ)అవునండీ. ఇతర సహకార చక్కెర ఫ్యాక్టరీల జోను ప్రాంతాలలో అవసరమైనంత చెరుకు లభ్యంగా లేదు.

ఇ) సంబంధిత సహకార చక్కెర ఫ్యాక్టరీల యాజమాన్యాలు చెరుకు ప్రాంతాలను పెంచేందుకు ఈ క్రింది చర్యలను చేపట్టడమవుతున్నది:

1. ఉచిత రవాణా ఛార్జీలతో మెరుగు పరిచిన మేలు రకం చెరుకు విత్తనాన్ని, రుణం/సబ్సిడీ ప్రాతిపదికపై ఇతర అవసరాలను సమకూర్చడం .

2. వడ్డీ లేని రుణం ప్రాతిపదికపై చెరుకు పెంపకం సభ్యులకు పొలాలలో బోరు బావులను ఏర్పాటు చేయడం.

3. సబ్సిడీ ప్రాతిపదికపై చెరుకు అభివృద్ధి మండళ్ల ద్వారా క్రిమిసంహారక మందులను, కలుపు మొక్కల నివారకాలను, పి.వి.సి. పైపులను ఏర్పాటు చేయడం.

4. బ్యాంకుల నుండి పంట రుణాలను సమకూర్చడం.

5. ఉత్తమ పంట యాజమాన్య పద్ధతులను అవలంబించడం, చెరకు కొత్త మొలక పంటలలో అంతరాన్ని భర్తీ చేయడం వంటి వాటి ద్వారా సూక్ష్మ సేద్యం, ఉప-ఉపరితల సేద్యం క్రిందకు మరింత ప్రాంతాన్ని తీసుకుని వచ్చి, ఉత్పాదకతను మెరుగుపరచడం.

6. చట్టబద్ధమైన కనీస ధరకు పైబడి, అదనపు ధరను చెల్లించడం, (ఎస్.ఎం .పి) "కొనుగోలు పన్ను ప్రోత్సాహకాన్ని" ఇవ్వడం .

7. 9.5 శాతం చక్కెర రికవరి పై మెట్రిక్ టన్నుకు రూ.1077.60 వంతున 2009-10సీజనుకు అధిక చట్టబద్ధమైన కనీస ధరను ప్రకటించడం దీనిని పోల్చుకుంటే ఇది గత సీజనులోని మెట్రిక్ టన్నుకు రూ.811.80 కంటే ఒక మెట్రిక్ టన్నుకు రూ. 265.80 అధికంగా ఉంది. తత్ఫలితంగా చెరుకు విస్తీర్ణంలో మెరుగుదల ఏర్పడుతుంది.

ఈ) 2008-09 కాలానికి సరఫరా చేసిన చెరుకుగాను అన్ని సహకార చక్కెర ఫ్యాక్టరీలు చెరుకు పెంపకందార్లకు చెల్లించవలసిన చట్టబద్ధమైన కనీస ధరను కొనుగోలు పన్ను ప్రోత్సాహకాన్ని చెల్లించివేశాయి. అయితే, 2008-09 కాలానికి అదనపు ధర క్రింద కొన్ని ఫ్యాక్టరీలు మిగిలిన రూ.2.69కోట్లను చెల్లించవలసి ఉంది.

ఉ)మిగిలిన మొత్తాన్ని త్వరితగతిన చెల్లించవలసిందిగా చక్కెర ఫ్యాక్టరీలను ఆదేశించడమయింది.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, కడప, నిజామాబాద్, తెనాలి మూడు ఫ్యాక్టరీలను మూసివేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. అయితే, కడపకు రూ.14కోట్లు ఇవ్వడం జరిగింది. ఫ్యాక్టరీ మూసివేసే దశలో ఉన్నదని తెలిసినప్పటికీ అందులో సుమారు 7కోట్ల రూపాయలు వారు మెటీరియల్ నిమిత్తం ఖర్చుపెట్టినట్లు తెలిసింది. దానిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. దానిపై దర్యాప్తు జరిపించాలని కోరుతున్నాను. నిజామాబాద్, తెనాలి ఫ్యాక్టరీలలో పి.ఎఫ్‌లు, ఇన్సూరెన్స్ చెల్లించలేదు. సుమారు సంవత్సరం నుండి వర్కర్స్‌కి జీతాలు చెల్లించలేదు. పి.ఎఫ్.ని చెల్లించకపోవడం వల్ల గొడౌన్స్‌ని సీజ్ చెయ్యడం జరిగింది. షుగర్ అమ్మకం నిలిచిపోయింది. కనీసం ఆ పి.ఎఫ్. చెల్లించేలాగా చర్యలు తీసుకొని, షుగర్‌ని అమ్ముకునేలాగా చర్యలు తీసుకుంటే వారికి జీతాలు క్లియర్ చేస్తారు. కాబట్టి దానికి తగిన ఆర్థిక సహాయం చేసి, సంవత్సరం నుండి వారికి

చెల్లించవలసిన జీతాలు, పి.ఎఫ్, ఇన్సూరెన్స్ మున్నగునవి చెల్లించేలాగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదా? రెండవది కేన్ డెవలప్‌మెంట్ గురించి కేన్ అవైలబిలిటీ ఎంత ఉన్నది, డెఫిసిట్ ఎంత ఉన్నదనే స్టేట్‌మెంట్ సభ ముందు పెట్టి ఉంటే బాగుంటుంది. తరువాతైనా ఆ స్టేట్‌మెంట్ మాకు అందచేస్తే మాకొక అవగాహన ఉంటుంది. ఆధునికీకరణకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది. అయితే ఆ ప్రతిపాదనలను టేకప్ చెయ్యలేదు. ఇప్పుడు వాటిని రివైజ్ చెయ్యమంటే రూ.35 కోట్లు ఉన్న స్కీమును రూ.64 కోట్లు చేస్తున్నారు. రూ. 64 కోట్లు ఉన్నదానిని తొంభైకోట్లు చేసి పంపిస్తున్నారు. ఇందులో ఎంత ఫ్రాడ్ఉన్నదనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలన చేయాలి. ఎంత మిస్ యూజ్ చేస్తున్నారనే విషయాన్ని పరిశీలించి, ఇటువంటి పరిస్థితులలో కూడా మోడ్రనైజేషన్ చేస్తారా? లీజుకి ఇస్తారనే ప్రతిపాదన ఉన్నట్లు మాకు తెలిసింది. దీనిపై ప్రభుత్వం సరైన వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రైతులకు పేమెంట్లు రెండు కోట్ల అరవై తొమ్మిది లక్షలు ఇవ్వాలి. షుగర్ ఫ్యాక్టరీల రైతుల ఆర్థిక పరిస్థితి ఏమీ బాగుండడంలేదు. ప్రభుత్వం సహాయం చేసి ఆ పేమెంట్స్ చేసే చర్యలు తీసుకుంటుదా? 11 షుగర్ ఫ్యాక్టరీలు మొలాసిస్‌ను ఇతర రాష్ట్రాలకు అమ్ముకునేవారు. ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలవారు ఎక్కువగా కొనుక్కునేవారు. వాళ్లు దానిని పశు దాణాకి, స్పాంజి ఐరన్‌కి, లిక్కర్‌కు ఎక్కువగా ఉపయోగించుకునేవారు. కానీ ప్రైవేటు డిస్టిలరీలంతా ఇతర రాష్ట్రాలకు అమ్మాలనేది బ్యాన్ చేసి ఈ రాష్ట్రంలోనే అమ్మాలనే నిబంధనలు పెట్టడం జరిగింది. దానివల్ల తొమ్మిది వేలరూపాయలకు అమ్ముకు నేది, ఈ రాష్ట్రంలోనే అమ్ముకుంటే ఆరువేల రూపాయలు వస్తోంది. అంటే మూడు వేల రూపాయలు టన్నుకి లాస్ వస్తోంది. ఈ రకంగా ఇప్పటికే ఆరు కోట్ల రూపాయలు సహకార షుగర్ ఫ్యాక్టరీలకునష్టం వచ్చింది. భవిష్యత్తులో ఈ రకమైన బ్యాన్‌ను తొలగించి ఇతర రాష్ట్రాలకైనా ఎక్కడ రేటు ఎక్కువ ఉంటే అక్కడ అమ్ముకునే విధానాన్ని అనుమతిస్తారా, అని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీమతి డి.కె.అరుణ : అధ్యక్షా, కడప షుగర్ ఫ్యాక్టరీలో కేన్ రిక్వైర్‌మెంట్ 2160 హెక్టారులలో ఉండాలి. 2008-09 సంవత్సరంలో కేవలం మూడువందల హెక్టారులలో కేన్ వెయ్యడం జరిగింది. అక్కడ క్రషింగ్ జరగలేదు.

ఉ. 10.30

నిజామాబాద్ జిల్లాలో కూడా 2,160 హెక్టార్లకు గాను, 565 హెక్టార్లలో పంట వేయడం జరిగింది. క్రిందటి సంవత్సరం ఆ జిల్లాలో కూడా క్రషింగ్ జరగలేదు. తెనాలిలో కూడా 2,160 హెక్టార్లకు గాను, 652 హెక్టార్లలో పంట వేయడం జరిగింది. అక్కడ కూడా క్రషింగ్ జరగలేదు, ప్రక్కన ఉన్న షుగర్ ఫ్యాక్టరీలకు రైతులు పండించిన పంటను తరలించడం జరిగింది. నిజామాబాద్ జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించి వర్కర్ల జీతాల గురించి, పిఎఫ్‌ల గురించి, ఇన్సూరెన్సుల గురించి అడిగారు. నిజామాబాద్ జిల్లాలో జీతాలు ఇవ్వడం జరిగింది. తెనాలిలో 3 నెలలకు సంబంధించి జీతాలు ఇవ్వవలసి ఉంది, అది కూడా త్వరలోనే ఇవ్వడం జరుగుతుంది. మోడరైజేషన్ గురించి ఫస్ట్ ఫేజ్‌లో నాలుగు ఫ్యాక్టరీలకి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. అందులో చోడవరానికి సంబంధించి టెండర్లు పిలవడం జరుగుతోంది. మిగిలిన అన్నింటిని త్వరలో మోడరైజేషన్ జరిగే ప్రక్రియను ప్రారంభిస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, కేన్ ఎవైలబులిటీ గురించి చెప్పమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ :- అధ్యక్షా, చోడవరం, తాండువా, కొవ్వూరు, రేణిగుంట, తుని, ఇతర రాష్ట్రాలకు మొలాసిస్ అమ్మాలంటే ఎక్స్‌పోర్టు ఫీజు క్రింద ఒక టన్నుకు రూ.2,500 రూపాయాలు పే చెయ్యవలసి ఉంటుంది. అయినా ఒరిస్సా ప్రాంతానికి ఎక్స్‌పోర్ట్ చేయడం జరిగింది. నష్టాలలో ఉన్న మూడు ఫ్యాక్టరీలను లీజుకి ఏమైనా ఇస్తున్నారా అని గౌరవ సభ్యులు అడిగారు, నష్టాలున్న పరిశ్రమలను లీజ్‌కి ఇవ్వాలా, లేక రివైవ్ చేయడానికి అవకాశం ఉందా అని ఇంకా పరిశీలన చేస్తున్నాము. బిట్‌కో మొదలగు కంపెనీలకు సంబంధించి ఇంకా స్టడీ చేయడం జరుగుతోంది. స్టడీ చేసిన తరువాత ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకుంటుంది. ఇంకా ఏమైనా సమాచారం కావాలంటే వ్రాతపూర్వకంగా పంపించడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు :- ఈ సీజన్‌లో చెరుకు సంబంధించి అన్ని షుగర్ ఫ్యాక్టరీస్‌కు క్రషింగ్ జరుపుతారా లేదా, ఏవైనా షుగర్ ఫ్యాక్టరీస్‌ని వేరే ఫ్యాక్టరీస్‌కి డైవర్ట్ చేసేటటువంటి ప్రతిపాదనలు ఏమైనా ఉన్నాయా? అన్ని షుగర్ ఫ్యాక్టరీస్‌ని రన్ చేసేటటువంటి ప్రతిపాదన ఉందా? రైతులకు ఇచ్చేటటువంటి పేమెంట్స్ సుమారు మూడు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఏదన్నా ఆర్థిక సహాయం చేసి, వారికి పేమెంట్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటారా? మొత్తం అన్నీ కలిపి ప్రభుత్వం ఇచ్చింది, అనకాపల్లికి 60 లక్షలు ఇచ్చారు...

శ్రీమతి డి.కె. అరుణ :- అధ్యక్షా, 2.69 కోట్ల రూపాయలు బాలెన్స్ ఉంది. త్వరలోనే పేమెంట్ చేస్తామని తెలియజేయడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ అన్నింటిలో క్రషింగ్ జరుగుతుందా, లేదా, Non availability of Sugar Cane వల్ల క్రషింగ్ జరగకపోతే ఇతర ఫ్యాక్టరీలకు తరలించే ప్రతిపాదనలు ఏ ఫ్యాక్టరీలలో ఉన్నాయి? రైతులకు క్లారిఫై ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీమతి డి.కె. అరుణ :- అధ్యక్షా, ప్రస్తుత ప్రభుత్వం సహకార సంఘాల ఫ్యాక్టరీలను రివైజ్ చేయడానికి, మెరుగుపరచడానికి, క్రషింగ్ పెంచడానికి 195 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ఏ ఏ ఫ్యాక్టరీలలో బకాయిలున్నాయని, అనకాపల్లిలో సుమారు 60,700ల రూపాయలు బకాయిలున్నాయి...

శ్రీ దాడి వీరభద్రరావు :- మీరు చెప్పినదానికి మేము శాటిస్‌ఫై అయ్యాము. అయితే, షుగర్ ఫ్యాక్టరీస్‌లో నాన్ అవైలెబులిటీ ఆఫ్ షుగర్ కేన్ వల్ల ఎన్ని ఫ్యాక్టరీలని నడపదలచుకున్నారు, నడపడానికి అవకాశం ఉందా, ఎన్ని ఫ్యాక్టరీలని క్రషింగ్ చేయకుండా ఉండాలనేటటువంటి ప్రతిపాదనలు చేశారు? అటువంటి పరిస్థితుల్లో మిగతా ఫ్యాక్టరీలకి డైవర్ట్ చేయడానికి నిర్ణయం చేశారా?

(అంతరాయం)

శ్రీమతి డి.కె. అరుణ :- అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీలని ఏవి నడుపగలుగుతాము, ఏవి నడపలేము అనేటటువంటివి పరిశీలన జరుగుతున్నది. నడపగలిగే షుగర్ ఫ్యాక్టరీలని నడిపించే ప్రయత్నం చేస్తున్నాము. రైతులకు ఎటువంటి నష్టం లేకుండా, వారి దగ్గరలోని షుగర్ ఫ్యాక్టరీలకు చెరకును తరలించమని చెప్పడం జరిగింది. ఆ రైతులను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు :- అధ్యక్షా, షుగర్ ఫ్యాక్టరీల విషయంలో ఎన్ని షుగర్ ఫ్యాక్టరీస్‌ని నడుపుతారో హామీ ఇవ్వలేకపోయారు... ఎప్పటిలోగా పేమెంట్ చేస్తారన్న అంశం మీద హామీ ఇవ్వలేకపోయారు, తెనాలి షుగర్ ఫ్యాక్టరీలకి సంబంధించి జీతాల చెల్లింపు గురించి తగినటువంటి ఎస్సూరెన్స్ ఇవ్వలేకపోయారు, స్పష్టంగా సమాధానం ఇవ్వలేకపోయారు కాబట్టి మేము సభ నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.)

డా. జె. గీతా రెడ్డి (సమాచార, ప్రజా సంబంధ శాఖా మంత్రి) : అధ్యక్షా, అంత కోపం వద్దండి. ఈ రోజు రాఖీ పౌర్ణమి...

మిస్టర్ ఛైర్మన్ :- అమ్మా, ఆ మాట ఇంత ఆలస్యంగా చెప్పారే, ముందుగా చెప్పి ఉంటే వారు సభ నుంచి వెళ్ళే వారు కాదు కదా.

డా. జె. గీతారెడ్డి :- అధ్యక్షా, ఆడబిడ్డలని ఈ రోజు మంచిగా చూసుకోవాలి.

(సభలో సభ్యుల నవ్వులు)

## అన్నమయ్య సంకీర్తనాలపన కార్యక్రమము

ప్రశ్న నెం. 74 (2544)

శ్రీ గిడుగు రుద్రరాజు, శ్రీ కనుకుల జనార్ధన్ రెడ్డి, శ్రీ రుద్రరాజు పద్మరాజు;

గౌరవనీయులైన సమాచార, ప్రజా సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) మే నెల 10వ తేదీన అన్నమయ్య సంకీర్తనల ఆలాపనకు పెరేడ్ గ్రౌండ్స్‌లో 1.6 లక్షల మందికి పైగా ప్రజలు స్వచ్ఛందంగా, హాజరయిన విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, సదరు కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రభుత్వ పాత్ర ఏమిటి?

సమాచార, ప్రజా సంబంధాలు, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి (డా. జె. గీతారెడ్డి) :

అ) అవునండీ.
ఆ) సాంస్కృతిక శాఖ ఈ కార్యక్రమానికి సహకార్య నిర్వాహకునిగా వుండి, ఈ కార్యక్రమానికి సాంకేతిక సహకారాన్ని అందించింది.

శ్రీ గిడుగు రుద్రరాజు (తూర్పుగోదావరి) :- అధ్యక్షా, సనాతన సంస్కృతీ సాంప్రదాయాలని కాపాడడంలో భాగంగా, అన్నమాచార్యుని సంకీర్తనలని ఏర్పాటు చేయడం జరిగింది. దానిలో పెద్ద ఎత్తున సుమారు లక్షలాదిమంది ప్రజలు పాల్గొనేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం మంచి చర్యలు తీసుకుంది. ప్రభుత్వం యొక్క ఆర్గనైజేషన్స్ సంఘాలు పాల్గొన్నాయన్నప్పుడు, ప్రోటాకాల్ ప్రకారం స్థానికంగా ఉన్నటువంటి ఎం.పి.లు, ఎం.ఎల్.సి. లు, ఎం.ఎల్.ఏల కి ఎవరికీ ఇంటిమేషన్ లేదు. ఇక ముందు జరగబోయేటటువంటి కార్యక్రమాలలో అటు టిటిడి వాళ్లు నిర్వహించినా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించినా ఏ జిల్లాలలో చూసినా ప్రజా ప్రతినిధులకు తగు గౌరవం ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు (అసెంబ్లి) :- అధ్యక్షా, 2009 మే 10వ తారీఖున అన్నమయ్య సంకీర్తనలు పెరేడ్ గ్రౌండ్స్‌లో చాలా పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి, వెంకటేశ్వరస్వామి భక్తులందరినీ పారవశ్యంలో ముంచెత్తినటువంటి సాంస్కృతిక శాఖని అభినందిస్తున్నాను. మేము అడిగిన ప్రశ్నలో సాంస్కృతిక శాఖ సాంకేతికంగా అసిస్టెన్స్ ఇచ్చామని చెప్పడం వాస్తవం.

ఉ. 10.40

తిరుమల తిరుపతి దేవస్థానం వారు లక్ష గళార్చన కార్యక్రమానికి వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాలను తీసుకురావడం, పెరేడ్ గ్రౌండ్స్‌లో 1,60,000 ల మంది చేత ఒకే సారి సంకీర్తనలు పాడించటం, అది ప్రపంచ గిన్నీస్ రికార్డ్ ఎక్కడం, నిజంగా ఈ రాష్ట్రం మరియు ప్రతి తెలుగువాడు కూడా గర్వించతగ్గ విషయం కాబట్టి దీనిని నేను అభినందిస్తున్నాను. మిత్రులు చెప్పినట్టుగా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కాని లేక రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి గొప్ప కార్యక్రమాలు చేస్తున్నప్పుడు, ప్రజాప్రతినిధులుగా మా అందరికి కూడా ఆ ప్రోగ్రాంను వీక్షించుటకు అవకాశం కల్పించినట్లయితే అందరూ కూడా ఆనందిస్తారని చెపుతూ, రాబోయే రోజులలో ఒక నంది అవార్డుల కార్యక్రమం కాని, లేక రాష్ట్ర ప్రభుత్వానికి వన్నె తెచ్చే కార్యక్రమాలు కాని ఏర్పాటు చేసినప్పుడు అది టి.టి.డి వారు కాని లేక సాంస్కృతిక శాఖ ఏది చేసినప్పటికి, అందరికి కూడా ఆహ్వానాలు అందినట్లయితే, అందులో మేము కూడా భాగస్వాములమై తరిస్తామనే భావనతో మేము అడగడం జరిగింది. దయచేసి రాబోయే రోజులలో అందరికి ఆహ్వానాలు పంపించటంలో సాంస్కృతిక శాఖ శ్రద్ధ వహిస్తుందా అని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లి) : అధ్యక్షా, ఈ మధ్య సాంస్కృతిక శాఖ నియంతృత్వంలో, రవీంద్రభారతిలో శత రూపాలు అనే అద్భుతమైన కార్యక్రమం రూపొందించి, నిర్వహించారు. సాంస్కృతిక శాఖ వారికి అటువంటి ఆలోచన వచ్చి, నిర్వహించినందుకు నేను మనసా వాచా వారిని అభినందిస్తున్నాను. కాని, ఆ కార్యక్రమానికి కూడా సభ్యులెవరికీ ఇన్విటేషన్స్ పంపలేదు. నాకు ఇన్విటేషన్ రానప్పటికీ, నాకున్న ఉత్సుకతతో ఆ కార్యక్రమానికి వెళ్లడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలకు సభ్యులందరికి ఆహ్వానాలు పంపించేలా చూడమని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

శ్రీ చుక్కా రామయ్య (నల్గొండ, వరంగల్, ఖమ్మం) : అధ్యక్షా, అన్నమాచార్య ప్రాజక్టులో 350 మంది కళాకారులు పనిచేస్తున్నారు. వారికి జీతాలు సరిగా అందడం లేదని రిప్రజెంటేషన్ ఏమైనా వచ్చిందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, అన్నమాచార్య లక్ష గళార్చన కార్యక్రమంలో దాదాపు లక్ష మందికి పైగా ప్రజలు పాల్గొన్నట్లు మనకు తెలుస్తోంది. ఇది గిన్నీస్‌బుక్ అవార్డు పొందిన విషయం కూడా మనకందరికి తెలుసు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులకు సర్టిఫికెట్స్ ఇవ్వమని సిలికాన్ ఆంధ్ర సంస్థ వారిని అడిగితే డబ్బు కట్టమని అడిగినట్లు స్టేట్ మెంట్ ఇచ్చినట్లుగా తెలిపారు. దీనికి ప్రభుత్వ అనుమతి ఏదైనా ఉందా?

శ్రీ కనుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్) : అధ్యక్షా, అన్నమాచార్య లక్ష గళార్చన కార్యక్రమంలో పాలొనేందుకు లక్షల మందికి అవకాశం కల్పించినందుకు చాలా సంతోషం. లక్షల మంది అక్కడికి వచ్చినప్పటికి, వారికి తగిన సదుపాయాలు లేక అక్కడకు వచ్చిన ప్రజలు ఇబ్బంది పడటం జరిగింది. కాబట్టి రేపు జరగబోయే కార్యక్రమంలో ప్రజలు ఇటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

డా.జె. గీతారెడ్డి: అధ్యక్షా, ఇంతమంది సభ్యులు దీనిపైన ఆసక్తి చూపినందుకు చాలా సంతోషం. మన రాష్ట్రంలో తాళ్లపాక అన్నమయ్య గురించి ఇంత పెద్ద ఎత్తున లక్ష గళార్చన కార్యక్రమం జరగడం చాలా గర్వ కారణం. అమెరికాలో ఉన్న సిలికాన్ ఆంధ్ర అనే సంస్థ లక్ష గళార్చన కార్యక్రమంను రూపకల్పన చేసింది. వారితోపాటు, టిటిడి సహాయం మరియు మన సహాయం కోరడం జరిగింది. పెరెడ్ గ్రౌండ్‌లో లక్ష మంది కూర్చునే విధంగా మనం సీటింగ్ ప్లాన్ ఇచ్చాం. వాలంటీర్లకు ట్రైనింగ్, మరియు 600 మంది గ్రూప్ సింగర్స్‌కు రిహార్సల్స్ ఇప్పించడం జరిగింది. వారికి కావలసిన పోలీస్ పర్మిషన్, మిలిటరీ అథారిటీ పర్మిషన్, ట్రాన్స్‌పోర్ట్, లైటింగ్ అరేంజ్‌మెంట్స్ అన్నిటికి కూడా మనం వారికి సలహాలు ఇచ్చి సహకరించడం జరిగింది. ఇన్విటేషన్స్ గురించి చెప్పాలంటే, ఇన్విటేషన్స్ అన్నీ కూడా సిలికాన్ ఆంధ్ర ప్రింట్ చేసింది. ఇది ఓపెన్ ఇన్విటేషన్. ఇన్విటేషన్‌లో ఏ మంత్రి పేరు కూడా లేదు. మే 16 వరకు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉండటం వల్ల, మే, 10 న జరిగిన ఈ కార్యక్రమానికి ఏ మంత్రి పేరు కూడా ఇన్విటేషన్‌లో వేయలేదు. టిటిడి మరియు సిలికాన్ ఆంధ్ర లతో జాయింట్‌గా ఏర్పాటు చేసిన కార్యక్రమం అది. వారు ఇన్విటేషన్స్‌ను మే, 8వ తారీఖున ప్రింట్ చేయడం జరిగింది. మే, 9 న మనకు అందచేస్తే, ఆ రోజు రెండవ శనివారం, తర్వాత రోజు ఆదివారం అయిన కారణంగా, రెండు రోజులు కూడా సెలవు దినాలు కావడంతో ఎమ్.ఎల్.ఏలకు, ఎమ్.పీలకు, మంత్రులకు డిస్పాచ్ లిస్ట్ ప్రకారం అందరికి కూడా ఇన్విటేషన్స్‌ను పంపడం జరిగింది. కాని కొంతమందికి ఇన్నిటేషన్స్ అందలేదు. చాలా మంది వి.ఐ.పీ లు ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. నాకు ఇన్విటేషన్ రాలేదు. నాకు చాలా బాధ కలిగింది. పెరెడ్ గ్రౌండ్స్‌కు మా ఇల్లు చాలా దగ్గర. మన ఆర్థిక మంత్రిగారు, ఎనిమల్ హజ్బెండరీ మంత్రి గారైన బుద్ద ప్రసాద్ గారు, పనపాక లక్ష్మి, టిటిడి ఛైర్మన్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. స్పాన్సర్స్‌కు కూడా స్టేజ్ పైకి వచ్చారు. ముఖ్యమంత్రి గారి సలహా మేరకు రోశయ్య గారిని పిలిపించి, సిలికాన్ ఆంధ్రకు చెందిన సర్టిఫికెట్‌ను వారికి ఇవ్వడం జరిగింది. రేమండ్ మార్షల్ అనే వ్యక్తితో గిన్నిస్‌బుక్ రికార్డ్‌ను రోశయ్య గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. సిలికాన్ ఆంధ్ర ఈ కార్యక్రమం చేసినప్పటికి, ఈ కార్యక్రమం మన రాష్ట్రంలో, మన రాజధానిలో జరిగింది కాబట్టి లక్ష మంది ఒకేసారి పాడటం అనేది హిస్టారికల్ మూమెంట్. 1942 సంవత్సరంలో వరల్డ్ రికార్డ్ క్రియేట్ అయింది. తమరి ద్వారా గౌరవ సభ్యులకు నేను తెలియచేసేది ఏమిటంటే, ఇలాంటి వరల్డ్ రికార్డ్ 1942లో పోలెండ్‌లో క్రియేట్ అయ్యి, 65,000 మంది హాజరయ్యారు. మన రాష్ట్రంలో జరిగిన లక్ష గళార్చనకు 1,60,000 మంది హాజరు కావడం చిన్న విషయం కాదు. ఇది మనం చాలా గర్వించదగ్గ విషయం. అయినా, సభ్యులు చేసిన సూచనలను మేము తప్పకుండా స్వీకరిస్తూ, ఇన్విటేషన్స్ విషయంలో ఇకాస్త జాగ్రత్త పడి, చర్యలు తీసుకుంటాం. శత రూపాల కార్యక్రమం గురించి ప్రశ్నల్లో లేదు. అయినా ప్రతి వారికి కూడా

ఇన్విటేషన్స్ పంపుతాం. ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఇన్విటేషన్స్ కూడా పం పుతాం. సర్టిఫికెట్స్‌కు డబ్బులు కలెక్ట్ చేస్తున్నారని కొంతమంది సభ్యులు ఆరోపణ చేశారు. ప్రభుత్వం తరపున మేము అలాంటివి పర్మిట్ చేయడం లేదు.

ఉ.10.50

## INCOME AND EXPENDITURE OF T.T.D.

LCQ.No. 75 (2758) :

SRI YALAMANCHILI VENKATA BABU RAJENDRA PRASAD, (KRISHNA), SRI MALLULA LAKSHMI NARAYANA (W.G.DIST), SRI B NARAYANA RAO:

Will the Minister for Endowments be pleased to state:-

a) The details of the income received by the T.T.D. during the last 5 years period: and
b) the details of expenditure incurred by the T.T.D. on various activities during the last 5 years?

MINISTER FOR ENDOWMENTS, STAMPS & REGISTRATION (SRI GADE VENKATA REDDY):

a) Income: [Rupees in Crores]

| Year | Amount |
|---|---|
| 2003-04 | 343.41 |
| 2004-05 | 348.60 |
| 2005-06 | 382.30 |
| 2006-07 | 481.49 |
| 2007-08 | 608.47 |

b) The details of expenditure incurred by the Tirumala Tirupati Devasthanams on various main activities during the last five years is as follows;

| Details of expenditure | 2003-04 | 2004-05 | 2005-06 | 2006-07 | 2007-08 |
|---|---|---|---|---|---|
| Salaries and Wages | 106.37 | 107.84 | 123.38 | 136.55 | 146.41 |
| Purchases | 70.82 | 61.34 | 68.84 | 81.66 | 89.83 |
| Other benefits to employees | 42.65 | 36.39 | 38.47 | 47.40 | 62.78 |
| Grants/ Contributions given by TTD | 23.67 | 26.89 | 43.32 | 60.37 | 58.83 |
| Advertisement, Legal fee and Postage, printing & Stationery, Taxes & License Fees, Telephone Trunk Calls, Travelling Expenses, Electricity & Charges & other miscellaneous expenses | 42.39 | 47.51 | 46.55 | 62.94 | 83.08 |

అధ్యక్షా, హుండీ ఆదాయం కూడా ఈ సందర్భంగా తెలియజేయాలనే అభిప్రాయం నాకుంది. 3.4.2009 నాటికి ఉన్న వివరాలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి .

2003–04 లో రూ.209 కోట్ల 11 లక్షలు., 2004-05 లో రూ.237 కోట్ల 45 లక్షలు. 2005–06 లో రూ.256 కోట్ల 21 లక్షలు. 2006–07 లో రూ.359 కోట్ల 9 లక్షలు. 2007–08 లో రూ.455 కోట్ల 88 లక్షలు. 2008–09 లో రూ.470 కోట్ల 9 లక్షల. దీనిని క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ క్రింది ట్రీట్ చేస్తారు. మిగిలిన ఇతర ఖర్చులకు దీనికి సంబంధం లేదు.

శ్రీ బి. చెంగల్‌యుడు (అసెంబ్లి) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానంలో హుండీకి ఎదురుగా రామానుజాచార్యుల వారి విగ్రహం ఉంది. ఆయన ఒక శాసనం ద్వారా ఆదాయం ఎవరకీ తెలియపరచవద్దని చెప్పారు. అది ఎంతవరకు వాస్తవం? ఆదాయ వ్యయాలు చట్టసభలో చెప్పవచ్చా? సూటిగా మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, టిటిడి దేవస్థానాన్ని బ్రిటిష్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత దీనికి సంబంధించిన విధివిధానాలను రూపొందించింది. దాని ప్రకారం వేటికి ఏ విధంగా ఖర్చు చేయవచ్చు అనేది మంత్రిగారు చెబుతారా? దానిని సవరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా?

శ్రీ మల్లుల లక్ష్మీనారాయణ (పశ్చిమగోదావరి) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం 2007–08 సంవత్సరంలో విరాళాలు, గ్రాంటుల రూపంగా ఎవరెవరికి ఎంత మొత్తం ఇచ్చారు, ఆ విధంగా పొందడానికి ఉన్న గైడ్‌లైన్స్ ఏమిటి, 2007–08 సంవత్సరానికి ఉన్న నగదు నిల్వ ఎంత, ఇది రహస్యంగా ఉందా మంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, చెంగల్రాయుడు గారు హుండి ఎదురుగా రామానుజుల వారి విగ్రహం ఉందని అంటూ అందుకు సంబంధించి అడిగిన ప్రశ్నకు ఆ వివరాలు , శాస్త్రం తెలిసిన వారిని తెలుసుకుని తెలియజేస్తాను .

శ్రీ బి. చెంగల్రాయుడు : విగ్రహం హుండీ ఎదురుగా పెట్టారు . ఆయన లెక్కలు డైలీ చూస్తున్నారు . స్వామివారికి ఎంత ఆదాయం వచ్చింది ఆయన శ్రవణం ద్వారా చెప్పడం జరుగుతుంది.

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, హుండి ఆదాయం పేపర్లో వస్తున్నది . విధి విధానాలు మారుస్తారా అని ప్రశ్న వేశారు . ప్రస్తుతానికి అటువంటి ఆలోచన లేదు . దీంట్లో సేవలకు సంబంధించి సుప్రభాత సేవ, తోమాల సేవ, అర్చన, అర్చనానంతర దర్శనం గురించి అది కలక్షన్ క్రిందకు వస్తుంది అన్నదానానికి సంబంధించి మటుకు అత్యధిక ప్రయారిటీ ఇచ్చే కార్యక్రమం ఉంది . దానికి రు . 20 కోట్లు ఉన్నాయి . ఉచితబస్సు సౌకర్యం, కాలినడకన వచ్చే భక్తులకు కల్పించే సౌకర్యాలు, ఉచిత లడ్డూ ప్రసాదం, చంటిపిల్లల తల్లులకు, 70 సంవత్సరాలు పైబడిన వారికి మహాద్వారం నుండి ప్రవేశం కల్పించడంతో పాటు ప్రతిరోజూ ఉచితంగా 30 నుండి 40 వేల మందికి దర్శనం కల్పిస్తున్నాము . ఉచితంగా ప్రచారం

జరుగుతున్నది . 29 విద్యా సంస్థలకు గ్రాంటు ఇస్తున్నాము . ఎస్‌వి యూనివర్సిటీకి రు . 30 కోట్లు ఖర్చుచేస్తున్నాము . శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీకి రు . 50 లక్షలు ప్రతి సంవత్సరం ఇస్తున్నాము . రాష్ట్రీయ సాంస్కృతిక విద్యాపీఠ్‌కు రు . 50 లక్షలు ఇస్తున్నాము . అశ్విని హాస్పిటల్లో ఉచితంగా వైద్యసేవలు అందించడంతో పాటు ఎస్‌వి మెడికల్ కాలేజ్, బర్డ్ సంస్థకు కూడా ఖర్చు చేస్తున్నాము . ఇంకా దీనిపై వివరాలు కావాలని అడిగితే వాటికి కూడా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను .

శ్రీ బి . మోహన్ రెడ్డి (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, వైఎస్‌ఆర్‌గారు గాదె వెంకట రెడ్డిగారికి మంచిపోస్టు ఇచ్చారు . చీఫ్ మినిస్టరుగారు మంచిపోస్టు ఇచ్చారు . మినిస్టరుగారు కొత్త సంస్కరణలు ఏమన్నా చేపడుతున్నారా లేదా ? ఎన్నో వేల కిలోమీటర్ల దూరం నుండి వస్తే, అర నిముషం కూడా స్వామివారిని దర్శనం చేసుకోనివ్వడంలేదు . కనీసం వారు స్వామివారిని కన్నుల నిండా చూడడానికి కనీసం మనిషికి ఒక అరనిముషమయినా కేటాయిస్తారా ?

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో వున్నపుడు మాకు దయచేసి ఒక నిముషం మీరు అవకాశం ఇచ్చేందుకు శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ప్రార్థిసాను . మంత్రిగారు చెప్పిన సమాధానంలో, పెడుతున్న ఖర్చులో ఈ మధ్య ప్రవేశపెట్టిన శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్‌కు ఎంత ఖర్చు చేస్తున్నారు, మీరు ఆశించిన ధార్మిక ప్రచారం అందులో జరుగుతున్నదా, లేక దేవస్థానానికి ఒక వైట్ ఎలిఫెంట్‌లాగా మిగిలిందా అని అడుగుతున్నాను. అక్కడ కొండమీద వుండాల్సిన శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఇక్కడ పత్రికలకు ఎక్కుతున్నారు .

సార్, మీకు దణ్ణం పెట్టి అడుగుతున్నాను . ఒక్క నిముషం ఇవ్వండి . టిటిడి దేవస్థానానికి వ్యయానికి సంబంధించి ఏమన్నా లోటు ఉందా ? మన బడ్జెటు లాగానే లోటు బడ్జెటు ఉందా ? ఆదాయవ్యయాలు చూస్తుంటే, కొన్ని పత్రికలలో ఈ సంవత్సరం ఆదాయం వ్యయ బడ్జెటులో రు . 67 కోట్లు లోటు అని వచ్చినది వాస్తవమా ?

ఉ.11.00

మరొక ప్రశ్న ఏమిటంటే, ఈ ఆభరణాల రక్షణ నిమిత్తం – ఎందుకంటే ఈ మధ్య గోల్డ్ కాయిన్స్ పోయిన సందర్భంలోను, ఆస్థులు అన్యాక్రాంతం అవుతున్న సందర్భంలోనూ ఎవరో ఒకరు కోర్టుకు వెళ్లారని, కోర్టు మా ముందర ఆ ఆభరణాల జాబితాను వుంచమని ఆదేశించినట్లుగానూ పత్రికలలో చదివాము. అది వాస్తవమా, కోర్టులో ఏ స్థితిలో వుంది?

శ్రీ దాడి వీరభద్ర రావు : సర్, టిటిడికి సంబంధించి చర్చకు అనుమతించారు. ఇందులో కంట్రిబ్యూషన్స్ అండ్ డొనేషన్స్ అని వివరాలు ఇచ్చారు. ఆ కంట్రిబ్యూషన్స్ అండ్ డొనేషన్స్‌కు సంబంధించిన వివరాలను ఇక్కడ చర్చకు వచ్చే లోపల మాకు సర్క్యులేట్ చేస్తారా అనేది చెప్పాలని తమరిని కోరుతున్నాను.

MR. CHAIRMAN: O. K., let us leave it like that. We will take up the discussion separately. The Hon'ble Minister for Finance & Legislative Affairs has to attend the other House. At the request of the Finance Minister, I am now taking up the Short Notice Question.

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖా మంత్రి) : అధ్యక్షా, గౌరవ సభ్యులను కూడా అడిగాను, మిమ్మల్ని కూడా అడిగాను. ఒక షార్ట్ నోటీస్ క్వశ్చన్ వుంది, దానిని ఆన్సర్ చేసి మళ్లీ నేను అక్కడకు వెళ్లి జవాబు చెప్పాలి.

<u>స్వల్పవ్యవధి ప్రశ్నలు</u>

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 80 ఎ (22 జె)

సర్వశ్రీ కపిలవాయి దిలీప్ కుమార్, చుక్కా రామయ్య, దాచూరి రామిరెడ్డి, పువ్వాడ నాగేశ్వర రావు, డా. కె. నాగేశ్వర్

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భారీ సంఖ్యలో ఓపెన్ కాస్ట్ మైన్లను ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

(ఆ) వివిధ రాజకీయ పార్టీలు, ఎన్‌జిఒలు, చాలా మంది ప్రజలు ఈ విషయాన్ని వ్యతిరేకిస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే ఈ విషయంంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

ముఖ్యమంత్రి తరపున శాసన సభా వ్యవహారాలు మరియు ఆర్థిక శాఖా మంత్రి (శ్రీ కె.రోశయ్య):

(అ) లేదండీ. నాలుగు జిల్లాలలో అనగా అదిలాబాదు, కరీంనగర్, ఖమ్మం, వరంగల్లు జిల్లాలలో కేవలం 14 ఓపెన్ కాస్ట్ మైన్లను నిర్వహించడమువుతున్నది

(ఆ) అవునండి

(ఇ) రెగ్యులేటరీ అధికార వర్గం అనగా కేంద్ర ప్రభుత్వం, బొగ్గు, పర్యావరణ, అడవుల మంత్రిత్వ శాఖ, గనుల త్రవ్వకం భద్రతా డైరక్టరు జనరలు (డిజిఎంఎస్) ఆమోదాల ప్రకారం, క్రమబద్ధమైన, శాస్త్రీయ పద్దతిలో అన్ని ఓపెన్ కాస్ట్ మైనింగ్ ఆపరేషన్లను కంపెనీ నిర్వహిస్తుంది.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : అధ్యక్షా, మినిస్టర్ గారు శాస్త్రీయమైన పద్ధతులలో మైనింగు జరుగుతున్నదని చెప్పారు, అది సత్య దూరం . 14 ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ల వల్ల ఇప్పటికే 35 గ్రామాలు అదృశ్యమయ్యాయి, తరువాత ఇప్పుడు కొత్తగా 60 ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌ల కోసం సింగరేణి కాలరీస్ ప్రతిపాదనలను సిద్ధం చేసుకుంది. దాని వల్ల దాదాపు 200 గ్రామాలు డిజెపియర్ కాబోతున్నాయి, 20000 కుటుంబాల వారు నిర్వాసితులు కాబోతున్నారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. ఆ ప్రాంతంలో లక్షలాది ఎకరాలలో, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ పేరు మీద ల్యాండ్‌ను ఓపెన్ చేస్తున్నారు.

మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను, టాప్ సాయిల్ 12 ఇంచిల మేరకు ఫార్మ్ కావడానికి 1000 సంవత్సరాల సమయం పడుతుంది. అటువంటిది లక్షలాది ఎకరాలలలో అశాస్త్రీయమైన పద్ధతులలో ఓపెన్‌కాస్ట్ మైనింగ్ చేయడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. ఇప్పటికే ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌వల్ల చుట్టు ప్రక్కల

10 కిలో మీటర్ల రేడియస్‌లో చెరువులు ఎండిపోతున్నాయి, బోర్లు ఎండిపోతున్నాయి. కాలుష్యం ఏర్పడి, రకరకాలైన రోగాలకు ప్రజలు గురవుతున్నారు. దానిని పట్టించుకోకుండా కేవలం ప్రాఫిట్‌ను దృష్టిలో వుంచుకుని మాత్రమే సింగరేణి సంస్థ యాజమాన్యం ఓపెన్‌కాస్ట్ మైనింగ్ చేయాలని చూస్తున్నారు. ప్రజలు తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తున్నారు. అది ప్రభుత్వం దృష్టికి ఏమైనా వచ్చిందా ?

గౌరవ ముఖ్యమంత్రి గారు సభలో వున్నారు, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ఇక్కడ తెలంగాణాలో చాలా సీరియస్ అంశం . నేను ముఖ్యమంత్రి గారి దృష్టిని, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికి ఒక పాదయాత్ర కూడా చేస్తున్నాను. All the Non Governmental Organizations and all the political parties in this region are strongly opposing this opencast mining. అందువల్ల మీ విధానాన్ని మార్చుకోవాలి. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ చేయకుండానే, వేరే పద్ధతుల ద్వారా 100 సంవత్సరాల ట్రేడిషనల్ మైనింగ్ అవుతోంది. దాని వల్ల ఎవరికీ నష్టం జరగలేదు. కొత్తగా ఓపెన్‌కాస్ట్ మైనింగ్ చేయడం వల్ల లక్షలాది ఎకరాలు చాలా మంది నష్టపోతారు, ఆరోగ్యం పాడవుతోంది, గ్రామాలకు గ్రామాలు ఖాళీ అయి, అక్కడి ప్రజలు నిర్వాసితులు అవుతారు.

అందువల్ల సింగరేణి సంస్థ ఓపెన్‌కాస్ట్ మైనింగ్ యొక్క టోటల్ పాలసీని గురించి ముఖ్యమంత్రి గారు అధికారులను పిలిపించుకుని రెవ్యూ చేయాలి, ప్రతిపక్ష సభ్యులందరినీ పిలవాలి, ఆ చర్చ తరువాత ఒక నిర్ణయం తీసుకుని, ఓపెన్‌కాస్ట్ మైనింగ్ ప్రయత్నాలు చేయాలి తప్ప ఈ లోపల కొత్తగా ల్యాండ్‌ను ఎక్కడా ఓపెన్ చేయవద్దని మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను రిక్వస్ట్ చేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఓపెన్ కాస్ట్ చేస్తున్న గ్రామాలన్నీ హైవేస్ మీద వున్నాయి. అందువల్ల చాలా పర్యావరణ సమస్యలు వస్తున్నాయి. పర్యావరణం దెబ్బ తింటోంది. ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? సంస్కృతి ధ్వంసం అవుతోంది, ఆ విషయం మీ దృష్టికి వచ్చిందా? పునరావాసం కల్పించిన వారి గతి ఏమైనా మీ దృష్టికి వచ్చిందా ? వాటిని అన్నిటినీ చర్చించడానికి ఒక సమావేశం ఏర్పాటు చేస్తారా అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : సర్, అష్టావధానం చేస్తే తప్ప ఇంత మంది అడిగిన సప్లిమెంటరీలకు సమాధానం చెప్పడం కష్టం. ఒకదాని తరువాత మరొకదానికి ఆన్సర్ ఇస్తే బాగుంటుంది. ఒకె సర్, మీకు కోపమొస్తే మళ్లీ ఇబ్బంది అవుతుంది.

ఫస్ట్ క్వశ్చన్‌కు 'నో సర్' అన్నారు. అని, 'ఓన్లీ 14 ఓపెన్‌కాస్ట్ మైన్స్' అని బెగిన్ చేసారు. లార్జ్ స్కేల్‌లో ఓపెన్‌కాస్ట్ మైన్స్‌ను తీసుకుంటున్నారా అనేది మా ప్రశ్న. 'నో సర్' అన్నారు. మరి ఎన్ని తీసుకుంటే 'ఎస్ సర్' అంటారు? మాకు ఎట్లా అనిపిస్తోందంటే ఖమ్మం, వరంగల్లు, అదిలాబాదు, కరీంనగర్ జిల్లాలలో 14 ఓపెన్‌కాస్ట్ మైన్స్, ఇప్పుడు మా ఫ్రెండ్ చెప్పినట్లుగా, 30, 40 ఓపెన్‌కాస్ట్స్ తీసుకోవడానికి ప్రపోజల్స్ వున్నాయి.

దీనివల్ల ఎకలాజికల్ బ్యాలెన్స్ దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఫారెస్ట్‌కు పెద్దఎత్తున నష్టం జరుగుతోంది. అగ్రికల్చర్ ల్యాండ్స్ ధ్వంసం అవుతున్నాయి. And you cannot imagine about the pollution.

ఇంత పెద్ద ఎత్తున అసౌకర్యానికి గురయ్యే పరిస్థితి వస్తోంది, ఆరోగ్యం దెబ్బ తింటోంది. ఆ ప్రాంతంలో మా మిత్రుడు చెప్పినట్లుగా భూగర్భ జలాలు కూడా ఇంకిపోతున్నాయి. ఇంకా లార్జ్ స్కేల్ మైనింగ్ జరుగుతోంది కాబట్టి, దీనివల్ల వచ్చే లాభనష్టాల కంటే ముందు డిస్‌ప్లేస్డ్ పర్సన్స్‌కు ఏమైనా కంపెన్సేషన్‌తోపాటు చిన్న ఉద్యోగం, అన్‌స్కిల్డ్ జాబ్ అయినా ఇవ్వడానికి ప్రయత్నం చేయవచ్చు కదా ?

భవిష్యత్తులో 4, 5 జిల్లాలలో మీరు చేయబోయే ఓపెన్‌కాస్ట్ మైనింగ్ వల్ల పెద్దఎత్తున డిస్‌ప్లేస్‌మెంట్ వచ్చే ప్రమాదం వుంది. అందుచేత దయచేసి ఒక షార్ట్ డిస్కషన్ లేనట్లయితే అన్యాయం జరుగుతుంది. మా ప్రశ్నలకు సమాధానం రాలేదని మాకు అనిపిస్తుంది, రోశయ్య గారు సమాధానం ఇవ్వలేదని మాకు అనిపిస్తుంది. అందువల్ల అదంతా లేకుండా, ఒక అరగంటో, గంటో షార్ట్ డిస్కషన్ పెట్టండి, మేము ఇచ్చిన సలహాలు మీకేమైనా అవసరం వుంటే తీసుకోండి. అందుచేత with the permission of the Hon'ble Minister and Hon'ble Chief Minister, I request you please allow it so that it will help us.

DR. K. NAGESHWAR : Sir, I am a signatory to the question.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ప్రొసీడింగ్స్ విన్నారు కదా. There is a suggestion for discussion. Please take your seat.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలామందికి ఇందులో పాల్గొనాలని, విషయాలు తెలుసుకోవాలని ఆసక్తి వుంది, అభ్యంతరాలు వున్నాయి. నాగేశ్వర రావు గారు షార్ట్ డిస్కషన్ పెట్టమని అడిగారు. తమరు మిత్రులతో మాట్లాడి టైమ్ ఫిక్స్ చేయండి, గవర్నమెంటుకు ఎటువంటి అభ్యంతరమూ లేదు. ధరోగా డిస్కస్ చేసి, మంచి సలహాలూ, సూచనలూ వున్నట్లయితే, వాటిని తీసుకునేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరమూ లేదు.

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు-వ్రాతపూర్వక సమాధానాలు (కొనసాగింపు)</u>

<u>డీమ్డ్ విశ్వ విద్యాలయాలలో దూర విద్య</u>

ప్రశ్న నెం.76 (2377)

శ్రీ బి. చెంగలరాయుడు

గౌరవనీయులైన ఉన్నత విద్యా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

(అ) డీమ్డ్ విశ్వవిద్యాలయాలలోని దూర విద్యను యూనివర్సిటీ గ్రాంట్సు కమీషను గుర్తించడం లేదన్న విషయం వాస్తమేనా;

(ఆ) అయితే డీమ్డ్ విశ్వవిద్యాలయాలు జారీ చేస్తున్న ధృవపత్రాల ప్రమాణం ఏమిటి;

(ఇ) ఈ విషయంలో తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

ఉన్నత విద్యా శాఖా మంత్రి (శ్రీ డి. శ్రీధరబాబు) :

(అ) యూనివర్సిటీ గ్రాంట్సు కమీషన్ (యుజిసి) లేదా యుజిసి – ఎఐసిటిఇ – డిఇసి జాయింట్ కమిటీ నిర్దిష్ట ఆమోదం లేకుండా డీమ్డ్ విశ్వవిద్యాలయాలు నిర్వహిస్తున్న దూర విద్యా కార్యక్రమాలను యుజిసి గుర్తించడం లేదు.

(ఆ) అట్టి ధృవపత్రాలు ఉద్యోగ, విద్యా విషయక ప్రయోజనాలకు చెల్లుబాటు కావు.

(ఇ) ఈ విషయంలో నిర్ణీత కాలికంగా ప్రచారాన్ని ఇవ్వడం ద్వారా ప్రజలలో అవగాహనను కల్పించడమవుతున్నది.

ఉ. 11.10

శ్రీ బి. చెంగల్‌రాయుడు: అధ్యక్షా, ఈ డిగ్రీలు దేనికీ పనికి రావు. వీటికి పెద్దగా గుర్తింపు లేదని మంత్రిగారు చెప్పిన సమాధానంతో నేను ఏకీభవిస్తున్నాను. సావిత్రి, యమధర్మరాజుకు సంబంధించిన కథలో సావిత్రి ఏమి కోరుకుంటుందంటే, మా అత్తమామలకు కళ్లు ఇవ్వు, నాకు కొడుకును ప్రసాదించు, నా భర్త ప్రాణాలు కాపాడమని. అప్పుడు యమధర్మరాజు వరాలు ఇస్తాడు. అత్త మామలకు కళ్లు ఇస్తాను, బిడ్డను ప్రసాదిస్తాను, కాని భర్త ప్రాణాలు తిరిగి ఇవ్వలేను అని. భర్త లేకుండా బిడ్డను ఎలా ఇస్తావు అని సావిత్రి ప్రశ్నిస్తుంది....

మిస్టర్ ఛైర్మన్ : నీకు ధర్మ చింతన విషయాలు ఎక్కువ. సావిత్రి కోరికలు యమధర్మరాజు తీరుస్తాడు నేను కాదు. ప్రశ్న వేయండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు : దూర విద్య ద్వారా పనికిరాని డిగ్రీలు ఇస్తున్న యూనివర్సిటీలను మనం పెంచి పోషించుదామా? మనం వారికి రాజపోషకులుగా ఉందామా? ప్రభుత్వానికి నా సజెషన్ ఏమిటంటే, డీమ్డ్ యూనివర్సిటీలు డిస్టాన్స్ ఎడ్యుకేషన్ అందించకుండా చూడాలి. వారు డిగ్రీలను ఇవ్వకుండా చూడాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, గౌ.సభ్యులు ఇంతకుముందు కూడా ఇదే సభలో ఈ అంశంపై జరిగిన చర్చలో ప్రస్తావించడం జరిగింది. యు.జి.సి. వారు నిన్న కూడా టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఒక క్వార్టరు పేజ్ ప్రకటన ఇచ్చారు. As far as the Programmes run under distant mode of Deemed Universities are concerned, the approval of U.G.C., A.I.C.T.E., D.E.C. Joint Committee is mandatory and this matter is being dealt by the Distant Education Council, Indira Gandhi National Open University." అని క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. యుజిసి లేదా జాయింట్ కమిటీ ఎక్కడెక్కడయితే పర్మిషన్స్ ఇవ్వడం జరిగిందో, వాటిని మాత్రమే రికగ్నైజ్ చేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో చెప్పడమయింది. గౌ.సభ్యులు చెప్పిన ప్రతి విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఎందుకంటే ఈరోజు యుజిసి లేదా జాయింట్ కమిటీ యొక్క అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా డిగ్రీలు ఇస్తున్నాయి. వాటిని ఉపయోగించుకుని ఉద్యోగావకాశాలు పొందడం కాని, ప్రమోషన్లు పొందడం కాని జరుగుతుంది. వాటిని ఉపయోగించుకుని కొంత మంది ఈ విధంగా ప్రభుత్వాన్ని తప్పు దారి పట్టిస్తున్న నేపథ్యంలో, స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ కూడా క్యాటగా రికల్‌గా స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. యుజిసి పర్మిషన్ లేకుండా లేదా జాయింట్ కమిటీల అనుమతి లేకుండా జారీ చేయబడిన డిగ్రీలు చెల్లుబాటు కావని చెప్పడం జరిగింది. We stand by it. క్వాలిటేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇవ్వాలని మేము కూడా నిర్ణయం తీసుకోవడం జరిగింది.

దానికనుగుణంగానే యుజిసి వారు కూడా ప్రత్యేకంగా ఒక ప్రకటన ఇచ్చారు. మీరు ఇంకా ఈ విషయంలో సలహాలు, సూచనలు ఇచ్చినట్లయితే తప్పకుండా వాటిని రాబోయే డిస్కషన్‌లో పరిగణనలోకి తీసుకుని, క్వాలిటేటివ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇవ్వడానికి ప్రయత్నం చేయడం జరుగుతుంది.

## పాఠశాల విద్య విభజన

ప్రశ్న నంబరు 77 (2628)

సర్వశ్రీ బాల సుబ్రహ్మణ్యం విటపు, దాచూరి రామిరెడ్డి, ఎం.వి.ఎస్. శర్మ;

గౌ. సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) పాఠశాల విద్యను ప్రాథమిక విద్య, సెకండరీ విద్యగా విభజించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;
(ఆ) అయితే, వాటి వివరాలేమిటి;
(ఇ) ఈ విద్యా సంవత్సరం నుండి ప్రాథమికోన్నత పాఠశాలలన్నింటిని మూసివేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదా;
(ఈ) సక్సెస్ స్కూళ్లల్లోతెలుగు మీడియం విద్యార్థుల కోసం సిబిఎస్ఇ పాఠ్య ప్రణాళికను ప్రతిపాదించడమయిందా?

సెకండరీ విద్యా శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు ):

(అ) అవునండీ
(ఆ) దీని విధి విధానాలను రూపొందించడమవుతున్నది
(ఇ) లేదండీ
(ఈ)లేదండీ

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, పాఠశాల విద్యను ప్రాథమిక, సెకండరీ విద్య అని రెండు విభాగాలుగా విడగొట్టడాన్ని మేమంతా స్థూలంగా అంగీకరించాము. కాని భారతదేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా ఈ విధంగా ప్రాథమిక విద్య రెండుగా ఉన్నప్పటికీ, ఇద్దరు మంత్రులు కాని, ఇద్దరు ప్రిన్సిపాల్ సెక్రటరీలు కాని లేరు. ఒక్క మన రాష్ట్రంలోనే ఉంది. సరే, ఇప్పుడు దీన్ని విడగొట్టిన తరువాత, అది కింది స్థాయి దాకా పనిచేసే విధంగా ఎలాంటి యంత్రాంగాన్ని దీని కోరకు ఏర్పాటు చేయబోతున్నారు, ఊరికే పై లెవల్‌లో విడదీయడమేనా, లేక కిందిస్థాయిలో యంత్రాంగం ఉంటుందా, ఎట్లా చేయబోతున్నారో తెలియచేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అట్లాగే అప్పర్ ప్రైమరీ పాఠశాలలను పోయిన సంవత్సరం మూసేశారు. ఒక పక్క భారతదేశం మొత్తం మీద ప్రతి రాష్ట్రంలో ఎలిమెంటరీ పాఠశాలల్ని అప్పర్ ప్రైమరీ పాఠశాలలుగా పెంచే ప్రక్రియ పెద్దఎత్తున జరుగుతుంటే, మరో పక్క ఆంధ్రప్రదేశ్‌లో తగ్గించే ధోరణి కనపడుతున్నది. ఇదివరలో మంత్రిగారిని అడిగినపుడు లేదని క్యాటగారికల్‌గా చెప్పారు. మేము దాన్ని స్వాగతిస్తున్నాం. అలాగే సక్సెస్ పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్‌ను పెట్టిన తరువాత, స్టేట్ సిలబస్ ఉంటే బాగుంటుందని మేము చెప్పాం. సరే మీరు సిబిఎస్ఇ సిలబస్‌కు

గట్టిగా నిలబడ్డారు. బాగుంది. కాని తెలుగు మీడియం పాఠశాలల్లో కూడా మీరు సిబిఎస్ఇ సిలబస్ పెట్టకపోతే, రెండు సిలబస్సులు ఒక పాఠశాల అనే పద్ధతి రావడంతోపాటు, రేపొద్దున ప్లస్ టు అక్కడ ప్రారంభించినపుడు, ఇంగ్లీష్ మీడియం వాళ్లు మాత్రమే ప్లస్ టు లోకి పోతారు, తెలుగు మీడియం వాళ్లు పోలేని పరిస్థితి ఏర్పడుతుంది. అదే తెలుగు మీడియంలో కనుక సిబిఎస్ఇ సిలబస్ పెట్టినట్లయితే, తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం వాళ్లు ఇద్దరు కూడా ప్లస్ టు లోకి పోయే అవకాశం ఉంటుంది. మెజార్టీ పిల్లులు తెలుగు మీడియంలోనే ఉన్నారు ఈరోజుకీ. కాబట్టి వారందరికీ అవకాశం ఇచ్చే దానికి సిబిఎస్ఇ సిలబస్‌ను తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేసి, కనీసం 8వ తరగతి నుండి ప్రవేశపెట్టడానికి ప్రపోజల్స్ రూపొందిస్తారా? ఇది చాలా ముఖ్యమైన అంశం. కాబట్టి మంత్రిగారు స్పష్టమైన సమాధానం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే సమాధానంలో లేదని చెప్పారు కాబట్టి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు డి ప్రశ్నకు సమాధానం ఇస్తూ లేదండీ అని అన్నారు. ఈ రోజు పత్రికల్లో కూడా చాలా స్పష్టంగా వచ్చింది. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందా? ఇంగ్లీష్ మీడియం చెప్పే పాఠశాలల్లో టీచర్లు, బోధనా ఇతర అకామడేషన్ సౌకర్యాలు లేనందున ఆరవ తరగతి నుండి చదువుతున్న పిల్లలు తెలుగు మీడియంలోకి వెళ్లిపోతున్నారని పేపర్లో వచ్చింది. దాని నివారణ కోసమే మా సభ్యులు సుబ్రహ్మణ్యం చెప్పారు. ఇంగ్లీష్ మీడియంను అకస్మాత్తుగా ప్రవేశపెట్టినందువల్ల టీచర్లు లేక, అదే విధంగా అకామడేషన్ లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయి కాబట్టి, కనీసం రేకులతో టెంపరరీ షెడ్స్ వేసే విషయాన్ని పరిశీలిస్తారా?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో ఏ ప్రశ్నకు సమాధానంగా విభజించే ప్రతిపాదన ఉందా అంటే ఉందన్నారు. ప్రతిపాదన వివరాలడిగితే, విధి విధానాలు రూపొందించడం జరుగుతోందని అన్నారు. ప్రశ్నలో ఏమో ప్రతిపాదనల వివరాలు అడిగాము. ప్రతిపాదన ఉన్నప్పుడు, ఆ ప్రతిపాదన ఏమిటో చెప్పాలి. విధి విధానాలు రూపొందిస్తున్నామని చెప్పడం సరైన సమాధానంగా మేము భావించడం లేదు. ఇప్పుడైనా ప్రతిపాదనల వివరాలేమిటో మంత్రిగారు తెలియచేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : అధ్యక్షా, గౌ.సభ్యులు సుబ్రహ్మణ్యంగారు మంచి సూచన చేశారు. అలాగే రామిరెడ్డిగారు కూడా చేశారు. పాఠశాల విద్యను ప్రాథమిక విద్యగా, సెకండరీ విద్యగా విభజించడం జరిగింది. అదే విధంగా దీనికి సంబంధించి సెక్రటరీలను కూడా bifurcate చేయడం జరిగింది. మొత్తం డిపార్టుమెంట్‌కు సంబంధించి విధి విధానాలు రూపొందిస్తున్నాము. త్వరలోనే దానికి సంబంధించి క్లారిటీ వస్తుంది. అదే విధంగా SUCCESS పాఠశాలల్లో తెలుగు మీడియం ప్రవేశపెడితే బాగుంటుందని రామిరెడ్డిగారు, సుబ్రమణ్యం చేసిన సూచనలు బాగున్నాయి. వాటిని పరిశీలనలోకి తీసుకుంటామని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: Next, Radhakrishnaiah please put your question (Qn.No.78).

(At that juncture, Sri Budati Radhakrishnaiah was not present in the House)

The question is deemed to have been answered.

## VEHICLE MAINTENANCE IN A.P.S.R.T.C

Q. No.78 (2589)

Sri Budati Radhakrishnaiah (Nominated);

Will the Minister for Transport be pleased to state;

a) Whether it is a fact that the vehicle maintenance in APSRTC has been given on contract;
b) If so, the reasons therefore; and
c) Whether it is also a fact that due to introduction of this contract system, the accidents and failures have increased abnormally?

MINISTER FOR TRANSPORT (SRI S. VIJAYARAMARAJU):

a) No sir. Only to the extent of need unskilled works like oil top up, cleaning, assisting the Mechanics in maintaining the vehicles are outsourced through open tenders.
b) In view of the requirement of man power in unskilled categories, the above outsourcing has been resorted to.
c) No sir, in fact the break down rate of vehicles during the last three years is in downward trend.

## నేర కార్య కలాపాలను అరికట్టుట

ప్రశ్న నంబరు 79 (2823)

సర్వశ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, జల్లి విల్సన్ (అసెంబ్లి), పోచింరెడ్డి సుబ్బారెడ్డి ;

గౌ. హోంశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

(అ) ఇతర రాష్ట్రాలకు చెందిన సంఘటిత క్రిమినల్ ముఠాలు రాష్ట్రంలో కిడ్నాపులు, బెదిరింపులు, హత్యలకు పాల్పడుతున్న మాట నిజమేనా; అయితే, ఆ వివరాలేమిటి;
(ఆ) వారి కార్యకలాపాలను అరికట్టడానికి తీసుకుంటున్న చర్యలేమిటి?

హోంశాఖ మంత్రి (శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి) :

(అ) అవునండీ. ఇతర రాష్ట్రాలకు చెందిన కొన్ని ముఠాలు బెదిరించడం, కిడ్నాపింగ్ చేయడం, హత్యలు చేయడంలో ప్రమేయముండి, మన రాష్ట్రంలో నేరాలను నడుపుతున్న నేరాలను చేస్తున్న విషయం వాస్తవమే.

- 2 -

<u>నమోదయిన సంఘటనలు ఈ క్రింది విధంగా వున్నాయి:</u>

| సంవత్సరం | ప్రమేయమున్న ముఠా | | | మొత్తం |
|---|---|---|---|---|
| | హత్య | కిడ్నాపింగ్ చేయడం | బెదిరింపులు చేయడం | |
| 2002 | 1 | --- | 3 | 4 |
| 2003 | --- | --- | 1 | 1 |
| 2004 | --- | --- | 2 | 2 |
| 2005 | --- | --- | --- | --- |
| 2006 | 1 | --- | 1 | 2 |
| 2007 | --- | --- | --- | --- |
| 2008 | 2 | --- | 1 | 3 |
| 2009, జూన్ వరకు | --- | --- | ---- | --- |
| మొత్తం | 4 | --- | 8 | 12 |

బి) రాష్ట్రంలో క్రిమినలు కార్యకలాపాలను అరికట్టడానికి ఈ క్రింది చర్యలను తీసుకోవడమవుతున్నది.

1. పోలీసు స్టేషన్లు తమ సంబంధిత అధికార పరిధిలలో జాతీయ రాష్ట్ర రహదారి రోడ్లపై ముమ్మర రహదారి పెట్రోలింగును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాయి.

2. ముందు జాగ్రత్త చర్యలుగా అసాధారణ సమయాలలో యూనిటు అధికారులందరూ రహదారులపై క్రమం తప్పకుండా "వాహన తనిఖీ"లను నిర్వహిస్తున్నారు.

...3.,

3. అట్టి స్వభావం గల కేసులు నమోదయినపుడు సదరు కేసులో సంభావ్య ప్రమేయం గల ఇతర రాష్ట్రాల ముఠాలను పట్టుకోవడానికి సిఎస్‌పి/ఎస్ఎస్‌పి పర్యవేక్షణ క్రింద ప్రత్యేక బృందాలు ఏర్పాటవుతాయి.

4. హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ సిఐడి కి ప్రత్యేక "బందిపోటు దొంగతనాల నిరోధక విభాగం" ఉన్నది. ఇది హత్యలు, కిడ్నాపు చేయడం, బందిపోటు దొంగతనం వంటి వాటిలో ప్రమేయమున్న అంతర్ రాష్ట్ర హింసాత్మక ఆస్తుల నేరాలకు పాల్పడుతున్న ముఠాలను అదుపులో పెడుతుంది.

5. యూనిటు అధికారులందరికీ అట్టి కదలికలపై నేర అప్రమత్తతల సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఇవ్వడమవుతున్నది.

6. అప్రమత్తతలతో సహా హింసాత్మక ఆస్తుల నేరాలకు పాల్పడుతున్న ముఠాల వివరాలను సిఐడి వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. సిఐడిఏపి.జిఓవి.ఇన్ లో వుంచడమయింది.

(పై సమాధానం గౌరవనీయులైన హోంశాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

**హోం (లీగల్.2) శాఖ,**

**యు.ఓ.నోటు నెం. 20764/న్యాయ.2/ఏ2/2009, తేది : 3.8.2009.**

ఉ. 11.20

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః అధ్యక్షా, ప్రశ్న వేశాను. దానికి పాజిటివ్ ఆన్సర్ వచ్చింది. కానీ ఈ ముఠాలు పెద్ద ఎత్తున ఆపరేట్ అవుతున్నాయని మా అభిప్రాయం. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టు ప్రక్కల పెరగడం జరిగింది. విశాఖపట్టణం, విజయవాడ ముఖ్యంగా హైదరాబాద్ చుట్టూ ఆర్మ్‌డ్ గ్యాంగ్ హత్యలలో పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. ఈ రియల్ ఎస్టేట్ దృష్టిలో పెట్టుకొని ఇదంతా జరుగుతోందనేది సర్వే సర్వత్రా అభిప్రాయం. లా అండ్ ఆర్డర్‌ని కంట్రోల్ చేస్తారని చెబుతున్నాము. స్పెషల్ పార్టీస్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ స్పెషల్ పార్టీలు వెళ్లి ఎవరినయినా పట్టుకొని వచ్చారా? ఏ వస్తువునైనా ఎక్కడయినా సీజ్ చేయడం జరిగిందా? ఎక్కడ తీసుకువచ్చారు. యాంటీ డెకాయిట్స్ సెల్స్ పెట్టి మానిటరి చేస్తున్నామన్నారు. దానివల్ల అదనంగా సదరు సెల్స్ డెకాయిట్స్‌ని అలెర్ట్ చేస్తూ సీజ్ చేసిన వస్తువులు ఉన్నాయా? ఈ విధంగా ఎంత మందిని ఏ సంవత్సరంలో పట్టుకున్నారొ దయచేసి చెప్పమనండి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః 6వ సమాధానం, సిఐడి వెబ్‌సైట్ నుండి వారిని పట్టడానికి ఆలస్యం ఎందుకు? క్లియర్‌గా వెబ్‌సైట్‌లో ఉన్నప్పుడు ఎందుకు పట్టుకోవడం లేదు?

శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డిః బందిపోటు దొంగతనాలు, దోపిడి హత్యలు , బెదిరింపు కేసులకు సంబంధించి చూసినట్లయితే, 2009వ సంవత్సరం జూన్ నెలాఖరు వరకూ 1144 హత్య కేసులు, 2008లో 1,258 హత్య కేసులు నమోదు అయ్యాయి. పోయిన సంవత్సరంకన్నా కొంత తగ్గింది. బందిపోట్లకు సంబంధించి 2009లో 39 కేసులు నమోదు అవ్వగా, 2008లో 53 కేసులు నమోదు అయ్యాయి. జూన్ వరకూ చూపిస్తున్నాము. దోపిడి కేసులు 2009లో 258, 2008లో 847 కేసులు నమోదు అయ్యాయి. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ల్యాండ్‌కి సంబంధించి కొంత ఉంటుంది. కొంత పెరగడం జరిగింది. ఇంతవరకూ పట్టుకున్న కేసులు ఎన్ని, ఎక్కడ అరెస్ట్ చేశారని అంటే, 2002-03 వరకూ దాదాపు 5 కేసులు పట్టుకోవడం, కోర్ట్‌లో ప్రొడ్యూస్ చేయడం జరిగింది. కొంత మంది ముద్దాయిలకు శిక్ష పడింది. కొంత మంది నిర్దోషులని తీర్పు ఇవ్వడం జరిగింది. 2004లో చీపురుపల్లి పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు అయింది. ముద్దాయిని దోషిగా పరిగణించి 10 సంవత్సరాలు శిక్ష న్యాయస్థానం నిర్ణయించింది. 2004 విజయనగరంలోని చీపురుపల్లిలో ఇంకొక కేసులో న్యాయమూర్తి నిర్దోషులుగా నిర్ణయించడం జరిగింది.

2006లో ఒక కేసు విశాఖపట్టణంలో నమోదు చేయడం జరిగింది. కోర్ట్‌లో అది ట్రయల్‌లో ఉంది. 2006లో విజయనగరం, భోగాపురం పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేయడం జరిగింది. సదరు కేసు కోర్ట్‌లో నడుస్తోంది. 2008లో ఆదిలాబాద్‌లోని సారంగపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయింది. కేసు ట్రయల్‌లో ఉంది. 2008లో ఆదిలాబాద్‌లో సారంగపూర్‌లో మరొక కేసు కోర్ట్‌లో ట్రయల్‌లో ఉంది. 2008లో హైదరాబాద్‌లోని పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు అయింది . అది కోర్ట్‌లో ట్రయల్ ఉంది. ఇంటర్‌స్టేట్ గ్యాంగ్‌కి సంబంధించి, 12 కేసులు ఉంటే, 5 కేసుల్లో శిక్ష పడింది. 5 కేసులు కోర్ట్‌లో ట్రయల్‌లో ఉన్నాయి. రెండు కేసుల్లో శిక్ష పడలేదు. వీటన్నింటిని సిఐడి.,శాఖ వెబ్‌సైట్‌లో పెట్టడం జరిగిందని తమ దృష్టికి తీసుకువస్తున్నాము. ఇంతకు ముందు చెప్పినదే, సాధారణంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ నెషనల్ హైవే, స్టేట్ హైవే మీద తనిఖీలు చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా సిఐడిలో ఒక వింగ్ తయారుచేశాము. బందిపోటు దొంగతనాల నిరోధక విభాగం ఏర్పాటు చేస్తున్నాము. స్పెసిఫిక్‌గా ఈ ఇష్యూస్ మీద ఈ విభాగం పని చేస్తుంది. దొంగతనాలకు సంబంధించి, కిడ్నాప్‌లకు సంబంధించిన అంశాలు ఉంటే ఏదయినా స్పెసిఫిక్‌గా సమాచారం రాగానే అక్కడున్న యూనిట్ అధికారులకు

సమాచారం ఇవ్వడం, వారిని అప్రమత్తం చేయడం, ఆ విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తమద్వారా తెలియచేస్తున్నాను.

**R.S.V.Y.G. GRANTS**

Q.No. 80 (2417)

MR. CHAIRMAN: Q.No. 80 is postponed at the request of the Member.

స్వల్పవ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 80 బి (22 పి)

సర్వశ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు, పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాదు) :

గౌ.న సెకండరీ విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

అ) ప్రైవేట్ యాజమాన్యం క్రింద పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ణయించిన బోధనా వేళలను అతిక్రమించి బోధనలను కొనసాగిస్తున్న విషయం వాస్తవమేనా;
ఆ) బోధనా వేళలు, బోధనేతర కార్యక్రమ వేళలకు సంబంధించిన రెగ్యులేషన్లను ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఖచ్చితంగా పాటిస్తున్నాయా, బాలబాలికల స్వేచ్ఛను హరించడం నేరమన్న విషయం వాస్తవమేనా;
ఇ) అయితే, బోధనా వేళలకు సంబంధించిన రెగ్యులేషన్లను పాటించని యాజమాన్యాలపై తీసుకున్న చర్యలేమిటి?

సెకండరీ విద్యాశాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావు) :

అ) లేదండి
ఆ) అవునండి
ఇ) ఈ విషయంలో ఇంతవరకూ ఎటువంటి ఫిర్యాదులు అందలేదు. ఫిర్యాదులు అందినపుడు చర్య తీసుకోవడమవుతుంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడుః మన రాష్ట్రంలోప్రభుత్వం డైరెక్షన్స్ ఇచ్చినా, ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువగా ఉంటున్నాయి. ముఖ్యం గా పట్టణాలలో ఎక్కువగా నిర్వహించబడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో సిస్టమ్యాటిక్‌గా సమయాన్ని పాటిస్తారు. క్రీడాంశాలు, సాంస్కృతిక అంశాలు అన్నీ పాటించడం జరుగుతోంది. కానీ ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 గంటల వరకూ వారి స్వేచ్ఛా మానసిక పరిస్థితిని హరించడం వల్ల వారంతా మానసిక రుగ్మతలకు లోనయ్యే పరిస్థితి ఉంది. ఈ విషయంలో నియంత్రణ కావాలి. తల్లిదండ్రులు కంప్లయింట్ చేయరు. ప్రభుత్వం పిల్లల స్వేచ్ఛను కాపాడాలి కాబట్టి పర్యవేక్షణపెంచాలి. డెప్యూటీ డిఇఓ., ఎంఇఓ.,లద్వారా పర్యవేక్షణ చేయించాలి. ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వం రికగ్నిషన్‌ని ఇచ్చేటప్పుడు, కండీష

న్స్ అన్నీ అమలుచేస్తున్నారా, లేదాఅనేది పరిశీలించాలని కోరుతున్నాను. అలా పరిశీలించినట్లయితే, ఎన్ని ప్రైవేట్ పాఠశాలలో రికగ్‌నిషన్‌ని రద్దు చేశారు, ఎన్నింటి మీద చర్య తీసుకున్నారో తెలపాలని కోరుతున్నాను.

శ్రీ పి. సుధాకర్‌రెడ్డి : రోజూ పేపర్లలో నారాయణ, చైతన్య పాఠశాలల్లో స్పష్టంగా సమయం గురించి చదువు తున్నాము. ఈ పాఠశాలల్లో పని వేళల గురించి ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి, ఈ విషయం తమరికి తెలుసా, లేదా? తెలిసినట్లయితే, వాటి మీద ఎటువంటి చర్య తీసుకున్నారో తమ ద్వారా మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

ఉ. 11.30

శ్రీ జూపూడి ప్రభాకర్‌రావు (నామినేటెడ్) : అధ్యక్షా, సభ్యులు ప్రశ్నలు అడుగుచున్నారు. మంత్రి గారు సభలో ఉన్నారు కాని, సంబంధిత అధికారులు ఎవరూ లేరు.

MR.CHAIRMAN: Mr.Prabhakar please take your seat. Is it your way of business? It is too much on your part. సభకు కొన్ని సాంప్రదాయలున్నాయి. సభ్యులు వాటిని పాటించాలి.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఎవ్వరి దగ్గర నుండి ఫిర్యాదులు రాలేదని మంత్రిగారు అంటున్నారు కాబట్టి పిర్యాదు చేస్తున్నాను.

MR.CHAIRMAN: Mr.Subba Reddy Garu you are not the signatory. After tea break, we will take up reply on Primary Education and Secondary Education. మీరు సిగ్నటరీగా ఉన్నప్పుడు పిలిచాను కదా. ఏమిటండీ ఇది? దయచేసి కూర్చోండి. తరువాత సెకండరీ ఎడ్యుకేషన్ మీద చర్చ ఉన్నందున అప్పుడు మాట్లాడండి.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, శ్రీనివాసులు నాయుడు గారు, సుధాకర్ రెడ్డి గారు చెప్పిన విషయాలను పత్రికలలో నేను కూడా చూశాను. కొన్ని పాఠశాలలు, కాలేజీలు పనిగంటలను పాటించడం లేదని పత్రికల ద్వారా చూస్తున్నాం కాని అధికార పూర్వకంగా ఇంతవరకు ఫిర్యాదులు అందలేదు. గౌరవ సభ్యులు ఏదైనా స్పెసిఫిక్‌గా రిటెన్‌గా పిర్యాదు ఇస్తే అధికారులతో విచారణ జరిపించి ఆయా పాఠశాలల యాజమాన్యాల మీద చర్య తప్పకుండా తీసుకోవడం జరుగుతోంది. విద్యా శాఖ జీవోఎంఎస్ నం. 1 ప్రకారం మరియు ఇతర జీవోల ప్రకారం పాఠశాలల, కళాశాలలు పని గంటలు ఏ విధంగా ఉండాలో ఆ విధంగానే జరపాలి. విద్యార్థులు మానసికంగా ఉత్తేజం పొందేందుకు వాళ్లను ప్రోత్సహించాల్సిన అవసరముంది. మానసికంగా విద్యార్థులను ఒత్తిడికి గురి చేయడం అనేది చాలా దురదృష్టకరం. అలాంటి అంశాలను స్పెసిఫిక్‌గా మా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా నారాయణ, చైతన్య కళాశాలలు, పాఠశాలలు పని గంటలను అతిక్రమిస్తున్నట్లుగా స్పష్టంగా ఆరోపణ చేస్తున్నాం. వారి మీద చర్యలు తీసుకోమని కోరుతున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : సుధాకర రెడ్డి గారూ, అంత కోపం ఎందుకు? అంత గట్టిగా అరవ వలసిన అవసరం లేదు.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా,రాతపూర్వకంగా పిర్యాదు ఇస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని మరోసారి గౌ. సభ్యులకు మీ ద్వారా మనవి చేస్తున్నాను.

MR.CHAIRMAN: Now, the House is adjourned for 15 minutes tea break.

(Then the House adjourned at 11-33 a.m. for tea break)

మ. 12.00

(THE HOUSE REASSEMBLED AT 12.03 P.M. WITH HON'BLE CHAIRMAN IN THE CHAIR)

MR. CHAIRMAN: The Papers to be laid on the table are deemed to have been laid on the Table of the House.

సభా సమక్షంలో ఉంచిన పత్రాలు

A copy in each of the 26th and 27th Annual Reports of the Andhra Pradesh State Housing Corporation Limited for the years 2004-2005 and 2005-2006 along with reasons for delay, in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.

ప్రకటనలు

**i)** కమిటీ ఛైర్‌పర్సన్ల సమావేశం **5-8-2009** న **4** గంటలకు నిర్వహించడం గురించి

MR. CHAIRMAN: I am to announce to the House that a Committee of Chairpersons will be held at 4.00 P.M. today in the Chambers of Chairman of A.P. Legislative Council.

**ii) 4.30** గంటలకు బి.ఎ.సి సమావేశం నిర్వహించటం గురించి

(2) I am to announce to the House that the Business Advisory Committee will be held at 4.30 P.M. today in the Chambers of Chairman of A.P. Legislative Council.

**iii)** బడ్జెట్‌పై జరిగిన చర్చకు ఆర్థిక శాఖామంత్రి సమాధానం 5 గంటలకు చేపట్టడం గురించి

(3) I am to announce to the House that the Reply by the Minister for Finance and Legislative Affairs on General Discussion on Budget for 2009-2010 will be taken-up at 5.00 p.m. today in the House.

సభాకార్యక్రమము

**311**వ నియమం క్రింద చేపట్టు విషయములు మొదలగు వాటి గురించి

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మేము కొన్ని కాల్ అటెన్షన్లు ఇవ్వడం జరిగింది. సోమవారమే కాల్‌అటెన్షన్లకు సమయం ఇస్తామన్నారు. ఇవాళ కొంత సమయం ఇస్తామని తమరు హామీ ఇచ్చారు.

MR. CHAIRMAN: I told you. You gave us one item. We were waiting for the reply by the Finance Minister.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, అన్ని కాల్‌అటెన్షన్లు వచ్చేలాగా తగినంత సమయం ఇస్తే బాగుంటుంది.

MR. CHAIRMAN : From tomorrow, we are posting 311 and 70.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇవాళ స్కూల్ ఎడ్యుకేషన్, సెకండరీ ఎడ్యుకేషన్ గురించి మాట్లాడడం పూర్తి చేస్తే రేపు హయ్యర్ ఎడ్యుకేషన్ మీద మాట్లాడుకోవచ్చు.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి (గుంటూరు) : అధ్యక్షా, ఒక స్పెషల్ మెన్షన్ ఉన్నది.

MR. CHAIRMAN : You have not given your name. Allright exemption given.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అయితే ఆయనకి ఒక్కళ్లకే కాదు, అందరికీ ఎగ్జంప్షన్ ఇవ్వండి సార్.

MR. CHAIRMAN : Sometimes, I go by rectifying my rulings also.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి : అయితే నేను కూర్చుంటాను సార్.

MR. CHAIRMAN : I cannot serve some Members by right hand and some Members by left hand. I want to serve all the Members by my right hand only.

(సభలో నవ్వులు)

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ (కృష్ణా, గుంటూరు) : అధ్యక్షా, ....

(శ్రీ చిగురుపాటి వరప్రసాద్ సభలో నిన్న మాట్లాడారని కొందరు గౌరవ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు)

## లఘుచర్చ

## ప్రాథమిక, మాధ్యమిక మరియు ఇంటర్మీడియట్ విద్య పై చర్చ (కొనసాగింపు)

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : నా స్పెషల్ రిక్వెస్ట్ మీద అధ్యక్షుల వారు నాకు మరొక 5 నిముషాలు సమయం కేటాయించినందుకు ప్రప్రథమంగా వారికి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను. అధ్యక్షా, నిన్న పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య గురించి మాట్లాడే అవకాశం వచ్చింది. రెండు పాయింట్లు నేను చెప్పడం మరచిపోయాను, టైం ఇవ్వమని స్పెషల్ రిక్వెస్ట్ చేస్తే ఈ రోజు ఇచ్చారు. ఆ రెండు విషయాలు మొదటిది మోరల్ ఎడ్యుకేషన్..........

శ్రీ మహమ్మద్ జానీ (మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్) ః సార్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. నిన్న నేను ఛైర్‌లో ఉన్నాను. నిన్న నేను గౌరవ సభ్యులకు ఇవ్వవలసినంత టైం ఇవ్వడం జరిగింది. నేను టైం ఇవ్వలేదని రికార్డ్‌లోకి వెడుతుంది. అది రికార్డులోకి వెళ్ళకుండా చూడండి.

MR. CHAIRMAN : Dy Chairman is always correct. No reference, please. Your word is correct.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్ డిప్యూటీ ఛైర్మన్ నిన్న half an hour discussion అనుకున్నారు. తరువాత నేను సబ్‌మిషన్ చెయ్యగానే .....

శ్రీ మహమ్మద్ జానీ ః అసలు షార్ట్ డిస్‌కషన్‌కు టైం ఎంత? అరగంట అపోజిషన్ మాట్లాడితే, మంత్రిగారు అరగంట మాట్లాడితే మిగతా సభ్యులంతా ఏమవ్వాలి? మిగతా పార్టీ వాళ్లు ఏం చెయ్యాలి. రూలింగ్ ఇవ్వండి. లేకపోతే బాగుండదు. ఛైర్‌నుండి డైరెక్షన్ ఇవ్వండి.

శ్రీ దాడి వీరభద్రరావుః డిప్యూటీ ఛైర్మన్ గారికి సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ ః సభ్యులు చెప్పిన ఈ విధమైన రిమార్క్ ఛైర్‌కు వ్యతిరేకంగా పోతుంది. I am sorry to tell this.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, అసలు మనం అనుకున్నదేమంటే ప్రతిరోజు ఒక సబ్జెక్ట్ డీల్ చేసుకుందాము. Including Minister's reply one day. అది అరగంట డిస్‌కషన్ కాదు, ఒక రోజు డిస్‌కషన్ అనుకున్నాము. అసలు జరిగింది ఇదిసార్.

శ్రీ మహమ్మద్ జానీ ః ఎవరెవరు ఎంతెంత సేపు మాట్లాడాలో ఛైర్‌నుండి డైరక్షన్ ఇవ్వండి సార్.

మిస్టర్ ఛైర్మన్ః (శ్రీ వరప్రసాద్‌గారివైపు చూపిస్తూ) టీబ్రేక్ వచ్చినప్పుడు సార్ ఒక పాయింట్ చెప్పవలసింది ఉన్నది can you permit అన్నారు. I said, I have permitted. He wanted to mention only one point and I have permitted for it. Please proceed Vara Prasada garu.

మ. 12.10

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ ః- అధ్యక్షా, మరొకసారి తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. పాఠశాలవిద్యా, ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి పిల్లలకి మోరల్ ఎడ్యుకేషన్, ఆధ్యాత్మిక విద్య ఈ అంశాలని గురించి ప్రస్తావించడం, నా ఉద్దేశ్యం. మనమందరమూ ప్రపంచ శాంతి కోరుకుంటున్నాము. ప్రపంచంలోకెల్లా ఎక్కువమంది పిల్లలు ఈ దేశంలోనే ఉన్నారు. అలాంటి ఎక్కువమంది ఉన్న పిల్లలు ఎటువంటి మనస్థత్వంతో పెరుగుతారో, వారియొక్క మనస్థత్వాన్ని బట్టి మనకి ప్రపంచ శాంతి బాగుంటుందా, బాగుండదా అనేది ఆధారపడి ఉంటుంది. మనదేశం మీద పిల్లల ప్రభావం ఎక్కువగా ఉంది. అందులో మన దేశంలో పిల్లలు ఎక్కువ మంది చదువు పూర్తి అయిపోయిన తరువాత, మనదేశంలో ఉన్న ఉద్యోగాలమీద ఆధారపడేదానికన్నా, ప్రపంచంలో ఏ మారుమూల ఎక్కడ ఉద్యోగాలున్నా, వెతుక్కుంటూ, దానికి కూడా ప్రయారిటీ ఇస్తూ వారి కెరీర్‌ని డెవలప్ చేసుకుంటున్నారు. అలాంటి సందర్భంలో రాబోయే రోజులలో ప్రపంచ శాంతి కేవలం మన యూత్ మీదే ఎక్కువ

ఆధారపడి ఉన్నదన్న విషయం అర్థమవుతోంది. అలాంటి సందర్భంలో మోరల్ ఎడ్యుకేషన్‌కి ఒక పీరియడ్, అర పీరియడ్... అది కూడా వీలయితే ఇస్తున్నారు, లేకపోతే అది కూడా లేదు. విజయవాడ నగరంలో ఒక సదస్సులో ప్రసంగించడానికి శాసన మండలి ఛైర్మన్‌గారి ఖురాను, భగవద్గీత, బైబిలు వంటి పవిత్ర మత గ్రంథాల యొక్క విశిష్టత విద్యార్థులకు, యూత్‌కి ఎంతవరకూ ఆవశ్యకత ఉన్నదో, ఆ అంశాల మీద చర్చించడానికి ఆహ్వానించడం జరిగింది. ఆ చర్చకు ఛైర్మన్‌గారు ముఖ్య అతిథిగా రావడంతో ఆ ప్రాంతంలోనివారంతా చాలా సంతోషించారు. పార్టీలకు అతీతంగా ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సి.లు, మాజీ మంత్రులు పాల్గొనడం జరిగింది. ఆ సభలో ఒక ఆర్గనైజేషన్‌కి సంబంధించి 2,000 మంది పిల్లలతో ఛైర్మన్‌గారికి స్వాగతం పలకడం జరిగింది. ఒక విద్యాలయం ద్వారా భగవద్గీతను బోధిస్తూ, మూడు పవిత్ర గ్రంథాల యొక్క విశిష్టతను కూడా తెలియజేస్తూ, అందరూ ఆ రకమైన చక్కని బోధన ఆ ప్రాంతంలో సుమారు లక్షమందికి ఈ రకమైన విశిష్టతను తెలియజేయాలన్న ఆశయంతో పనిచేస్తున్న శ్రీ కోటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో ఛైర్మన్‌గారికి స్వాగతం చెప్పడం జరిగింది. ఈ రోజు ఉన్నటువంటి యాసిడ్ దాడులు, ర్యాంగింగులు, పిల్లల యొక్క పర్వర్షన్లు వీటన్నింటిని చూస్తుంటే, రాబోయే రోజులలో దేనికి ఏది దారి తీస్తుందో తెలియడం లేదు. గత సంవత్సరం నుంచి చూస్తుంటే ప్రతి నెలా ఒక యాసిడ్ దాడి ఉంటోంది. ర్యాగింగ్ కేసులు ఎక్కువ అయిపోతున్నాయి. మనము చట్టాన్ని ఎంత కట్టుదిట్టం చేస్తున్నామో, అవి ఇంకా ఎక్కువ పెరిగిపోతున్నాయి. చట్టానికి కూడా వారు భయపడడం లేదు, ఆ వయస్సు అలాంటిది. వారికి మనం ఇంటలెక్ట్యువల్ చేయాల్సింది ఆధ్యాత్మిక చింతన, మోరల్ ఎడ్యుకేషన్, అనేక రకాల మంచి భావన వారిలో కలిగించాలి. దానికి గవర్నమెంట్ తరఫునుంచి మనం ప్రత్యేకమైన ఇనీషియేట్ తీసుకోవాలి. ఇనీషియేట్ తీసుకుని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రప్రథమంగా ఎడ్యుకేషన్‌కి సంబంధించిన అధికారులందరినీ, సమాయత్తం చేసి, దీనిని ఒక ప్రధానమైన అంశంగా తీసుకోవాలి. అది గవర్నమెంట్ స్కూలా, ప్రైవేటు స్కూలా, అర్బన్ ఏరియానా, రూరల్ ఏరియానా అన్నది కాకుండా, సుమారు కోటిమంది పైగా ఉన్న పిల్లలందరికీ కూడా ఈ రకమైన ఎడ్యుకేషన్, ఆధ్యాత్మిక జీవితాన్ని గడపాల్సిన అవసరాన్ని, దానికి అనుగుణంగా మన జీవితాన్ని, దేశాన్ని అభివృద్ధి చేసుకోవడం, జాతీయ భావాలని పెంపొందించడం, ప్రపంచ శాంతికి అల్టిమేటముగా దోహదపడేలాగా చేసుకోవాలి. సింగపూర్‌లో చదువుకున్న ప్రతి వ్యక్తికి వారి చదువు పూర్తికాగానే వారికి ఒక ట్రైనింగ్ ఉంటుంది. అమెరికా దేశంలో పిల్లలు డ్రగ్స్‌కి అలవాటుపడిపోతున్నారని, దానివలన ఎవరు ఎప్పుడు పిస్టల్‌తో కాలుస్తారో, ఏం చేస్తారో, ఎలా చేస్తారో కూడా తెలియదు. అలాంటి పరిస్థితులలో ఆ పిల్లలని డ్రగ్స్ బారి నుంచి రక్షించడానికి ప్రతి సంవత్సరం కొన్ని కోట్ల రూపాయలు ఆ ప్రభుత్వం ఖర్చుపెడుతోంది. ప్రభుత్వాలన్నీ తమ దేశాలలో ఉన్న యూత్‌ని పరిరక్షించుకోవడానికి మామూలు ఎడ్యుకేషన్‌తోపాటు, వారికి ట్రైనింగ్ గానీ, స్పెసిఫిక్ కరిక్యులమ్ తయారు చేస్తోంది. మన రాష్ట్రంలో కూడా ఈ ఆధ్యాత్మిక భావనతో మోరల్ ఎడ్యుకేషన్‌తో కూడిన ఒక కరిక్యులమ్‌ని తయారు చేసి, అన్ని మతాలవారు, అన్ని కులాల వారు కూడా సోదరులమనే భావనతో ఉండేటట్లుగా, తయారుచేసుకోకపోతే, రాబోయే రోజులలో నెగెటివ్ థింగ్స్ కనుక పెరిగితే, దానికి మన చట్టము, మనయొక్క అప్రోచ్ కూడా కారణమవుతుందని, ఆ రోజు బాధపడేదానికన్నా, ఇప్పుడే కనుక మన ఛైర్మన్ గారు చొరవ తీసుకుని ఈ హౌస్ ద్వారా ఆ హౌస్‌కి డైరెక్షన్ ఇచ్చి, ప్రభుత్వానికి ఒక డైరెక్షన్ ఇచ్చి దీనిని చాలా తొందరగా చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా నేను కోరేదేమిటంటే మన అప్పర్ హౌస్, రాజకీయాలకు అతీతంగా జలయజ్ఞం, ఆరోగ్యయజ్ఞంలాగా ఒక విద్యాయజ్ఞం ప్రభుత్వ పరంగా, ప్రభుత్వ సంస్థల పరంగా, స్వచ్ఛంద సంస్థల పరంగా దాతల పరంగా రాష్ట్రం అంతా కూడా 20 సంవత్సరముల తరువాత ఏదైతే మనము ఎచీవ్ చేయాలనుకుంటున్నామో, దానిని 5,6 సంవత్సరములలోనే ఎచీవ్ చేయడానికి ఉన్న వనరులనన్నింటిని ఉపయోగించుకుని విద్యాయజ్ఞాన్ని మారుమూల, సముద్రము దగ్గర ఉన్న పల్లెటూరి విద్యార్థి దగ్గరనుంచి హైదరాబాదు నగరంలోని ఎవరో ఒక ముఖ్యమైన వ్యక్తి కొడుకూ వరకూ కూడా అందరూ బెనిఫిట్ పొందేటట్లుగా ఒక సిస్టమ్‌ని ఒక విద్యాయజ్ఞాన్ని చేపట్టడానికి ఈ హౌస్ నుంచి ఒక రిజల్యూషన్‌ని పాస్

చేయాలని కోరుకుంటున్నాను. విద్యామంత్రిగారు ఈ రిజల్యూషన్‌ని మూవ్ చేసి, విద్యాయజ్ఞానికి ఈ హౌస్ నుంచే నాంది పలకాలని, అందులో ఆధ్యాత్మిక విద్యని, మోరల్ ఎడ్యుకేషన్‌ని, తప్పనిసరిగా ప్రవేశపెట్టాలని కోరుతున్నాను. శ్రీకాకుళం జిల్లా నుంచి, కృష్ణా జిల్లా వరకూ లయన్స్ క్లబ్ సహకారంతో తిరిగి మారుమూల పల్లెటూర్లలో ఉన్న సుమారు లక్షమంది పిల్లలకి నాకు చేతనయినంత నేను చెపుతూ వచ్చాను. దానిలో ఈ అంశాన్ని అక్కడక్కడా జోడించడం జరిగింది. ఆ అనుభవంతో, ఆ తపనతో రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ హౌస్ తప్పనిసరిగా విద్యాయజ్ఞంమీద ఒక రిజల్యూషన్ పాస్ చెయ్యాలని, ఇన్ని మంచి విషయాలమీద నాన్ పొలిటికల్‌గా ఒక రిజల్యూషన్ తీసుకురావాలని, అసెంబ్లీకి ఈ రకమైనటువంటి డైరెక్షన్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రత్యేకించి ఛైర్మన్‌గారికి, మా ప్రాంతానికి వచ్చినందుకు, అంతమంది ప్రజలను సంతోషపెట్టినందుకు ఈ రోజు విద్యకు సంబంధించిన అంశాన్ని గురించి మాట్లాడడానికి గడువిచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. విద్యాశాఖమంత్రిగారిని విద్యాయజ్ఞాన్ని ప్రారంభించవలసిందిగా మరీ మరీ కోరుకుంటూ మీ అందరికీ నమస్కరిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి :- అధ్యక్షా, ఉపాధ్యాయులు విద్యార్థులు బిల్డింగ్స్, పరీక్షలు కలిపి పాఠశాల విద్యా శాఖ ఉంటుంది. ముఖ్యంగా ఈ అప్రెంటీస్‌షిప్ రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రజలకు ఎన్నో మంచి మంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలు చేస్తున్న సందర్భంలో ఉపాధ్యాయ లోకంలో అప్రెంటీస్ అనేటటువంటిది తక్కువ జీతంతో, ఎక్కువ పని తీసుకోవడం అనేది న్యాయమైనది కాదని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువస్తున్నాను. అప్రెంటీస్‌షిప్ విధానాన్ని రద్దు చేస్తే ఉపాధ్యాయ లోకం సంతోషపడుతుందని కూడా తెలియజేస్తున్నాను. బదిలీలు, ప్రమోషన్లు, ఏకీకృత సర్వీసులు లేకపోవడం వలన అనేక రకాలైనటువంటి ఇబ్బందులు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్నారని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

మ.12.20

ముఖ్యంగా పూటకొక ఆర్డర్ ఇచ్చి, గైడ్‌లైన్స్ ఇచ్చి, ఉపాధ్యాయుల్ని కోర్టుకు వెళ్లండి అనే విధంగా గైడ్‌లైన్స్ ఉండటం అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఒక చిన్న ఉదాహరణ మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. సక్సెస్ స్కూళ్ల నుండి టీచర్లను బలవంతంగా మనం తరలించాము. సాధారణంగా 8,10 ఏళ్లు ఒకే దగ్గర పని చేస్తున్న వారిని బదిలీ చేయాలి. కాని, ఒకటి, రెండు, మూడు సంవత్సరాల స్టాండింగ్ ఉన్న వారిని కూడా బలవంతంగా సక్సెస్ స్కూళ్ల నుండి తీసేశారు. అయ్యో, మమ్మల్ని అందర్నీ బలవంతంగా తీసేశారు, మాకు ఎనిమిదేళ్లు ఉండే అవకాశం ఉంది కదా అని అంటే, మీకు ప్రిఫరెన్స్ ఇస్తామన్నారు. ప్రిఫరెన్స్‌లో ఎన్‌టైటిల్‌మెంట్ మార్కులు ఇవ్వడం లేదు. చివరకు మేము ఒత్తిడి తీసుకుని వస్తే, అయిదు మార్కులు ఇవ్వడం జరిగింది. అయితే దాని ద్వారా కూడా వారికి న్యాయం జరగలేదని చెప్పి కొందరు కోర్టుకు వెళ్లారు. దాంతో పదమూడు జిల్లాల్లో టీచర్ల బదిలీలు ఆపేశారు. అది న్యాయం కాదు. ఏ జిల్లాలో ఎవరైతే కోర్టుకు పోతారో, వారి బదిలీలను ఆపేయండి. ముగ్గురో, నల్గురో కోర్టుకు పోతే మొత్తం పదమూడు జిల్లాలకు చెందిన టీచర్ల బదిలీలు ఆపడం న్యాయం కాదు. నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుని వెళ్లాను. కోర్టుకు పోయిన వారి బదిలీలు ఆపి, మిగతా వారిని బదిలీ చేయమని కోరడం జరిగింది. ఇప్పుడు కూడా నేను విద్యా శాఖ మంత్రిగారికి చెపుతున్నాను. కాకినాడ నుండి ఒకరు, మహబూబ్‌నగర్ జిల్లా నుండి ఇద్దరు ఈ విధంగా జిల్లాకు ఒకరిద్దరు చొప్పున మొత్తం 231 మంది టీచర్లు కోర్టుకు పోయారు. ఆ 231 మంది టీచర్ల బదిలీలను పక్కకు పెట్టి, లక్షలాది మంది ఇతర టీచర్లను బదిలీ చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా విద్యా శాఖలో వేలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఏకీకృత సర్వీసు నిబంధనలు లేకపోవడం వల్ల డిఇఓ, డిప్యూటీ డిఇఓ, ఎంఇఓ వంటి ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మొత్తం ఇన్‌స్ట్రక్టింగ్ అథారిటీ నిర్వీర్యం అయిపోతున్నది. ముఖ్యమంత్రిగారు తలచుకుంటే ఖచ్చితంగా ఏకీకృత సర్వీసు నిబంధనలు రావడానికి అవకాశం ఉంది. ఇక్కడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది, అక్కడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ప్రస్తుతం పన్నెండు జిల్లాల్లో డిఇఓలు లేరు. అదే విధంగా 66 డిప్యూటీ డిఇఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అంటే విద్యా శాఖ ఏ విధంగా పనిచేస్తున్నదో మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అదే విధంగా 680 మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 600 పైగా హెడ్ మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్‌కు ఉండవలసిన హెడ్ మాస్టర్ అనే నాయకుడు కాని, జిల్లాకు సంబంధించి డి.ఇ.ఓ. కనుక లేకపోతే, పాఠశాలలు ఏ విధంగా నడుస్తాయి? రాజశేఖర్‌రెడ్డిగారు ఎప్పుడైనా ఢిల్లీకి వెళ్లితే, ఇక్కడ మంత్రులంతా స్వేచ్ఛగా ఉంటారు. అట్లాగే స్కూల్‌కు హెడ్‌మాస్టర్ అంటూ లేకపోతే, టీచర్లంతా స్వేచ్ఛగా తిరుగుతుంటారు. ఫ్రీగా వ్యవహరిస్తారు.........

(అధికార పక్షం నుండి అభ్యంతరం)

ఓ.కే. నా ఉద్దేశ్యం అది కాదు. హెడ్‌మాస్టర్ అనే నాయకుడు లేకపోతే ఆ పాఠశాల సక్రమంగా నడవదు అనే ఉద్దేశ్యంతో చెప్పాను. మీ ఆర్గ్యుమెంట్‌ను ఒప్పుకుంటాను......

(అధికార పక్షం నుండి అంతరాయం)

ఓ.కే. ఆ మాటను విత్‌డ్రా చేసుకుంటున్నాను. నా ఉద్దేశ్యం ఏమిటంటే, ఒక కెప్టెన్ లేకపోతే నావ ఏ విధంగా నడవదో, అదే విధంగా పాఠశాల కెప్టెన్ అయిన హెడ్‌మాస్టర్ లేకపోతే విద్యార్థులకు ఇబ్బంది కల్గుతుందనే సందర్భంలో చెప్పాను. అదే విధంగా జాక్టో అగ్రిమెంట్‌ను అమలుపరచవలసిన అవసరం ఉంది. ఇప్పటి వరకు ఒక్క ఉత్తర్వు కూడా బయటకు రాలేదనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యమంత్రి సమక్షంలో అగ్రిమెంట్ కుదిరింది. టీచర్లు సమ్మెలో పాల్గొనకుండా సమ్మె విరమింపచేసే దాంట్లో నేను కీలకపాత్ర వహించాను. ముఖ్యమంత్రిగారిని రిక్వెస్టు చేసిన తర్వాత, 3-11-2008 వ తేదీన అగ్రిమెంట్ కుదిరింది. ఇంతవరకు ఒక్క ఉత్తర్వు కూడా విద్యా శాఖ నుండి విడుదల కాలేదు. కాబట్టి లక్షలాది మంది టీచర్లకు మేము ఏ విధమైన జవాబు చెప్పగల్గుతామో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా విద్యలో పరీక్షలు కూడా చాలా ముఖ్యం. ఎగ్జామినేషన్ సిస్టమ్‌ను స్ట్రీమ్‌లైన్ చేయవలసిన అవసరం ఉంది. రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు, నిధులు కూడా ఇస్తున్నారు. కాని ఎగ్జామినేషన్ విధానాన్ని కూడా సమూలంగా మార్చవలసిన ఆవశ్యకత ఉంది. హోమ్ ఎగ్జామినేషన్‌కు విలువ లేకుండా నడుస్తోంది అన్న విషయం వాస్తవం. అవి నామినల్‌గా నడుస్తున్నాయి. అదే విధంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ కాని, పరీక్షా పత్రాల మూల్యాంకనలో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. పట్టణాల్లో అయితే చైతన్య, నారాయణ, భాష్యం వంటి విద్యా సంస్థల బిల్డింగుల్లో పరీక్షలు నిర్వహించడం, వాల్యూయేషన్ చేయడం జరుగుతోంది. కాని జిల్లా కేంద్రాల్లో, ఇతర పట్టణాల్లో అయితే మంచి ప్రభుత్వ పాఠశాలల బిల్డింగులు లేకపోవడం వల్ల, ప్రయివేటు విద్యా సంస్థల యాజమాన్యాలను డిఇఓలు బ్రతిమలాడి పరీక్షలు నిర్వహించుకోవలసి వస్తోంది. కాబట్టి ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి ఫర్నీచర్, విద్యుత్ సదుపాయం కల్పించి, వాటినే పర్మినెంట్‌గా పరీక్షా కేంద్రాలుగా వినియోగించుకునే విధంగా ప్రభుత్వం ఒక కార్యాచరణ ప్రణాళికను తయారుచేస్తే బాగుంటుంది. ప్రయివేటు పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించడం, వాల్యుయేష్ అక్కడే జరపడం అనేది

బాగుండదు అనేది నా అభిప్రాయం. స్పాట్ వాల్యుయేషన్ ఏ జిల్లాలో అయినా మన పాఠశాలల్లో జరుగుతున్నదా మంత్రిగారిని గాని, అధికారులను కాని చెప్పమనండి. ప్రయివేటు పాఠశాలల యజమానుల్ని డిఇఓలు మస్కా కొట్టవలసి వస్తోంది. ఆ ప్రయివేటు పాఠశాలల్లో ఉన్న బెంచీలు చిన్న పిల్లలకు ఉపయోగ పడేవిగా ఉంటాయి. అవేమో చాల చిన్న సైజులో ఉంటాయి. వాటిలో పెద్ద పెద్ద టీచర్లు కూర్చొలేక ఇబ్బంది పడుతుంటారు. ఇబ్బంది వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు. కాబట్టి పరీక్షల నిర్వహణకు, జవాబు పత్రాల మూల్యాంకనకు, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే అధ్యాపకులకు వసతి సౌకర్యం కల్పించేందుకు, అధ్యాపకులకు రక రకాల శిక్షణ ఇచ్చేందుకు ఈ విధంగా అనేక రకాలుగా ఉపయోగించుకునే విధంగా విద్యా శాఖ ద్వారా ప్రతి జిల్లా కేంద్రంలో ఒక Multi Purpose Building ను కడితే ఉపయోగకరంగా ఉంటుంది. మన బిల్డింగులోనే, మన పాఠశాలలోనే పరీక్షలు నిర్వహించుకోవచ్చు, వాల్యుయేషన్ చేసుకోవచ్చు. ఎవరినో రిక్వెస్టు చేయవలసిన అవసరం ఉండదు, ఎవరినో ఇన్‌ఫ్లూయన్స్ చేయవలసిన అవసరం ఉండదని మీ ద్వారా విద్యా శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

అదే విధంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు , 38,414 మంది టీచర్లకు ప్రమోషన్లు ఇప్పించి, చరిత్ర సృష్టించారని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియచేస్తున్నాను. అదే విధంగా వేలాది టీచర్ల పోస్టుల్ని మంజూరు చేశారు. అది కేవలం ఒక్క రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వానికే సాధ్యమయింది. ఉపాధ్యాయులు చాలా సంతోషంగా ఉన్నారు. ప్రతి పాఠశాల ఈనాడు ఉపాధ్యాయులతో కళకళలాడుతున్నది. అదే విధంగా డిఎస్‌సి 2008 ద్వారా మరో 52 వేల మంది ఉపాధ్యాయులు కొత్తగా రాబోతున్నారు. అదే సమయంలో టీచర్ల బదిలీలు కూడా జరిగిపోతే, వారితోపాటు, కొత్త ఉపాధ్యాయులు కూడా చేరితే విద్యా ప్రమాణాలు తప్పకుండా పెరగడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా ఏ ముఖ్యమంత్రి కూడా సాహసించి చేయని విధంగా అప్రెంటిస్ ఉపాధ్యాయులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేశారు. చరిత్రలో లిఖించదగిన అంశం అది అని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. ఇరవై ఏళ్ల నుండి నరకం అనుభవిస్తున్న 1030 మంది క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ల సర్వీసుల్ని రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత రెగ్యులరైజ్ చేయడం శుభపరిణామం అని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

ఇక మధ్యాహ్న భోజన పథకం విషయానికి వస్తే, ఈ పథకం అమలుకు కావలసిన ముడిసరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, తమకు చాలా ఇబ్బంది కల్గుతోందని, వాటి ధరలు పెంచమని ఏజెన్సీలు అడుగుతున్నాయి.

మ. 12.30

కాబట్టి ఖచ్చితంగా మిడ్‌డే మీల్స్‌లో ధరలు కొంత పెంచి వంటగదులు పర్మినెంట్‌గా కట్టించేందుకు ఒక స్కీము తయారుచేయాల్సిన అవసరం ఉంది. పర్మినెంట్ కుక్స్‌ను నియమించే అవసరం ఉందనే విషయాన్ని మీదృ ష్టికి తెస్తున్నాను. ఇది రాష్ట్రప్రభుత్వం యొక్క స్కీము కాదు. కేంద్రప్రభుత్వం , సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలకు ఖచ్చితంగా అమలుచే యాలని ఆదేశించడం వలన ఈ స్కీము నడుస్తుందనే విషయం కూడా మీ దృష్టికి తెస్తున్నాను. ఈ స్కీము పెట్టడం వలన 12 లక్షలమంది విద్యార్థులు చదువుకుంటూ, హాజరుశాతం కూడా పెరుగుతుంది. విద్యాహక్కు బిల్లు పార్లమెంటులో, లోకసభలోను ఆమోదించడం యుపిఏ గ్రేట్‌నెస్‌గా చెప్పకతప్పదు. దీనివలన 20 కోట్ల బాలబాలికలకు ఉపయోగం కలుగుతుంది. 1000 పాఠశాలలకు కంప్యూటర్స్ మంజూరుచేశారు. కరంటు బిల్లు మాత్రం మాఫీచేయడంలేదు. స్కూల్స్‌లో వున్న కరంటు బిల్లులు మాఫీచేయాలని మీద్వారా ప్రభుత్వానిన కోరుతున్నా ను. రైతులకు 8 నుండి 9 గంటలు ఇస్తున్నారు. వీటితోపాటు

పాఠశాలలకు ప్రహరీగోడలు నిర్మించి, నైట్ వాచ్‌మ్యాన్‌లను ఏర్పాటుచేయాల్సి ఉంది. టెక్ట్స్‌బుక్స్ స్కూల్స్ ప్రారంభం కాగానే రావు. ముందు మినిస్టరుగారు, అధికారులు కూడా స్కూలుగేటు దగ్గరకే లారీ వస్తుంది అంటారు కానీ అవి ఎక్కడా ఉండవు. ప్రతి సంవత్సరం కూడా ఈ విధంగానే నమ్మిస్తున్నారు. స్కూల్స్ తెరిచి రెండు నెలలయినా కూడా స్కూలు పుస్తకాలు ఒక విద్యార్థి దగ్గర ఉంటే, ఇంకొకరి దగ్గర వుండవు. ఇంగ్లీషుంటే సైన్స్ ఉండదు, సైన్సు ఉంటే లెక్కలు ఉండవు. టెక్ట్స్‌బుక్స్ లేకపోవడం అనేది పిల్లల మీద సైకలాజికల్‌గా చాలా ప్రభావం చూపిస్తుందని తెలియజేస్తున్నాను. స్కూల్స్ తెరిచేలోపల పుస్తకాలు సప్లయి చేయాలి. పుస్తకాలు ఉచితం చేశారు, స్కాలర్‌షిప్ ఇస్తున్నారు. కాబట్టి ఇది కూడా చేయాలని కోరుతున్నాను . ప్రైమరీ ఎడ్యుకేషన్ మినిస్టరుగారు ఇక్కడే వున్నారు. దయచేసి నోట్ చేసుకుని, ఎట్లాగూ ఫ్రీగా ఇస్తున్నారు కాబట్టి వాటిని సకాలంలో ఇస్తే ప్రభుత్వానికి మంచిపేరు వస్తుంది, మళ్లీ మీరు మంత్రులవుతారనే విషయం మీదృష్టికి తెస్తున్నాను. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రద్దు చేయాలని అనుకుంటున్నారు, దాని స్టేటస్ ఏమిటి? మొత్తం అన్ని రాష్ట్రాలలో మేము పర్యటించాము. ఎక్కడా కూడా ఇది లేరు. ఆంధ్ర రాష్ట్రంలో ఇంటర్మీడియట్‌ను ఇదేవిధంగా కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. దీనివలన మంచి ఫలితాలు వస్తున్నాయి. చివరకు స్కూల్ ఎడ్యుకేషన్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌లో చాలా ప్రభుత్వ కళాశాలలు, చాలా మండలాల్లో లేవు. దీనికి సంబంధించి ప్రైవేటు పాఠశాలలు చాలా డామినేట్ చేస్తున్నామని మీదృష్టికి తెస్తున్నాను. వీటి డామినేషన్ తగ్గించకపోతే, గతంలో పెత్తందారీ వ్యవస్థ ఉన్నమాదిరిగా విద్య క్యాప్చర్ అయ్యే విధంగా ఉందని మనవిచేస్తున్నాను. ప్రైవేటు పాఠశాలలను నియంత్రించాలి. మన టైం టేబుల్, సిలబస్ కూడా వారు అమలుచేయరు. ఇనస్పెక్షన్ అథారిటీని పెంచి వారి కి ముకుతాడు వేయకపోతే మనముందు ప్రమాదం ఉంది. విద్య ఒకేరకంగా ఉండాలి, వ్యాపారం కావద్దని మీద్వారా విద్యామంత్రిగారిని కోరుకుంటూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ఇపుడు బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో అనుకున్నట్లుగా రెండురోజులపాటు విద్యాశాఖ పద్దుపైన చర్చించడానికి అవకాశం కల్పించినందుకు మీకు ముందు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. విద్యాశాఖ విషయంలో మాట్లాడడానికి ముందు ప్రీ ప్రైమరీ, ప్రైమరీ, సెకండరీ, ఇంటర్మీడియట్, హయ్యర్ ఎడ్యుకేషన్ అనే దొంతరలు ఉన్నాయి. నేను రెండు దొంతరల గురించి మాట్లాడుతాను. మిగిలింది మా సభ్యులు మాట్లాడుతారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ప్రీ ప్రైమరీని మన ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం చేశాయి. కొద్ది బడ్జెటు ప్రీప్రైమరీకి రూ.5 వేలు, రూ.10 వేలు, రూ.50 వేలు కేటాయించామని చెప్పడానికి ఉండేది. ఈ బడ్జెటులో ప్రీ ప్రైమరీకి ఒక్క రూపాయి కూడా ఆ హెడ్ క్రింద రాలేదు . టెక్నికల్‌గా ప్రీ ప్రైమరీ గానీ, మన ప్రభుత్వ పాలసీ ప్రీ ప్రైమరీ కాదు . అంగన్‌వాడీ పేరు . అంగన్‌వాడి మహిళా సంక్షేమ శాఖకు పోతుంది . Right to Education Bill లో చాలా స్పష్టంగా "with a view to prepare the children above the age of three years for elementary education to provide early childhood care, education for all until they complete the age of sixteen years." అని గవర్నమెంట్ నిధులు కేటాయించాలనే విషయం గురించి ప్రభుత్వం చాలా బిల్లులు ఆమోదించిన దాని గురించి స్పష్టంగా చెప్పడం జరిగింది. పాలసీ డాక్యుమెంట్లు చూస్తే ఆర్థికమంత్రిగారికి నేను చెప్పేది, అంగన్‌వాడి సెంటర్లను, ప్రీ ప్రైమరీ సెంటర్లుగా పేరుపెట్టి వాటిని ప్రాథమిక పాఠశాలలకు అనుబంధం చేయండి . మీ ఎ.ఇ.ఆర్ మార్చండి. ఇపుడు మన పాఠశాలల్లో 5 శాతం తప్ప ఎడ్మిట్ చేసుకోడానికి లేదు . అది త్రీ ప్లస్‌గా మార్చి, ఆ రకంగా ప్రిప్రైమరీ పిల్లలను స్కూల్స్‌లో చేర్చుకోకపోతే, ఈ రైట్‌టు ఎడ్యుకేషన్‌కు విరుద్ధం అవుతుంది. ఎల్‌కెజి, యుకెజి ప్రైవేటు వారు చెప్పేదానికి తోడ్పడినట్లుగా అవుతుంది కాబట్టి,

మొట్టమొదట ఈ విద్యా పరంగా నిర్ణయాలు తీసుకునేప్పుడు పిల్లల ఎడ్మిషన్ వయస్సును సవరణ చేయాలని కోరుతున్నాను. రెండవది మీరు ఇచ్చిన పాలసీ డాక్యుమెంటులో ముఖ్యమైన విషయం చెప్పారు. దాంట్లో ప్రస్తుతం ఉన్న ప్రాధమిక, ప్రాధమికోన్నత పాఠశాలల్లో అదనపు ఉపాధ్యాయులను, రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని అన్నారు . ఈ సెంట్రల్ గవర్నమెంట్ స్కీములో డిపెప్, ఎస్ఎస్ఏలో విద్యా వాలంటీర్లను నియమించాలనే మాట లేదు . రె గ్యులర్ ఉప్యాయులను నియమించాలని చెప్పారు . సెంట్రల్ గవర్నమెంట్ స్కీములో వున్న పద్ధతిలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలని , అపుడే ఆ స్టేట్మెంట్కు విలువ ఉంటుందనే విషయం తెలియజేస్తున్నాను. 2010 సంవత్సరానికి అందరికీ విద్య అందిస్తామని అన్నారు . దీనికి ఇంకొక విద్యాసంవత్సరం మాత్రమే ఉంది . దీనిని పూర్తి చేయాలంటే ఏమిచేయాలి ? ఇక్కడ టీచర్ల సమస్యలు నేను ప్రస్తావించదలచలేదు . నిర్దిష్టమైన ప్రతిపాదనలు మీముందు చేయాలని అనుకున్నాను . గ్రామీణ ప్రాంతాలకనుగుణంగా ఉండే విధంగా పాఠశాల టైమింగు మార్చాలి. పూర్వం గ్రామీణ ప్రాంతాలలో వేరే విధంగా, అర్బన్ ప్రాంతాలలో వేరే విధంగా ఉండేది. పూర్వం రైతులు, కూలీలు పొలాలకు వెళ్లకముందే పిల్లలు బడికి వెళ్లేవారు, మధ్యాహ్నం కొంత రీసెస్ ఉండేది . మరల సాయంత్రం అయిదు గంటల వరకు పాఠశాల నడిచేది . ఈ రోజు ఉ . 9 గంటల నుండి మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఐపోతే, ప్రైవేటు పాఠశాలల్లో ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభించి సాయంత్రం ఐదున్నర గంటల వరకు చెబుతున్నారు . తల్లిదండ్రులు డబ్బు ఖర్చయినా కూడా వీటికే పంపుతున్నారు . అంటే టైం తేడా ఉండడం వలన ఇట్లా జరుగుతున్నది . కాబట్టి రూరల్ ఏరియాలకు సరిపోయే పద్ధతిలో టైం మార్చాలని ప్రతిపాదన చేస్తున్నాను . ప్రాజెక్టుల తరువాత ప్రయారిటీపైన విద్యకే ఖర్చు చేస్తున్నారు . ఇంకా దీనిపైన ఎక్కువ ఖర్చుచేయాలి . అనేక పాఠశాలలు మూసివేస్తున్నారు . ప్రైమరీ స్కూల్స్లో పిల్లలు 30 మందికి లోపల ఉండే పరిస్థితి పెరుగుతూ వస్తున్నది . దీనిని నివారించడానికి , ప్రభుత్వ పాఠశాలల్లోకి పిల్లలంతా వచ్చేవిధంగా చర్య తీసుకోడానికి, ఏ పాఠశాల మూయకుండా రెండు తరగతులకు మాత్రమే పరిమితం చేసి ఒకరిద్దరు టీచర్లను వేసి పంచాయతీలలో ఉండే పెద్ద స్కూల్స్ను డెవలప్ చేయండి . అక్కడ ఐదు తరగతుల వరకు పెట్టండి . అవి ఫీడర్ స్కూల్స్గా ఉంటాయి . ప్రతి పాఠశాలలోను పిల్లలు ఐదవ తరగతి వరకు చదవడానికి వీలుంటుంది . మా గ్రామ పాఠశాల మూసివేశారని ఎస్సి, ఎస్టి, వారు అనుకోకుండా అవకాశం ఉంటుంది . ఇంకొక మంచి సూచన ఏమిటంటే, ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్స్ పోస్టులు బిఇడి స్కేల్లో ఉన్నవి. ఆ స్కీమును ఆడపిల్లల చదువును దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన ప్రాంతాలలో దానిని ప్రవేశపెట్టారు . ఎల్ఎఫ్ ఎల్ హెడ్మాస్టర్స్ పోస్టు పంచాయతీలకు ట్రాన్స్ఫర్ చేస్తే బిఇడి హెడ్మాస్టరు ఉంటారు . పంచాయతీలోని అన్ని స్కూల్స్ బాల బాలికలకు ఇది ఉపయోగపడుతుంది . దీనికి ఖర్చులేదు . పాఠశాల స్థితి పెరుగుతుంది . ఎల్ ఎఫ్ ఎల్ పంచాయతీ నుండి పెద్ద స్కూల్కు మార్చాలని కోరుతున్నాను.

మ. 12.40

అట్లాగే సిబిఎస్ఇ సిలబస్ గురించి చెప్పాలి. 2 రకాలైన సిలబస్లు ఒకే స్కూల్లో ఏ రాష్ట్రంలో కూడా లేవు. ప్రైవేటు స్కూల్స్లో వుండవచ్చేమో కాని, ప్రభుత్వ పాఠశాలల్లో రెండు రకాలైన సిలబస్లు లేవు. ఒకే స్కూల్లో రెండు రకాలైన సిలబస్లు వుండడం వల్ల అటు పిల్లలకూ ఇబ్బంది అవుతోంది, టీచర్స్కు కూడా ఒక సిలబస్ నుంచి మరొక సిలబస్కు మారడానికి ఇబ్బందిగా వుంటోంది. సిబిఎస్ఇ సిలబస్ చాలా మంచిది అని ప్రభుత్వం నిర్ణయించినట్లయితే అదే సిలబస్ను తెలుగు మీడియంలో కూడా పెట్టండి. లేకపోతే దాంట్లో కొంత, దీంట్లో కొంత కలిపి మిక్స్ చేసి, సంకరం చేసి అయినా పెట్టండి. కాని రెండు సిలబస్లను పెట్టకూడదని కోరుతున్నాను.

అట్లాగే మన ఎస్ఎస్సి వారు ఒక తప్పు చేస్తున్నారు. మనకు వుండేవే 260 వర్కింగ్ డేస్. అందులో రకరకాలైన సెలవులు పోతూ వుంటే, ట్రైనింగ్ పేరుతో 30 నుంచి 50 రోజుల పాటు టీచర్స్‌ను స్కూల్స్‌కు పోకుండా చేస్తున్నారు. వారు ట్రైన్ అయిన టీచర్స్. అవసరమైతే ఎంఆర్పి లకు ట్రైనింగ్ ఇచ్చి స్కూల్స్‌లో కూర్చుని వారికి ట్రైనింగ్ ఇవ్వవచ్చు. మరీ ముఖ్యమైతే సమ్మర్‌లో ఇవ్వండి. అంతే కాని, వర్కింగ్ డేస్‌లో ట్రైనింగ్ పెట్టవద్దని మనవి చేస్తున్నాను.

ఇంకొక ముఖ్య విషయం మంత్రి గారు నోట్ చేసుకోవాలి. మాతృభాషకు మన రాష్ట్రంలో పెద్ద నష్టం జరుగుతోంది. ఇంగ్లీషు మీడియం మీద మోజు పెరుగుతోంది. కనీసం 5వ క్లాసు తరువాతైనా తెలుగు మీడియం పెడతానని అన్నారు, సంతోషం. ప్రక్కనున్న తమిళనాడులో, ప్రైమరీ స్కూల్స్‌లో తమిళం బోధించే ఉపాధ్యాయులు వున్నారు. మన ప్రైమరీ స్కూల్స్‌లో కూడా తెలుగు బోధించే ఉపాధ్యాయులు కావాలి. మీకు డబ్బు సమస్య వస్తుందని అనుకుంటే ఒక ఎస్జిపిటి పోస్టును తెలుగు పండిట్ పోస్ట్‌గా కన్వర్ట్ చేయండి. ఖచ్చితంగా మాతృ భాషలో ప్రైమరీ స్కూల్స్‌లో విద్యా బోధన జరుగుతుంది.

ఎందుకు ఈ విషయం చెప్పాల్సి వస్తోందంటే, ఈ మధ్య ఎవాల్యుయేషన్‌లో చాలా మంది పిల్లలకు మాతృ భాషలో వ్రాయడంలో కాని, చదవడంలో కాని స్టాండర్డ్ లేకుండా పోతోందని విమర్శలు వున్నాయి కాబట్టి ప్రైమరీ స్కూల్స్‌లో ఖచ్చితంగా ఒక ఎస్జిపిటి పోస్టును తెలుగు పండిట్ పోస్టుగా కన్వర్ట్ చేయాలని కోరుతున్నాను.

అట్లాగే అడ్మినిస్ట్రేషన్‌ను టైటన్ చేయాలి, చాలా ఖాళీలు వున్నాయని చెప్పారు. ఖాళీలను భర్తీ చేయడానికి ఎట్లాగూ ఉమ్మడి సర్వీసు రాలేదు. ఎట్లాగైతే అడ్‌హాక్ బేసిస్ మీద ప్రమోషన్లు, బదిలీలు చేసారో, అట్లాగే అడ్‌హాక్ బేసిస్ మీద తక్కినవన్నీ చేయండి. కోర్టు తీర్పు 10 సంవత్సరాలు పట్టవచ్చు, 15 సంవత్సరాలు పట్టవచ్చు, ఎన్నాళ్లకు కోర్టు తీర్పు వస్తుందో మనకు తెలియదు కాబట్టి అడ్‌హాక్ ప్రాతిపదిక మీద ఎంఇఒ, డిఇఒ పోస్టులను భర్తీ చేయాలని కోరుతున్నాను.

అట్లాగే మీరు ఎంఇఒలను ఇచ్చారు. ఒక ఎంఇఒ 50 -100 స్కూల్స్‌ను పర్యవేక్షణ చేయాలి. ఆ విధంగా చేయాలంటే, ఆయనకు ఒక గుమాస్తా కాని, ఆఫీసు సిబ్బంది కాని లేరు. అందువల్ల వారు టీచర్లను వాడుకుంటున్నారు. కాబట్టి మినిమమ్ స్టాఫ్‌ను ఎంఇఒకు ఇవ్వాలనే సూచనను నేను చేస్తున్నాను.

అట్లాగే ఒకటిన్నర సంవత్సరాల నుంచి మన రాష్ట్రంలో బదిలీలు, ప్రమోషన్ల గోల నడుస్తోంది. ప్రమోషన్లకు, బదిలీలకూ మీరు లింకు పెట్టకండి. ప్రమోషన్లు ఎప్పుడు వస్తే అప్పుడు ఇచ్చెయ్యండి. బదిలీలను మే నెలలో కంప్లీట్ చేసెయ్యండి. జూన్ 12 తరువాత స్కూల్స్ యాజిటీజ్‌గా నడిచేటట్లుగా వుండాలి. అప్పుడు బదిలీలు వుండ కూడదు. నెక్స్ట్ అకడమిక్ ఇయర్ నుంచి ఈ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. అట్లాగే మహిళా ఉపాధ్యాయులకు సెంట్రల్‌లో అనేక సౌకర్యాలను ఇచ్చారు. వాటిని మన మహిళా ఉద్యోగులకు కూడా వర్తింపజేయమని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అన్నిటికంటే ముఖ్యమైన విషయం బాల కార్మిక వ్యవస్థ. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఏమి చర్యలు తీసుకున్నారు, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించకుండా విద్య ఎట్లా చెబుతారు ? బిల్లులో కంపల్సరీ ఎడ్యుకేషన్ యాక్ట్ అన్నారు. ఎవరికి కంపల్సరీ ? పిల్లవాడు పోతే చేర్చుకోవాలని అన్నారు. పిల్లవాడు పోకపోతే

ఎవరిని చేర్చుకోవాలి, అందుకు తల్లిదండ్రులను శిక్షిస్తారా ? అటువంటి పిల్లలందరికీ అవసరమైతే హాస్టల్స్‌ను పెట్టండి. ముఖ్యంగా వలస పిల్లలతో ఇబ్బంది వస్తోంది. చాలా మంది టౌన్స్‌కు వలసలు పోతున్నారు. ఎక్కడైతే వలసలు వున్నాయో, అక్కడ రెసిడెన్షియల్ స్కూల్ పెడితే తప్ప బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించబడదు కాబట్టి ఆ విధంగా ఏర్పాటు చేయమని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

అట్లాగే ప్రతి హైస్కూల్‌కూ వాచ్‌మెన్ వుండాలి. వాచ్‌మెన్ లేకుండా హైస్కూల్స్ వున్నందువల్ల చాలా నష్టం జరుగుతోంది. మీరు ఇచ్చిన కంప్యూటర్లు దొంగతనంగా పోతున్నాయి, మంచి రికార్డులు పోతున్నాయి, మంచినీటి కుళాయిలను విరగగొడుతున్నారు. అందువల్ల హైస్కూల్స్‌లో వాచ్‌మెన్‌లు ముఖ్యం కాబట్టి మీరు అడ్‌హాక్‌గా వేస్తారో, రెగ్యులర్‌గా వేస్తారో, కంటింజెంట్‌గా వేస్తారో తెలియదు కాని ఒక వాచ్‌మెన్‌ను, ఒక స్వీపరును ప్రతి హైస్కూలుకూ వేయాలని కోరుతున్నాను. 600 మంది, 700 మంది పిల్లలు వున్న చోట్ల వాచ్‌మెన్, స్వీపర్ లేకపోవడం వల్ల హెడ్‌మాస్టర్ వచ్చి స్కూలును చిమ్ముకునే పరిస్థితి వుంది.

అందువల్ల ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని, ఈ రకమైన చర్యలను తీసుకుంటే బాగుంటుంది. మిడ్‌డే మీల్ గురించి, మిడ్‌డే మీల్స్ రేట్ల గురించి, ఇంకా మిగతా విషయాలను సుబ్రహ్మణ్యం గారు మాట్లాడతారు.

( మిస్టర్ డెప్యూటీ చైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకటకృష్ణారెడ్డి : అధ్యక్షా, ప్రాథమిక విద్య, ఉన్నత విద్యపై జరుగుతున్న చర్చలో పాల్గొనేందుకు నాకు అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ప్రాథమిక విద్య అంధకారంలో పడే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తల్లితండ్రులు ఎట్లా అయితే నిద్ర పోతున్నారో, అట్లానే ప్రభుత్వాధికారులు కూడా మనకేమిటిలే అని పట్టించుకోవడం మానేసారు. ఈ పరిస్థితులలో మంత్రి గారు నడుం బిగించనట్లయితే ప్రాథమిక విద్యను బ్రతికించే పరిస్థితులు ఏ మాత్రమూ కనిపించడం లేదు.

రాష్ట్రంలో ప్రాథమిక విద్యా సంస్థలు మండల ఆధీనంలోనే 62000 వున్నాయి. ప్రాథమికోన్నత పాఠశాలలు 17000 పై చిలుకు వున్నాయి. ఇన్ని సంస్థలు మనకున్నా, మనం వివరాలలోకి పోయినట్లయితే, పేరుకు ప్రాథమిక పాఠశాలలు కాని, దాదాపుగా 60000 పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్ లేవు. మంచినీటి వసతి లేని పాఠశాలలు 24000 వుంటే, వంట గదులు లేని పాఠశాలలు 37000 వున్నాయి. టాయిలెట్స్ లేని పాఠశాలలు 36000 వున్నాయి, విద్యుత్ సరఫరా లేని పాఠశాలలు 30000 వున్నాయి. ఇవి వసతులు లేని స్కూల్స్. ఇటువంటి వసతులు లేని పాఠశాలలకు బిసి, ఎస్‌సి, ఎస్‌టిలు మాత్రమే విద్యార్జనకు వెళుతున్నారు.

అటువంటి వాటిలో కూడా దుస్థితి ఏమిటంటే, ఉదయం 9 గంటలకు స్కూలు అంటే, 9.30కు టీచర్ వస్తారు. అందువల్ల నేను సూచన చేసి వదిలేస్తాను. స్కూల్ టైమింగ్స్‌ను వెనుకటి రోజులలో, అంటే మేము చదువుకునే రోజులలో ఎట్లా వుందో, అదే విధంగా ఉదయం 7.30కు ప్రారంభించి, సాయంత్రం 5 గంటలకు ముగించాలి. మధ్యాహ్న భోజనం ఎట్లాగూ వుంటుంది కాబట్టి పిల్లవాడు అక్కడే వుంటాడు. ఈ విధమైన చర్యలను తీసుకున్నట్లయితే విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టే వీలుంటుంది.

ఈ విధంగా రావాలంటే ముందర టీచర్స్ రెసిడెన్షియల్‌గా they must come and stay at the places where they have to teach. అంతే కాని, తెనాలి నుంచి పల్నాడులో వున్న స్కూలుకో, లేక మాచర్లకు రావడమో, లేక మాచర్లలో వుండి తెనాలికి పోవడమో - it has to be stopped. ఎవరు దీనికి బాధ్యులు? ప్రాథమిక విద్య పోవడానికి కారణం ఏమిటంటే, అకౌంటబిలిటీ లేదు. ప్రాథమిక విద్య పోయినట్లయితే, ఉన్నత పాఠశాలలు కూడా ప్రక్కదారి పడతాయి.

మ. 12.50

హైస్కూల్ వారు ప్రాథమిక విద్యలో ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఏ విధమైన చర్యలు తీసుకోకపోతే, ప్రాథమిక విద్య నుండి ఉన్నత పాఠశాలలకు విద్యార్థులు పోకపోతే, అక్కడి నుండి విద్యార్థులు కాలేజీలకు ఎలా వెళతారు? కాలేజ్ నుండి హైయ్యర్ ఎడ్యుకేషన్‌కు ఎలా వెళతారు? 50,00,000 మంది మనకు ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో ఉన్నప్పుడు, చిట్టచివరకు వచ్చే సరికి 10 లేక 15 వేల మంది మాత్రమే ఉంటున్నారు. అందరికీ విద్య అనే విషయంలో డ్రాప్ అవుట్స్ సంగతి ఏమిటి? బడి బాట, మధ్యాహ్న భోజన పథకం పెట్టాం కదా, అంతా బాగానే జరుగుతోందని మనం అనుకుంటున్నాం. మధ్యాహ్న భోజన పథకం, బడి బాట ప్రాథమిక విద్యను బ్రతికించలేవు. మనము ఎంతసేపూ టీచర్, గవర్నమెంటునే చూస్తున్నాం. మధ్యలో ఉన్న తల్లి తండ్రులను, అసలు నేర్చుకోవలసిన విద్యార్థులను మరచిపోతున్నాం. "మద్యం మత్తులో ఉపాధ్యాయుని వీరంగం" అని ఈ రోజు పేపర్‌లో వచ్చింది. ఇటువంటి విషయాలకు ఎకౌంటబుల్ ఎవరు? అందుకు నా సజెషన్ ఏమిటంటే, ప్రాథమిక విద్యలో తల్లితండ్రులను ఇన్వాల్వ్ చేయండి. టీచర్స్ రెసిడెన్సీగా ఉండాలని ఎందుకు చెబుతున్నానంటే, టీచర్ రెసిడెన్సీ గా ఉన్నప్పుడే, టీచర్లకు తల్లితండ్రులతో సరైన అవగాహన కలిగి వారి పిల్లలు ఎలా చదువుతున్నారో, వారికి కావలసిన అవసరాలేమిటో చెప్పే అవకాశం ఏర్పడుతుంది. ప్రస్తుతం ప్రాథమిక విద్యలో అది లేకుండా పోయింది. ఉపాధ్యాయుడు అడిగిన హక్కులు మనం ఇస్తున్నాం. కాని వారి బాధ్యతలేమిటి అనే విషయానికి అకౌంటబిలిటీ లేదు. టీచర్స్ యూనియన్లు పేరెంట్స్ నుండి ఎంత కమీషన్ వస్తుందో చూస్తూ విద్యావ్యవస్థను చిన్నా భిన్నం చేస్తుంటే, దానికి అధికారులు కూడా తోడై కార్పొరేట్ విద్యలకు దాసోహం అని విద్యను కూనరిల్లేటట్లు చేస్తున్నారు. ఇలాంటి సందర్భంలో నా సూచన ఏమిటంటే, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల నుండి పేరెంట్స్ కమిటీలు వచ్చేలా ఏర్పాటు చేయాలని మీ ద్వారా మంత్రిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

ఎలక్షన్ డ్యూటీలు, ఎన్‌రోల్‌మెంట్ డ్యూటీల వంటి అడిషనల్ డ్యూటీలు స్కూల్ టీచర్లకు వేయడం మానేయండి. అప్పుడు టీచర్లు విద్యార్థులకు చెప్పే చదువు మీద వారి దృష్టిని కేంద్రీకరించే స్వభావం, అవకాశం ఏర్పడుతుంది. గ్రామాల్లో ఉండే విద్యాలయాల్లో కాంపౌండ్ వాల్స్ లేనందు వల్ల పశువులు మల మూత్రాలు విసర్జించడం జరుగుతుంది. కాబట్టి దాన్ని శుభ్రం చేయడానికి, రాత్రులలో స్కూల్స్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలవుతున్నాయి కాబట్టి , గార్డ్ కం స్వీపర్ పోస్టును కనీసం అవుట్ సోర్సింగ్‌లో అయినా భర్తీ చేయాలని మీ ద్వారా మంత్రి గారికి నేను విన్నవిస్తున్నాను. ఫెసిలిటీస్ లేని స్కూల్స్‌లో అన్ని ఫెసిలిటీస్ ఏర్పాటు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. గవర్నమెంట్ కాలేజీలలో, ప్రత్యేకించి వుమెన్స్ కాలేజీలలో అదనపు సెక్షన్లు పెట్టమని కోరితే, అధికారులు కార్పస్ ఫండ్ కట్టమని అంటున్నారు. కార్పస్ ఫండ్ ఎవరు కడతారు? విద్యార్థులు కార్పస్ ఫండ్ ఎందుకు కట్టాలి? విద్యార్థులు తాము చదువుకుంటాం మొర్రో అని వస్తుంటే, కార్పస్ ఫండ్ కట్టమంటే ఎక్కడ నుండి తెచ్చి కడతారు? వుమెన్స్ కాలేజీలకు బిల్డింగ్ లేదు. శాంక్షన్ అయింది కరెక్టే. కాని, హైస్కూల్స్‌లో షిఫ్ట్ సిస్టమ్ పెట్టుకోవచ్చు. చదువుకుంటామని వస్తున్న విద్యార్థులకు మీరు గవర్నమెంట్ కాలేజీల్లో వారిని చేరవద్దని, కార్పొరేట్ విద్యా సంస్థలలో వారిని చేరమని అధికారులు ఇన్‌డైరెక్ట్‌గా ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని మీ

ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. తమరి ద్వారా మంత్రిగారికి మధ్యాహ్న భోజన పథకం గురించి ఒక చిన్న సూచన చేస్తున్నాను. తమిళనాడులో 1983 నుండి మధ్యాహ్న భోజన పథకం విజయవంతంగా నడుస్తోంది. మనం మన రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఎందుకు విజయవంతం చేయలేకపోతున్నాం? ఎందుకు మనం ఈ పథకం అమల్లో విఫలమయ్యామనే కారణాలను తెలుసుకునేందుకు, మంత్రిగారు కొంతమంది ఎమ్.ఎల్.ఏలు, ఆఫీసర్లతో తమిళనాడు టూర్ ప్రోగ్రాం పెట్టినట్లయితే, కొంతవరకూ మన రాష్ట్రానికి మంచి జరుగుతుందనే విషయాన్ని కూడా మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను. ప్రాథమిక విద్య కనుక కూనారిల్లితే, టీచర్లను నేను సూటిగా అడుగుతున్నాను -- ఈ టీచర్స్ అసలు ఎక్కడ ఉంటారు? వాళ్ల భవిష్యత్తు ఏమిటి? 70,000లకు పైగా టీచర్లు ఉన్నారు. వారు ప్రాథమిక విద్యను అంధకారమయం చేస్తున్నారు. ప్రాథమిక విద్యను మనం బలోపేతం చేయకపోయినట్లయితే, భవిష్యత్తులో ప్రాథమిక విద్య పోయి, కార్పొరేట్ స్కూల్స్ ఎలా వచ్చాయో, ప్రాథమిక విద్య కూడా అలాగే తయారవుతుంది. . అందుకు గాను ముందుగా, ప్రాథమిక పాఠశాలల టైమింగ్స్ మార్చండి. ఉపాధ్యాయ సంఘాలు దీనికి ఆందోళన చేస్తాయనే మీమాంసకు పోకుండా ఉదయం 7.30 నుండి సా. 5.00 గంటల వరకూ స్కూల్స్ పెట్టండి. మధ్యాహ్న భోజనాన్ని విధిగా, క్రమం తప్పకుండా అన్ని విషయాలలో శ్రద్ధ తీసుకొని, స్కూల్స్‌కు కావలసిన ఫెసిలిటీస్‌ను ఏర్పాటు చేయండి. ప్రాథమిక విద్యకు ప్రాధాన్యత ఇచ్చి, ఫెసిలిటీస్ కలుగచేసి ఉపాధ్యాయులను బాధ్యులను చేసినప్పుడే ప్రాథమిక విద్య తద్వారా ఉన్నత విద్య, కాలేజి విద్య, టెక్నికల్ ఎడ్యుకేషన్ బాగుపడుతుందని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, ప్రాథమిక మరియు మాధ్యమిక విద్యపై మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. ప్రప్రథమంగా ప్రీ ప్రైమరీ విద్య గురించి ప్రస్తావించడానికి అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ప్రీ ప్రైమరీ విద్య మన రాష్ట్రంలో అమలు జరగడం లేదు. ప్రీ ప్రైమరీ విద్యలో పెద్ద కుట్ర జరుగుతోంది. ప్రైవేట్ కళాశాలల్లో, ప్రీ ప్రైమరీ క్లాసులను నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం యొక్క అనుమతి ఉందా, లేదా అనే విషయాన్ని స్పష్టపరచవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అనుమతి లేకుండా విద్యా సంస్థలన్నీ కూడా మన రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ క్లాసులు నిర్వహిస్తున్నాయి. అంటే ఐదు సంవత్సరాల వరకూ విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలకు రావద్దని రాజ్యాంగంలో పొందు పరచినప్పటికి కూడా, రాష్ట్రంలో వేలాది పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ క్లాసులు నిర్వహింపబడుతున్నాయి. ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో నాలుగు సంవత్సరాల కోర్సు నిర్వహింపబడుతోంది. అంటే ఒక సంవత్సరం – ఆరు మాసాలు ఉన్నటువంటి బాలబాలికలను ప్రీ ప్రైమరీ పాఠశాలల్లో చేర్పించి, దానిలో మొదటి సంవత్సరం – ప్లే స్కూల్ అని, రెండవ సంవత్సరం– నర్సరీ అని, మూడవ సంవత్సరం–ఎల్‌కేజి అని, నాల్గవ సంవత్సరం – యుకేజి అని కోర్సు నిర్వహింపబడుతుంది. ప్రైవేటు పాఠశాలలు ఒక్కొక్క సంవత్సరం, ఒక్కొక్క బాల బాలిక వద్ద నుండి సుమారు రూ. 65,000 వసూలు చేస్తున్నాయి. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం గమనించిందా లేదా అని నేను అడుగుతున్నాను. మన రాష్ట్రంలో ఆ విధమైన పాఠశాలలు నిర్వహిస్తుంటే, మన రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ పాఠశాలలు నిర్వహించబడవని, కేవలం ఆరు సంవత్సరాల వయస్సు ఉన్న వారిని మాత్రమే మా పాఠశాలల్లో చేర్పించుకుంటాం అని చెపుతున్నారు. అంటే ప్రభుత్వమే ప్రైవేటు సంస్థలను ఒక రకంగా ప్రోత్సహిస్తుందనే విషయాన్ని కూడా గమనించమని నేను మనవి చేస్తు న్నాను. ఒకటిన్నర సంవత్సరాల వయస్సు నుండే ప్రైవేటు సంస్థలల్లో అలవాటు పడిన పిల్లలు, ఐదు సంవత్సరాల తర్వాత గవర్నమెంట్ పాఠశాలల్లో చేరతారా అనే విషయాన్ని గమనించవలసిందిగా మనవి చేస్తున్నాను. అంటే ప్రైవేటు విద్యాసంస్థలు ఎక్కువయి, రాను రాను ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో ఒక్క విద్యార్థి కూడా చేరడు. స్టాటిస్టిక్స్ గమనించినట్లయితే, ఇప్పటికే పౌరులెవ్వరూ కూడా ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడం లేదు.

చదువురాని పౌరులు మాత్రమే, వారి పిల్లలను మన పాఠశాలల్లో చేర్పిస్తున్నారు. కాబట్టి రాబోయే రోజుల్లో మనం వెచ్చిస్తున్న నిధులు ఏవయితే ఉన్నాయో అవన్నీ కూడా దుర్వినియోగం అయ్యే పరిస్థితి వస్తుంది. ఈవేళ కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా కలిపినట్లయితే, పాఠశాల విద్యపై సుమారు పది వేల కోట్ల రూ.లు ఖర్చు పెడుతున్నాము. అంత ఖర్చు పెడుతున్నప్పటికీ కూడా మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోలేకపోతున్నాము. మీరు ఇచ్చిన నివేదికను కనుక గమనించినట్లయితే, రాజీవ్ విద్యా మిషన్ మంత్రిగారు కాని, మాధ్యమిక విద్యాశాఖ మంత్రిగారు కాని అక్షరాస్యతను పెంచే ప్రక్రియ ఏ విధంగా జరుపుతున్నారో ఎవరూ కూడా అందులో ప్రస్తావించలేదు. ఈవేళ మనమందరం సిగ్గుపడవలసిన అంశం ఒకటి ఉంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 62 సంవత్సరాలైనా, అక్షరాస్యత రేటు కనీసం 64 శాతం కూ డా పెరగలేదు. కాని మనతోపాటు స్వాతంత్ర్యం పొందిన దేశాలు --మలేషియా తీసుకున్నా, సింగపూర్ తీసుకున్నా, శ్రీలంక తీసుకున్నా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ తీసుకున్నా -- ఇటువంటి దేశాల్లో అక్షరాస్యత రేటు 90 శాతం ఉంది. మన దేశంలో మాత్రం అక్షరాస్యత రేటు పెరగడం లేదు. మన దేశం ఒకప్పుడు రామరాజ్యం పేరుగాంచిన దేశం. మన ప్రక్కన ఉన్న శ్రీలంక రావణ రాజ్యం. రావణ రాజ్యంలో అక్షరాస్యత 98 శాతం ఎలా ఉంటుంది, రామరాజ్యంలో 60 శాతం ఎందుకు దాటదు? కాబట్టి ఈ విషయంపై కూడా బాగా ఆలోచన చేసి, సముచితమైన నిర్ణయం తీసుకోవలసిందిగా ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ. 1.00

అధ్యక్షా, ప్రత్యేకంగా నా నియోజకవర్గంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మాత్రమే చాలా దయ నీయ పరిస్థితి ఉంది. షుమారు 44 శాతానికి మించి అక్షరాస్యతా శాతం లేదు. మహబూబ్‌నగర్‌లో గొట్టు మండ లంలో కేవలం 14 శాతం మాత్రమే ఉంది . కాబట్టి ఇంకా ఎన్ని సంవత్సరాలయితే సెంట్ పర్సంట్ లిటరసీ రేట్ ఉంటుంది. చాలా సంవత్సరాల నుండి చెబుతూ వచ్చాము. సెంట్ పర్సంట్ లిటరసీ రేట్ రావడానికి ఎన్నో కార్యక్ర మాలు నిర్వహిస్తూ వచ్చాము. బడిబాటకి సంబంధించి చాలా కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ టోటల్ ఎన్‌రోల్ మెంట్ జరగడం లేదు. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా వచ్చిన గణాంక లెక్కలు తెలుపుతున్నాను. గత 6 సంవత్స రాల నుండి చూస్తే, ప్రైవేట్ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మధ్యాహ్న భోజన పథకం లేదు, ఫ్రీ టెక్స్ట్ బుక్స్ లేవు, తరగతి గదుల నిర్వహణ లేదు. ఉపాధ్యాయుల నియామకం లేదు. పీపుల్ ఎన్‌రోల్‌మెంట్ 40 శాతానికి చేరింది. మన ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్‌రోల్‌మెంట్ 60 శాతానికి తగ్గింది. 2001 సంవత్సరానికి 90 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఎన్‌రోల్‌మెంట్ ఉంటే, ఈ రోజు ఎన్‌రోల్‌మెంట్ 60 శాతానికి పడిపోయే పరిస్థితికి వచ్చింది. రాజీవ్ విద్యా మిషన్ ద్వారా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నాము. అటువంటి కార్య క్రమాల్లో మూడు కాంపొనెంట్స్ ఇస్తున్నాము. 1. టీచర్ ట్రైనింగ్ మీద ఖర్చు పెడుతున్నాము. 2. తరగతి గదుల నిర్వహణ 3. టీచర్స్ రిక్రూట్‌మెంట్ చేస్తున్నాము. రాజీవ్ విద్యా మిషన్ వెచ్చిస్తున్న నిధుల వల్ల మనం గమ నించింది ఏమంటే, విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ పడిపోవడం గమనిస్తున్నాము. పెరిగినట్లు ఉదంతాలు లేదు. మధ్యాహ్న భోజన పథకం పెట్టాము. అక్కడ ఎన్‌రోల్‌మెంట్ పెరిగే పరిస్థితి లేకుండా ఉంది. నిధులు దుర్విని యోగం అవుతున్న దానికి సాక్షి ఇదేఅనే విషయాన్ని, వీరు ప్రకటించిన స్టాటిస్టిక్స్ వివరిస్తే 2004-05 సంవత్స రంలో గవర్నమెంట్ స్కూల్స్‌లో 76.65 శాతం, ప్రైవేట్ స్కూల్స్‌లో 23.35 శాతం, 2005-6లో 72.48 శాతం, 27.52 శాతం, 2006-07లో 70.1 శాతం, 29.9 శాతం, 2008-09లో 65 శాతం, 35 శాతంగా మారింది. ఇదే ఒరవడి ఉంటే రాను రాను విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో చేరే అవకాశం ఉంది. ఈ రోజు మన పాఠశాలల్లో పాఠశాల విద్య, మాధ్యమిక పాఠశాలల్లో చాలా గణనీయమైన మార్పు తెచ్చాము. చాలా సంతోషం. సభూతో, నభ విష్యతిఅనే విధంగా టీచర్ సమస్యలు పరిష్కరించాము. అంతేకాకుండా, టీచర్ పోస్టులు ఊహించని రీతిగా

మంజూరు చేశారు. నాకు 35 సంవత్సరాల సర్వీస్ ఉంది. ఈ సంవత్సరం మంజూరయిన పోస్టులు ఏ సంవత్స రమూ మంజూరు కాలేదు. ఇన్ని పోస్టులు మంజూరు చేసిన ఘనత మన రాష్ట్ర ప్రభుత్వానిదే. అయినప్పటికీ టీచర్ పోస్టుల సమస్యలు పరిష్కారమవుతున్నాయి. నిధులు మంజూరు అవుతున్నాయి. కానీ ప్రమాణాలు అడుగంటు తున్నాయి. నేను తమ ద్వారా అధికారులను కోరేదేమంటే, టీచర్లను జవాబుదారీ చేసేట్లుగా సరైన పరిపాలన జరిగే టట్లుగా చర్యలు తీసుకోవాలి. టీచర్ పోస్టులు మంజూరు అయ్యాయి. టీచర్లను భర్తీ చేశాము. కానీ అధికారుల పోస్టులు గణనీయంగా ఖాళీలున్నాయి. జిల్లా విద్యాశాఖాధికారుల పోస్టులు 33 ఉంటే, కేవలం 15 మంది పని చేస్తున్నారు. 18 ఖాళీలు ఉన్నాయి. పర్యవేక్షణా అధికారుల పోస్టులు 101 ఉంటే, 55 మంది పని చేస్తున్నారు, 66 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎంఇఓ., పోస్టులు 1147 ఉంటే 467 మంది పని చేస్తున్నారు, 680 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్ని ఖాళీలు పెట్టుకుంటే పర్యవేక్షణ, మానిటరింగ్ అనేది ఏ విధంగా జరుగుతుంది? కాబట్టి పోస్టులు భర్తీ చేయవలసిన అవసరం ఉంది. అదేకాకుండా, ఇంటర్‌మీడియట్ విద్య గురించి కూడా ప్రస్తావించాలి. అందులో గణనీయమైన ఖాళీలున్నాయి. లెక్చరర్ల పోస్టులు ఎన్నో ఖాళీలు ఉన్నాయి. ఈ విధంగా ఉండడం వల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ఎవరూ చేరే అవకాశం లేదు. నాలుగు లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో చదువుకుంటున్నారు. మన ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం లేదు. ఆ అవకాశం లేదు. మంచి ప్రమాణాలు రావాలంటే, ఇలా ఉంటే ఎలా రావడానికి అవకాశం ఉంటుంది. ఇదంతా పరిశీలించాలని కోరు తున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డిః ఈ రోజు ప్రాథమిక, మాధ్యమిక విద్య, ఇంటర్మీడియట్ విద్య మీద షార్ట్ డిస్‌క షన్‌కి అనుమతించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్యఅని రాజీవ్ విద్యా మిషన్ ఆధ్వర్యంలో ప్రాథమిక విద్యాను, సెకండరీ విద్యను సెపరేట్ చేశారు. ఈ ఇద్దరు మంత్రులు సయోధ్యతో, సహకారంతో పని చేసే డైరెక్షన్స్ సమాంతరంగా ఇవ్వకుండా ఉపాధ్యాయులకు గందరగోళం కలిగిస్తూ ఇటు నుండి అటు నుండి ఉత్తర్వు ఇస్తే, ఆ ఉపాధ్యాయుడు ఏ విధంగా పని చేయాలో అర్థం కాని పరిస్థితి ఉంది. సమాంతరమైన ఉత్తర్వు లేకుండా, సయోధ్యతో ఒకే ఉత్తర్వు వచ్చేటట్లు ఆలోచన చేయాలని కోరుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం చాలా పోస్టులు ఇచ్చి ప్రమోషన్స్ ఇచ్చారు. చాలా సంతోషం. కృతజ్ఞతలు. కానీ, అందులోనే ఇమిడి ఉంది అసలు రహస్యం. ప్రాథమిక పాఠశాలల్లో 30 మంది పిల్లల లోపు ఉన్న పాఠశాలలన్నింటికి ఒక పోస్టును రద్దు చేసి అప్‌గ్రేడ్ చేసిన పరిస్థితి ఉంది. ఆ విషయం ఆలోచన చేయాలని కోరుతున్నాను. 20,000 పోస్టులు రాష్ట్రంలో రద్దు అయ్యాయి. అందువల్ల ఈనాడు సింగిల్ టీచర్ వ్యవస్థ కొనసాగుతోంది. ప్రాథమిక విద్య పునాది అక్కడ గట్టిగా ఉండాలి. అక్కడ స్ట్రాంగ్‌గా ఉంటే పైకి బాగా వస్తారు. ఒక టీచర్‌తో 5 తరగతులతో పాఠ్యబోధన జరిగే అంశాన్ని దయచేసి అర్థం చేసుకోవాలి. ఒకే టీచర్‌అని గతంలో చెప్పేవారు. పెద్ద బాలశిక్ష ఉండేది. ఒకటే పుస్తకం, అన్ని రకాలుగా చెప్పేవారని అనేవారు. ఈనాడు ఆ పరిస్థితి లేదు. రకరకాల సబ్జక్ట్స్ వచ్చిన నేపథ్యంలో ఒకే ఉపా ధ్యాయుడు 5 తరగతులకు 10 మంది పిల్లలున్నా మొత్తం బోధన చేయడం చాలా కష్టంతో కూడుకున్న పరిస్థితి. నేను కోరుకునేది, సింగిల్ టీచర్ వ్యవస్థ కొనసాగించవద్దు. ప్రతీ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు రెగ్యులర్‌గా ఉండేటట్లు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను. బడి బాట మంచి కార్యక్రమం. గతంలో చాలా సార్లు నిర్వ హించారు. ఉపాధ్యాయ సంఘాలు, ఉపాధ్యాయులు దీనికి ఇతోధికంగా సహాయం అందించారు. ఏదో పాఠశాల ప్రారంభించేటప్పుడు నాలుగైదు రోజులు పండగలాగా కాకుండా నిరంతరం కొనసాగేటట్లు చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ పాఠశాలలను రక్షించుకోవడానికి, ప్రభుత్వ పాఠశాలలో డ్రాపౌట్స్ అరికట్టడానికి, విద్యా ర్థుల సంఖ్య పెంచడానికి అవకాశం ఉంటుంది. ఈ బడి బాట కార్యక్రమం కంటిన్యూ చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఇక ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఆవశ్యకత తప్పకుండా ప్రభుత్వ పాఠశాలకి కూడా ఉంది. అందుకే

నిన్ననే నేను క్వశ్చన్ వేసాను. అంగన్‌వాడీ సెంటర్స్‌అని ప్రతీ గ్రామంలో ఉన్నాయి. మూడు నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం ఇస్తూ, వారి ఆరోగ్యం పరీక్ష చేస్తూ ఆ పిల్లలకు ఆడుతూ, పాడుతూ చదువు చెప్పే కార్యక్రమం ఉంది కాబట్టి మన ప్రభుత్వం మీద అనవసంగా ఖర్చు కాకుండా ఆ ప్రాధమిక పాఠశాలలోనే ఈ అంగన్‌వాడీ సెంటర్స్ కొనసాగించేటట్లు ప్రభుత్వం ఆలోచన చేయాలని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

మ. 1.10

అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇటీవలనే రాష్ట్రంలో పనిచేస్తున్న దాదాపు 1030 మంది వృత్తి విద్యాబోధకుల సర్వీసులను రెగ్యులర్ చేశారు. గత 26 సంవత్సరాలుగా చేయనటువంటి పనిని ఇప్పుడు చేశారు కాబట్టి చాలా సంతోషం. కేవలం 1030 మందిని రెగ్యులర్ చేయడమే కాకుండా రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి హైస్కూలులోను, ప్రతి సక్సెస్ పాఠశాలలోను వృత్తి విద్యను నేర్పే అవకాశం కలుగచేసే విధంగా, వృత్తి విద్యను ప్రోత్సహించే విధంగా ఉండాలని కోరుకుంటున్నాను. పాఠ్యపుస్తకాలలో సిలబస్ మార్పు కోసమని చెప్పి అనేక పర్యాయాలు సమావేశాలు జరిగాయి కాని సిలబస్‌ను మార్పు చేసేటప్పుడు ప్రొఫెసర్స్ ఎక్కడో లాడ్జిలో కూర్చొని రాసే పద్దతి కాకుండా అనభవం కలిగిన ఉపాధ్యాయుల ద్వారా సిలబస్‌ను మార్పించే ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఇంతకు ముందే గౌరవ సభ్యులు మోహన్‌రెడ్డి గారు చెప్పినట్లు పాఠ్య పుస్తకాలను స్కూలు పాయింట్‌కు స్కూలు పునః ప్రారంభించే లోపునే చేరేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నిన్ననే పార్లమెంట్‌లో ఆమోదం పొందిన విద్యా బిల్లు ప్రకారం నైబర్ స్కూల్ అనే దానిని ఖచ్చితంగా అమలు పరచాలని ఒక ప్రతిపాదన వచ్చింది. నైబర్ స్కూల్ అనేది కామన్ స్కూల్ విధానం వచ్చినప్పుడు మాత్రమే వచ్చే అవకాశం ఉంది కాబట్టి ప్రభుత్వం ఆ వైపు కూడా ఆలోచించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. గత సమావేశాల్లో కూడా వివిధ రిపోర్టుల మీద చర్చ జరిపాము కాని మనం యాక్షన్ టేకల్ రిపోర్టును ప్రభుత్వం నుండి ఏమైనా ఇవ్వగలమా అని ఈ సందర్భంగా అడుగుచున్నాను. ప్రాథమిక విద్య మీద, మాధ్యమిక విద్య మీద కౌన్సిల్ ప్రారంభం అయినప్పటి నుండి ఇప్పటివరకు దాదాపు 5 సార్లు చర్చ జరిగినా కాని వాటి మీద ఎలాంటి యాక్షన్ తీసుకోలేదని మనవి చేస్తున్నాను. మాకు ఇచ్చిన రిపోర్టులో ప్రభుత్వం తీసుకుంటున్న కార్యక్రమాల గురించి వివరించడం మాత్రమే జరిగిందని తెలియచేస్తున్నాను. పాఠ్యపుస్తకాల సిలబస్ మార్పుల విషయంలో కాని, సక్సెస్ పాఠశాలలను ప్రవేశపెట్టేటప్పుడు కానీ కనీసం ఇక్కడున్న ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలతో చర్చించని సందర్భాన్ని కూడా ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. పర్యవేక్షణ విషయానికి వస్తే, గౌరవ సభ్యులు కృష్ణారెడ్డి గారు చెప్పినట్లు ఉపాధ్యాయులు గ్రామాలలోనే నివసించాలి. ఇది చాలా మంచి పరిణామమే కాని గ్రామాలలో ఇప్పుడున్నటువంటి పరిస్థితుల గురించి కూడా మనం ఒకసారి ఆలోచించాలి. వృత్తి నిబద్దత, నైతికత అనేవి ప్రధాన అంశాలుగా ఉన్నప్పుడు మాత్రమే ఇది జరుగుతుంది కాబట్టి ఉపాధ్యాయుల నియామకంలోనే మార్పు రావలసిన అవసరం ఉంది. ఉపాధ్యాయ వృత్తి మీద ఎవరికైతే నిబద్దత, గౌరవం ఉంటుందో వాళ్లను మాత్రమే నియామకం చేసేటట్లు రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌ను తీసుకువెళ్లాలని ఈ సందర్భంగా తమ ద్వారా మంత్రి గారిని కోరుచున్నాను.

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు) : అధ్యక్షా, ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య మీద జరిగే చర్చలో పాల్గొనేందుకు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇంతకు ముందు మాట్లాడినటువంటి పెద్దలు చెప్పినట్లు పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జరుగుతున్నటువంటి పరిస్థితులను చూస్తే, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ప్రభుత్వ కళాశాలల్లో, ఏయిడెడ్ కళాశాలల్లో చేరుతున్న విద్యార్థినీ, విద్యార్థుల సంఖ్య నానాటికి తగ్గిపోతున్న మాట వాస్తవం.

(శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి గారిచే అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : సుబ్బారెడ్డి గారూ, మధ్యలో మాట్లాడితే ఎలా? మీకు ఛైర్ అక్కరలేదు. సభ అక్కరలేదు. సభ నియమాలు అక్కరలేదు. మంత్రిగారూ, మీరు కూర్చొని మాట్లాడుకోండి. సరిపోతుంది. దయచేసి కూర్చోండి.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, గతంలో మంచి కాలేజీలలో ఎం.పి.సీ., బై.పీ.సీ గ్రూపులలో సీట్ల కోసం చాలామంది ప్రయత్నం చేయడం జరిగేది. కాని నేడు చాలా ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో ఇంటర్మీడియట్ చదువు కోసం విద్యార్థినీ, విద్యార్థులు లేక చాలా కాలేజీలలో సెక్షన్ల సంఖ్యను తగ్గిస్తున్న మాట వాస్తవం. ఇప్పుడు జరుగుతున్నటువంటి ప్రాథమిక, మాధ్యమిక విద్యకు సంబంధించి పరిస్థితి చూస్తుంటే, ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా కనీసం ఐదారు ప్రైయివేటు స్కూల్సుకు సంబంధించిన బస్సులో, వ్యానులో వచ్చి పిల్లలను తీసుకువెళ్లి మరల సాయంత్రం తిరిగి తీసుకువచ్చే పరిస్థితిని చూస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో దళిత వర్గాల, వెనుకబడిన వర్గాల, మైనారిటీ వర్గాలకు చెందిన అత్యంత పేద కుటుంబాల వారి పిల్లలు చదువుకుంటున్నారని మనందరం అనుకొంటున్నాం. కాని, ఆ కుటుంబాల వారు కూడా ఏ మాత్రం అవకాశం ఉన్నా ప్రయివేట్ పాఠశాలలకు తమ పిల్లలను పంపిస్తున్నటువంటి పరిస్థితి ఉంది. గుర్తింపు లేనటువంటి ప్రయివేట్ స్కూల్స్ అనేకం నడుస్తున్నాయి. ఆ స్కూల్సుకు సరైన భవనాలు ఉండవు. చాలా మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు 10 వ తరగతి పాసైన వారో, ఇంటర్మీడియట్ తప్పిన వారో, పాసైనవారో ఆ పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి పరిస్థితిని చూస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల పట్ల, ప్రభుత్వ విద్యా విధానం పట్ల ప్రజలలో నమ్మకం పోయిందనే మాట వాస్తవమని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ప్రజలలో ఆ రకమైన విశ్వాసం కలగడానికి కారణం, గ్రామాలలో పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎవరో గ్రామీణులకు తెలిసే పరిస్థితి లేదు. ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎక్కడెక్కడి నుండో వస్తున్నారు, పోతున్నారు. వారి మీద గ్రామస్తులకు, తల్లిదండ్రులకు ఏ విధమైన ఇంపాక్ట్ ఉండే పరిస్థితి లేదు. ఇదే విధమైన పరిస్థితులు కొనసాగితే, ఇంటర్మీడిట్ విద్య టోటల్‌గా రెసిడెన్షియల్ కాలేజీల వ్యవస్థకు వెళ్లిన విధంగానే, ప్రాథమిక విద్య, మాధ్యమిక విద్య కూడా పూర్తిగా కార్పోరేట్ ఇన్‌స్టిట్యూషన్స్ గ్రిప్‌లోకి వెళ్లుతుందనే విషయం వాస్తవం. ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి, ప్రభుత్వం చేసే అనేక అభివృద్ధి కార్యక్రమాలతోపాటు విద్యాలయాలను బలోపేతం చేయడానికి అవసరమైన పాఠశాలల రూములను నిర్మించడానికి, త్రాగునీటి సౌకర్యం కల్పించడానికి, కాంపౌండ్ వాల్స్‌ను నిర్మాణం చేయడానికి, ఆడపిల్లలకు కావాల్సిన టాయిలెట్ల సౌకర్యం కల్పించడానికి కావలసిన నిధులను ప్రభుత్వం నేరుగా ఇవ్వడం కాని, నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి కాని, ఎం.పీ ఫండ్స్ నుండి కాని మంజూరు చేస్తూ విద్యకు సంబంధించిన వాటి మీద ఎక్కువ ఖర్చు పెడితే మంచిదని ఈ సందర్భంగా కోరుచున్నాను. అదే విధంగా, ప్రతి జిల్లాలో ఉన్న మారుమూల ప్రాంతాలకు ఎవరూ ఉద్యోగాలకు వెళ్లనటువంటి పరిస్థితి ఉంది. వెనుకబడినటువంటి ప్రాంతం వెనుకబడినట్లుగానే ఉంటున్న పరిస్థితుల్లో ఆ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేయడానికి ముందుకు వచ్చే వారికి ఏదైనా స్పెషల్ ప్రివిలేజెస్ ఇస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం. అదే విధంగా, నేను, డెప్యూటీ ఛైర్మన్ గారు చదువుకున్నటువంటి తాడికొండ ఎయిడెడ్ స్కూల్‌లో గత ఐదారు సంవత్సరాల నుండి ఏర్పడిన ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసే పద్దతి చాలా కాలం నుండి ఆగిపోయింది. చాలా ప్రాంతాలలో ఎయిడెడ్ స్కూల్ అనేది ఒక్కటే ఉంటుంది. గత నాలుగైదు సంవత్సరాల నుండి

ముగ్గురు, నలుగురు టీచర్ల పోస్టులు ఖాళీగా ఉంటే అక్కడ చదువుకునే 500 మంది, 600 మంది విద్యార్థులకు కావలసిన విద్యను ఏ విధంగా అందిస్తారని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాను. ఎయిడెడ్ పాఠశాలలకు సంబంధించిన రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో ఎయిడెడ్ ఇన్‌స్టిట్యూషన్స్ వాళ్లు ఎవరైనా తమకు అనుకూలంగా ఉండే వ్యక్తులను నియమించుకోవడానికి నిర్ణయాలు తీసుకుంటారని అనుమానం ప్రభుత్వానికి ఉంటే డీఎస్సీ ద్వారా ఎంపిక చేసే ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులను ఎయిడెడ్ స్కూల్సుకు కూడా ఇచ్చే కార్యక్రమాన్ని అమలులోకి తీసుకురావలని కోరుతున్నాను. లేకపోతే విద్యా వాలంటీర్లను అయినా ఎయిడెడ్ పాఠశాలల్లో నియమించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుచున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాదరావు : అధ్యక్షా, తాడికొండ ఎయిడెడ్ స్కూలులో మీరు, రాయపాటి శ్రీనివాస్ గారు చదువుకున్నారు. నేను కూడా ఆ నియోజక వర్గం నుండి ఎన్నికో బడిన వ్యక్తిని కాబట్టి తప్పకుండా గౌరవ సభ్యులు అడిగిన విషయాన్ని పరిశీలిస్తానని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.

(నవ్వులు)

శ్రీ పి. సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో 9 వేల ఖాళీలున్నాయి.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, తమ ద్వారా మంత్రి గారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఇది రాష్ట్ర వ్యాప్త సబ్జెక్ట్ అని కూడా సుబ్బారెడ్డి గారికి తెలియచేస్తున్నాను. డెప్యూటీ ఛైర్మన్ గారు, నేను కూడా తాడికొండ స్కూలులో చదువుకున్నాం కాబట్టి తాడికొండ స్కూల్ గురించి సభలో ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. రాష్ట్రంలో ఉన్న ఎయిడెడ్ స్కూల్సుకు సంబంధించిన సబ్జెక్ట్ అయినందున చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్య కాబట్టి మంత్రి గారు కూడా ఆ జిల్లాకు సంబంధించిన వ్యక్తి కాబట్టి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ముఖ్యమంత్రి గారితో చర్చించి పాజిటివ్ నిర్ణయాన్ని తీసుకోవలసిందిగా మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

మ. 1.20

అధ్యక్షా, స్కూళ్లలో ఫీజు విధానం చాలా ఆందోళనకరంగా ఉన్నది. మామూలు మధ్యతరగతి కుటుంబాలు భరించలేని విధంగా ఉన్నాయి. గుంటూరులో 7,8వ తరగతులకు రూ. 25వేల నుండి 35వేలు ఫీజు వసూలు చేస్తున్నారు. ఇది చాలా దారుణమైన విషయం. దీనిని రెగ్యులరైజ్ చెయ్యడానికి ముఖ్యమంత్రిగారి నాయకత్వంలోని కమిటీ ఈ విషయమై ఆలోచన చేస్తున్నది. హైదరాబాద్ వంటి నగరాలలో మిగతా ఏరియాల్లో సరైన రీతిలో ఫీజు విధానాన్ని అమలు చేసేటట్లుగా చూడాలని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. IIIT స్థాపించడంలో ఉన్నటువంటి లక్ష్యం మనకు తెలిసినదే. అయితే, కొంతమంది విద్యాశాఖకు సంబంధించిన అధికారులు, ప్రధానోపాధ్యాయులు ముఖ్యమంత్రిగారి ఆశయాలకు తూట్లు పొడిచేట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలో చదివినవారిని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిగా పంపించడం వంటి చర్యలను చేసే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

నేను జిల్లాపరిషత్ చైర్మెన్‌గా వున్నప్పుడు డి.యస్.సి. చైర్మెన్‌గా ఇంటర్వ్యూ చెసినపుడు ప్రాథమిక విద్యావిధానంలో పోస్టు గ్రాడ్యుయేషన్ చదివి, బిఇడి చేసినటువంటి వారికంటే ఇంటర్ చదివి టి.టి.సి చేసినవారు

చాలామంది ఇంటర్వ్యూలకు వచ్చేవారిని చూసినప్పుడు నాకు చాలా మంచి అభిప్రాయం కలిగింది. కాబట్టి అటువంటి వారిని ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు ఎంప్లాయ్ చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

వొకేషనల్ ట్రైనింగ్, మోరల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి, హెల్త్ గ్రౌండ్స్‌ని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ప్రస్తుతం చాలా చిన్న వయసులో - 12,13,14 ఏళ్ల వయసులోనే చాలామందిపిల్లలకి డయాబిటీస్ లాంటి వ్యాధి వస్తోంది. ఇటువంటి పరిస్థితులలో యోగా వంటి క్లాసులను స్కూళ్లలో చెప్పిస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీమతి మజ్జి శారద (నామినేటెడ్) : ధన్యవాదాలు అధ్యక్షా, ముందుగా అందరికీ రాఖీ శుభాకాంక్షలు తెలియచేసుకుంటున్నాను. అందరికీ విద్యనందించడం ప్రభుత్వ బాధ్యత. ఈ రోజునే ఎడ్యుకేషన్ పాలసీ కేంద్రప్రభుత్వం ప్రకటించి అందరికీ విద్యనందించాలని నిర్ణయించారు. చాలా సంతోషకరమైన విషయం. అందరికీ విచారకరమైన విషయం ఏమిటంటే ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో మాత్రం విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. దానికి కారణమేమిటని బడిబాట కార్యక్రమంలో వెళ్లి అడిగినప్పుడు అక్కడ అన్ని క్లాసులకి టీచర్లు ఉండడం లేదు. దానివలన తల్లిదండ్రులు ప్రభుత్వ స్కూళ్లకు వెడితే పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని భయపడుతున్నారు. అందుకని చాలామంది ప్రైవేటు స్కూళ్లవైపు మొగ్గుచూపుతున్నారు. ఎంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివిస్తున్నారు అని కొన్ని చోట్ల తల్లిదండ్రులు అడిగిన ప్రశ్న నాకు నిజమే అనిపించింది. ఇది వాస్తవమే. ముఖ్యంగా Primary education is the foundation for learning education and character building. కాబట్టి ప్రైమరీ ఎడ్యుకేషన్ అనేది చాలా స్ట్రాంగ్‌గా ఉండాలి. ముఖ్యంగా క్లాసుకొక టీచర్ కంపల్సరీగా ఉండేటట్లుగా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా స్కూళ్లలో మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ముఖ్యంగా సక్సెస్ స్కూళ్లు వచ్చిన తరువాత టీచర్లను ప్రొవైడ్ చేస్తున్నారు గానీ, మాతృభాషలోనే బోధన చెయ్యాలని అందరూ చెబుతున్నా, ఇంగ్లీషులో బోధన ప్రవేశపెట్టడంతో అందరిలో ambiguity. వస్తుంది. నా ఉద్దేశ్యమేమంటే 1-8 తరగతులవరకు ఖచ్చితంగా మాతృభాషలోనే బోధన ఉండాలి. అలా ఉంటేనే పిల్లల్లో సృజనాత్మకత పెరిగి, మానసిక పరిణతి వస్తుంది. అదేవిధంగా పేరెంట్స్, సొసైటీతో లింక్ ఏర్పడుతుంది. ఈ మధ్య ప్రైవేటు ఎడ్యుకేషన్ వల్ల వాళ్ల బిజినెస్ పరంగా అందరిలో అభద్రతా భావాన్ని పెంపొందించి, ఈ స్కూల్లో చదివితే పాసవుతారు, ఆ స్కూల్లో చదివితే పాసవరు అనే రకంగా మెంటల్‌గా మౌల్డ్ చేసి ప్రైవేటు స్కూళ్లవైపు మరల్చేలా చేస్తున్నారు. కానీ నిజానికి ప్రైవేటు స్కూళ్లల్లో ఉన్న పిల్లలకు స్వేచ్ఛ ఉండడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆడుకోడానికి మైదానాలు, ఎస్‌యుపిడబ్ల్యు క్లాస్ వంటివి ఉంటున్నాయి కానీ, ప్రైవేటు పాఠశాలల్లో ఇవేవీ ఉండడం లేదు. ఎంతసేపూ చదువు, చదువు అని విద్యార్థులను నాలుగు గోడల మధ్య బంధించడం వల్ల, అంతే కాకుండా మెరిటోరియస్ స్టూడెంట్స్‌ని మాత్రమే తీసుకొని వాళ్లని నాలుగు గదుల మధ్య బంధించి చదివించడం వలన ఎక్కువ మంది పాసవుతుంటే మిగతా తల్లిదండ్రులకుకూడా అక్కడైతే మన పిల్లలు కూడా బాగా చదివేవారేమోనని అటువంటి స్కూళ్లవైపు మొగ్గు చూపుతున్నారు. కానీ, ప్రైవేటు విధానంలో ఎడ్యుకేషన్ ఉండడం రాబోవు తరాలకు మంచిదికాదు. ఎందుకంటే ఎలిమెంటరీ విధానంలో పిల్లలకు స్వేచ్ఛనివ్వాలి. ప్రైవేటు విధానాన్ని ప్రోత్సహించాలంటే గవర్నమెంటు నిర్దేశించిన వాటిని ప్రైవేటు యాజమాన్యం వారు ఫాలో అవుతున్నారో లేదోననే విషయంపై ప్రభుత్వం సూపర్‌విజన్‌ను ఏర్పరచి, వాటిని ఫాలో అవుతున్న స్కూళ్లను కంటిన్యూ చేయించాలి. ప్రభుత్వ విధానాలను పాటించని వాటిని డిస్కరేజ్ చేసేటువంటి పద్ధతిని పాటిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం బడ్జెట్‌లో

విద్యకు ఎక్కువ మొత్తాన్ని కేటాయించడం జరిగింది. చాలా సంతోషం. ప్రభుత్వ పాఠశాలలపై ఉన్న సూపర్‌విజన్‌ను ప్రైవేటు పాఠశాలలపై కూడా ఉంచి ప్రభుత్వవిధానాలను పాటించని ప్రైవేటు స్కూళ్లపై తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

మ. 1.30

శ్రీ జల్లీ విల్సన్ :- అధ్యక్షా, మానవ వనరులు పూర్తిగా వినియోగించుకోవాలంటే, విద్యారంగం మీద పూర్తి శ్రద్ధ వహించవలసినటువంటి అవసరం ఉంది. మనమందరం సంతోషించవలసిన విషయమేమిటంటే బాలలకు ఉచిత నిర్బంధ విద్యా హక్కులు కల్పిస్తూ, పార్లమెంట్ బిల్లుని ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా, పార్లమెంట్‌ని అభినందించవలసినవసరం ఉంది. గ్రామసీమలలో ఉన్న పాఠశాలలో ఆయా సబ్జెక్టులకు సరిపడా టీచర్లు ఉండడం జరుగుతోంది. ఇది మన గ్రామీణ విద్యారంగంలో మంచి పురోభివృద్ధి. మున్సిపల్ పాఠశాలలలో టీచర్ల కొరత ఎక్కువగా ఉంది. పేద పిల్లలు ఎక్కువగా చదువుతున్న ఎయిడెడ్ పాఠశాలలలో ఉపాధ్యాయుల నియామకాలలో వచ్చినటువంటి అవరోధాలు తొలగించేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గత సంవత్సరం సుమారు మూడు కోట్ల రూపాయల వరకూ బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయి. ఇప్పటివరకూ సుమారు 78 లక్షల రూపాయలవరకూ మాత్రమే ఖర్చు పెట్టారు. పాఠశాలలో మౌలిక అవసరాలైన భవనాలు, నీటి వసతితో కూడిన టాయ్‌లెట్ సౌకర్యాలు, మంచినీరు మొదలైన సౌకర్యాలు కల్పించవలసినవసరం ఉంది. ముఖ్యంగా ఎలిమెంటరీ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులను ఇతర పనులకు కేటాయించవద్దని, ఆ టీచర్లు స్కూళ్ళలోనే ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని నేను ప్రత్యేకంగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకం అనేది చాలా మంచి పథకం. ఈ పథకం వలన హాజరు కూడా పెరుగుతుంది. ఈ పథకాన్ని మరింత పకడ్బందీగా, చురుకుగా అంటే వంటగదుల ఏర్పాట్లు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలలో ఇన్ని లక్షల, కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. విద్యార్థులందరికీ ఒకేరకమైన యూనిఫాం ఉండాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఆ పాఠశాలలలో చదివే విద్యార్థులకు ఐడెంటిటీ కార్డులు ఉండేటట్లుగా తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. బడిబాట కార్యక్రమాన్ని సభ్యులు శ్రీ సుబ్బారెడ్డి గారు చెప్పినట్లు ఇది నాలుగు రోజులు, ఐదు రోజులు కాకుండా దానిని సంవత్సరం పొడుగునా పొడిగించి, ఆ సందర్భంగా చేరేటటువంటి విద్యార్థులకు ఏవైనా అవరోధాలు ఏర్పడితే ఆ అవరోధాలను అధిగమించడం కోసం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. అలాగే ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకి ఖచ్చితంగా రిజర్వేషన్లు పాటించాల్సినటువంటి అవసరం ఉంది. వసూలు చేస్తున్న ఫీజును కూడా నియంత్రించాలని, ఈ విషయం మీద పలుమార్లు శాసన మండలిలో చర్చలు జరిగాయి కాబట్టి ప్రభుత్వం ఏ మాత్రం ఆలస్యం లేకుండా తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. కంప్యూటర్ తదితర రంగాలకి సంబంధించి అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్థులని కాకుండా, పర్మనెంట్‌గా నియమించే ఏర్పాట్లు చెయ్యాలి. హైస్కూళ్ళలో నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారు. ఆయా స్కూళ్ళలో క్రాఫ్ట్ టీచర్లు, అటెండర్లు మొదలైనవారు లేనటువంటి పరిస్థితి ఉన్నది. అందుకు తగు సిబ్బందిని నియమించవలసినటువంటి అవసరం ఉంది. వీటన్నింటిని పూర్తి చేసి, విద్యారంగంమీద పూర్తి దృష్టిని కేంద్రీకరించాలని కోరుతున్నాను. ఉపాధ్యాయులకు సంబంధించి ఖాళీలను భర్తీ చేయాలి. సక్సెస్ స్కూళ్లు వచ్చాయి. ఈ స్కూళ్ళలో ఇంగ్లీషు, తెలుగు రకరకాల సిలబస్‌లు ఉన్నాయి. ఈ విషయాలమీద టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చి, వారికి సరైన అవగాహన కలిగించాలి. విద్యారంగంమీద నేను చెప్పిన విషయాలు దృష్టిలో ఉంచుకుని తగు చర్యలు తక్షణమే చేపట్టడం ద్వారా సదరు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఉపయోగకరంగా

ఉంటుందని ఈ అంశానికి సంబంధించి మంత్రిగారు సరైన సమాధానం ఇస్తారని ఆశిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

MR. DY. CHAIRMAN: The House is adjourned to meet again at 5.00 p.m., today.

(The House then adjourned at 1.33 p.m. to meet again at 5.00 p.m., on Wednesday the 5th August, 2009)

సా. 5. 00

(The House Re-assembled at 5 -07 P.M with Hon'ble Chairman in the Chair)

**సభా కార్యక్రమము**

**i) ఆలస్యంగా ప్రారంభమయిన సభ గురించి**

(సభ ఆలస్యంగా ప్రారంభమయినందుకు గౌ.సభ్యులు అభ్యంతరం తెలపసాగారు)

MR.CHAIRMAN: Today, at 4.30 P.M I had convened B.A.C.Meeting due to which it was delayed. As you are aware B.A.C, is connected with the business of the House. In the B.A.C. we discussed the business of the House.

Now, reply by the Minister on Budget for on the General Discussion on Budget for 2009-2010.

**ii) శాసన పరిషత్తు కార్యక్రమాల ప్రత్యక్ష ప్రసారం గురించి**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, 2009-10 సంవత్సరపు బడ్జెట్ ప్రపోజల్స్ ....

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, ఇది కూడా లైవ్ లేదా? స్వయంగా ఆర్థిక మంత్రిగారు ఇస్తున్న రిప్లయ్‌కు లైవ్ ఉండేటట్లు చూడండి. అందులో, వారు స్వయంగా లీడర్ ఆఫ్ ది హౌజ్.

మిస్టర్ ఛైర్మన్ : వారి పేరుతో అయినా తెచ్చుకోవాలనుకుంటున్నారా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సార్, రోశయ్యగారు మా అందరికీ లీడర్ ఆఫ్ ది హౌజ్. కొంత బాధ్యత అప్పగించాము. అల్టిమేట్‌గా బై కెమెరాల్ సిస్టమ్‌లో ఈక్వాలిటీ ఉండాలి. Whatever facilities are available whether it is good or bad they should be extended to this House also. ప్రజలు ఏమనుకుంటున్నారో must be heard. One House cannot be looked separately. Both Houses are equal. Whatever is provided there, it should be provided in the Council also. మాకేమి డబ్బులు కావాలని అడగడం లేదు. ఎమ్.ఎల్.ఏ.లకు 50 లక్షలు రూ.లు ఇవ్వడం లేదంటే, మాకు కూడా వద్దు.

మిస్టర్ ఛైర్మన్ : పెద్దలకు అన్ని హంగులు అవసరమా?

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : ఎస్....అవసరం. మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది హంగు కాదు సార్. ఇక్కడ జరుగుతున్న దాని గురించి ప్రజలు తెలుసుకోవడానికి. అందరూ అడుగుతున్నారు శాసనమండలిలో మీరేమి చేస్తున్నారు అని. శాసనసభ కార్యక్రమాల్ని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు. కౌన్సిల్ ప్రొసీడింగ్స్ కూడా చూడాలని తాపత్రయపడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఇక్కడ బాగా జరుగుతోందని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ముఖ్యమంత్రిగారు చెప్పిన ప్రజల్ని మాటల్ని కూడ డిసైడ్ చేయనీయండి. ఆ అవకాశం మీరు ప్రజలకు ఇవ్వడం లేదు లైవ్ లేకపోవడం వల్ల. ముఖ్యమంత్రిగారు, ఆర్థిక మంత్రిగారు అప్రిషియేట్ చేస్తున్నారు ఈ సభలో చర్చలు బాగా జరుగుతున్నాయని. కాబట్టి ఈ హౌజ్‌ను ప్రొజక్టు చేయడానికి లైవ్ పెడితే, ఈ హౌజ్ తాలుకు ప్రయోజనం కనపడుతుంది. గవర్నమెంట్ యొక్క ప్రిస్టేజ్ పెరుగుతుంది. దాన్ని మరింత పెంచేందుకు సభ్యులందరూ తయారుగా ఉన్నారు.

డా.కె. నాగేశ్వర్ : సార్, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం భావ ప్రకటన స్వేచ్ఛ ప్రజలకు ఉంది. అది మీకు తెలియంది కాదు. సుప్రీంకోర్టు కూడా రమేష్ థాపర్ వర్సెస్ స్టేట్ ఆఫ్ మద్రాసు కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారం భావ వ్యక్తీకరణ కింద ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా కూడా వస్తుంది. కాబట్టి అటువంటి స్వేచ్ఛ ఉన్నప్పుడు, శాసన మండలి కార్యకలాపాలను కవర్ చేసే హక్కు మీడియాకు ఉందా లేదా? అది లేదంటే, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను హరించినట్లే, ఉల్లంఘించనట్లే అవుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

సా. 5 .10

శ్రీ బి. మోహన్ రెడ్డి : సార్, ఇంట్లో లైట్ లేకపోతే ఎట్లా ఉంటుందో లైవ్ లేకపోతే అట్లాగే వుంటుంది. మీరు పేపర్ చూడండి. అసెంబ్లీ రేపటినుండి అంటారు గానీ కౌన్సిల్ రేపటి నుండి అని పేపర్లో రానే రాదు. మీడియాలో కౌన్సిల్ పరిస్థితి చాలా దీనావస్థలో ఉంది. ఇది సహించలేము. మా టర్మ్ ఐపోయింది. కనీసం వచ్చే ఎంఎల్‌సిలయినా గౌరవంగా బ్రతకాలి. అంతేగాని సెకండ్ సివిలియన్‌గా ఈ రాష్ట్రంలో ఉండడానికి వీలులేదు. రాజశేఖర రెడ్డిగారు కౌన్సిల్‌ను తీసుకుని వచ్చారు. అలాగే అసెంబ్లీలో లైవ్ పెట్టి ఇక్కడ ఎంఎల్‌సిలకు లేకపోతే అన్యాయం.

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : అధ్యక్షా, అసెంబ్లీలో మసాలా ఉంది కానీ, ఇక్కడ పప్పులోకి ఉప్పు కూడా లేదు.

శ్రీ పి. సుధాకర రెడ్డి : సార్, రెండు హౌసెస్‌కు ఈక్వల్‌గా పబ్లిసిటీ రావాలి. అందరిదీ ఇదే అభిప్రాయం. దయచేసి సబ్జక్టు డీవియేట్ కాకుండా సభను నడుపుకుందాము.

శ్రీ బోదకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లి) : అధ్యక్షా, రాజ్యసభ, లోకసభ కంపేర్ చేసుకుంటే రాజ్యసభకే ఎక్కువ ప్రయారిటీ ఇస్తారు. విలువ ఇస్తారు. అన్ని సదుపాయాలు ఇస్తారు. గౌరవనీయులు, పెద్దలు రోశయ్యగారు కూడా ఇక్కడినుండే ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. వారినే ఈ సభా నాయకుడుగా ప్రకటించారు కాబట్టి తక్షణమే అక్కడ ఎట్లా జరుగుతుందో ఇక్కడ కూడా అట్లాగే జరగాలని సభ ఏకగ్రీవంగా కోరుతున్నది. లేకపోతే కౌన్సిల్‌కు విలువ లేకుండా పోతుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, దీనిపైన వ్యక్తమైన అభిప్రాయాలు కలిపి చూస్తే, ఏమి వస్తుందో నాకు అర్థం కావడంలేదు. ప్రొఫెసర్ నాగేశ్వర్ గారు ఒక మాట అన్నారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్లు అవుతుంది అన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టులలో కెమెరాలతో లోపలకు రావద్దని చెబుతారు. ఎవరన్నా ఎడ్వకేటు తన వాదనను వినిపించడానికి ప్రయత్నం చేస్తే దానిని లైవ్‌గా రికార్డు చేయడానికి వీలులేదు. చూడడానికి వీలులేదు. కాబట్టి అంతదూరం వద్దు. ప్రభుత్వం రాజ్యాంగం ఉల్లంఘన అనేది వద్దు. వెంకటేశ్వర్లుగారు రాజ్యసభ గురించి చెప్పారు. ఇవన్నీ నవ్వుకోడానికి పనికివచ్చే మాటలు గానీ వేరు కాదు. ఇదివరలో పనిచేస్తున్న హౌస్ పనికిరాదని రద్దు చేసింది ఎవరు? మాకు గౌరవం ఉండబట్టే ఈ హౌస్‌ను పునరుద్ధరించి అక్కడికంటే స్పీకరు, ఛైర్మన్ ఇద్దరూ ఉంటే ఛైర్మన్‌కు మొదటిస్థానం ఇస్తున్నాము. గౌరవం ఇవ్వడంలేదని అంటారేమిటి? ఇప్పుడు గౌరవం కొత్తగా తెచ్చుకోవాల్సిన పనిలేదు. మేము నిరూపించుకోవలసిన పని కూడా లేదు. నేను సిఎం గారితో వచ్చే సమావేశాల వరకు వచ్చేవిధంగా మాట్లాడుతాను అన్నాను. ఇప్పుడు డేట్ ఎడ్వాన్స్ చేసి ముందే పెట్టండి అంటున్నారు. వారిని కూడా మాట్లాడమనే కోరాను. ఈ హౌస్‌లో జరిగే చర్చలలో సభ్యుడిగా నావరకు ఏదన్నా రెండుమాటలు మాట్లాడితే స్వంతడబ్బా కొట్టుకుంటున్నారు అంటారు. మీ అందరితో ఉండడం నాకు కూడా గౌరవంగా ఉంది. ఏమాత్రం లోటులేదు. మీలో సభ్యుడిగా ఉండడం సంతోషంగా భావిస్తున్నాను. ప్రివిలేజెస్ అడుగుతున్నారు గానీ ఇది కొత్తగా రెండు సంవత్సరాల క్రిందట రీ కానిస్టిట్యూగట్ చేయబడింది. సదుపాయాల విషయం పోయినసారి చెప్పాను. మనకున్న శాసనసభ ఆవరణలోని సెంట్రల్ హాలును కౌన్సిల్‌కు కలిసివచ్చేట్లుగా ప్లాన్, ఎస్టిమేట్ వేశాము. అన్నీ రెడీగానే వున్నాయి గాని కొంచెం వెనకముందు ఆలోచిస్తున్నాము. దానిని దృష్టిలో పెట్టుకునే మాట్లాడుదాము. లైవ్‌కు నేను వ్యతిరేకం కాదు. మీ అందరితో పాటు నేను కూడా ఇక్కడ కనిపిస్తాను కదా? మనం గుర్తు పెట్టుకోవలసింది అయామ్ ఫర్ ఇట్. నేను మాట్లాడుతాను. మీరు కూడా మాట్లాడండి. ఇందాక నాగేశ్వరరావుగారు చెప్పినట్లు, కార్టూన్లు ఇంతవరకు మన గురించి రావడంలేదు. అసెంబ్లీ గురించి వస్తున్నాయి. కౌన్సిల్‌లో ఈ మాట అనేది ప్రివిలేజ్ అనడానికి వీలులేదు కాబట్టి ఈ మాట అంటున్నారు.

సా. 5.20

**2009 - 2010 సంవత్సర వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) పై ఆర్థిక శాఖ మంత్రి ప్రత్యుత్తరం**

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, బడ్జెట్ మీద గౌరవ సభ్యులు 34 మంది వారి వారి అభిప్రాయాలను వ్యక్తం చేసారు. వారందరికీ కృతజ్ఞతా పూర్వకమైన వందనాలను అర్పిస్తున్నాను. దాడి వీరభద్రరావు గారితో మొదలు పెట్టి, పాలడుగు వెంకట్రావు గారు, జల్లి విల్సన్ గారు, చెంగల్రాయుడు గారు, సీతారాములు గారు, విటపు బాలసుబ్రహ్మణ్యం గారు, మోహన్ రెడ్డి గారు, గంగా భవాని గారు, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ గారు, కపిలవాయి దిలీప్ కుమార్ గారు, తిప్పేస్వామి గారు, ఆర్. పద్మరాజు గారు, పొగాకు యాదగిరి గారు, పోచింరెడ్డి సుబ్బారెడ్డి గారు, టిజివి కృష్ణారెడ్డి గారు, జూపూడి ప్రభాకర రావు గారు, నన్నపనేని రాజకుమారి గారు, దాచూరి రామిరెడ్డి గారు, మసాల పద్మజ గారు, టి. శ్రీనివాసులు గారు, సుధాకర రెడ్డి గారు, కెఎస్ లక్షణ రావు గారు, గాదె

శ్రీనివాసులు నాయుడు గారు, మజ్జి శారద గారు, పుల్లా పద్మావతి గారు, టి. భానుప్రసాద్‌రావు గారు, ఐలాపురం వెంకయ్య గారు, డా.కె.నాగేశ్వర్ గారు, పి.షబ్బీర్ అహ్మద్ గారు, డా. ఎంవి రావు గారు, చుక్కా రామయ్య గారు, ఎన్.లక్ష్మణ రావు గారు, బి.వెంకట్రావు గారు, ఎం .వెంకట శివారెడ్డి గారు మాట్లాడారు. వారికందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

నేను కంప్లీట్‌గా ఇక్కడ వుండి వినడానికి అవకాశం లేకుండా పోయింది. ఆ హౌజ్‌లో ఒక రోజు, ఈ హౌజ్‌లో ఒక రోజు, అప్పుడప్పుడు కొన్ని మాటలు వినడం జరిగింది. అంతే కాక ఇక్కడ వున్న మిత్రులు కొందరిని నేను రిక్వస్ట్ చేసాను. గౌరవ సభ్యులు ఏమి మాట్లాడుతున్నారో నోట్ చేసి చెప్పండని చెప్పడం జరిగింది. మా ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక ఆఫీసర్‌ను ఇక్కడ పెట్టి, మాటకు మాట, ముక్కికి ముక్కి కాకుండా అన్నిటినీ కలగాపులగం చేసి, ఆ పాయింట్లకు జవాబు చెప్పేందుకు గాను వీలుగా తయారు చేయమని చెప్పడం జరిగింది.

ప్రస్తుత పరిస్థితిని గౌరవ సభ్యులందరూ కూడా సక్రమంగా అవగాహన చేసుకుంటున్నారు, అర్థం చేసుకున్నారని నేను భావిస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం వస్తే దాని ప్రభావం భారత దేశం మీద పడకూడదని భారత ప్రధాని మన్‌మోహన్ సింగ్ గారు గొప్ప ఎకానమిస్ట్ కాబట్టి వారు కాని, అహ్లూవాలియా గారు కాని, రంగరాజన్ గారు కాని, చిదంబరం గారు కాని, – ఇటువంటి ఎక్స్‌పర్ట్‌లు అందరూ కూడా అంతర్జాతీయంగా పడిన దుష్ప్రభావం భారతదేశం మీద సాధ్యమైనంత వరకు, ఆ మోతాదులో పడకుండా చేయగలిగారు కాని, ఆ ప్రభావం మాత్రం పడనే పడింది. ఇది రియాలిటీ, ఎవరూ కాదని అనడానికి వీలు లేదు.

తిరిగి భారత దేశంలో ఒక రాష్ట్రమైన మన రాష్ట్రం మీద కూడా మనం ఎంత జాగ్రత్త పడినా ఆ పరిణామాలు పడ్డాయి. అందుచేత గతంలో మనం అంచనా వేసుకున్న ఆదాయ వనరులు కొంతవరకూ తగ్గడం, కేంద్ర ప్రభుత్వం నుండి డివొల్యూషన్ – కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకూ పంపిణీ చేసిన సందర్భంలో మనం ఆశించిన మేరకు మన వాటా రాకుండా రూ.500 కోట్లు తగ్గింది. ఈ తగ్గుదలను గుర్తు పెట్టుకుని, పన్నుల రూపంలో వచ్చేది రివైజ్ చేసుకుని, అంచనా వేసుకుని చాలా జాగ్రత్తగా చూచి ఆదాయాలను లెక్క వేసుకుని, ఏ ఏ డిపార్టుమెంటు ద్వారా ఎంతెంత ఖర్చు పెట్టుకోవాలని మనం ఆలోచన చేసుకున్నాము.

దీంట్లో ప్రజా సంక్షేమానికి మనం ఇచ్చే ప్రాధాన్యతను లవలేశమైనా తగ్గకుండా జాగ్రత్త పడ్డాము. ప్రజా సంక్షేమానికి ఎంత మాత్రమూ తగ్గుదల లేదు. కొందరు 1, 2 పద్దులు చూసి తక్కువ వుందని అన్నారు. ఉన్నా కూడా నేను ఈ హౌజ్‌లో హామీ ఇస్తున్నాను, అవసరాన్ని బట్టి ఆ డిపార్ట్‌మెంట్‌లో నిధులు కావలసి వుంటే లెక్కలు వేసుకుని అడిషనాలిటీ కూడా కావాలంటే ఇస్తాము.

(ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు)

వెల్ఫేర్ యాక్టివిటీస్‌కు సంబంధించినంత వరకూ కొంత రిలీజ్ చేసాము. అల్టిమేట్‌గా లెక్కలు చూస్తే, రూ.236 కోట్లు అన్‌స్పెంట్ అమౌంట్ వుంది. అంటే ఇచ్చాము కాబట్టి ఖర్చు పెట్టడం కాదు కదా. అర్హులైన వారిని తీసుకుని చేయాలి. ఎక్కడైనా వెల్ఫేర్ యాక్టివిటీస్‌ను చూసి, ఏ మోతాదులోనైనా, ఎక్కడైనా మా అంచనాలలో కాని, ఆలోచనలలో కాని పొరపాటు జరిగి తక్కువ ఇవ్వడం జరిగితే, డెఫినెట్‌గా ఆ సంవత్సరంలో సర్దుబాటు చేస్తాము. ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాము.

అదే విధంగా ప్లాన్డ్ ఎక్స్‌పెండిచర్ అంత పెట్టలేకపోతున్నాము. ఒరిజినల్‌గా అనుకున్నంతగా కాకుండా కొంత ప్లాన్ ఎక్స్‌పెండిచర్ తగ్గుతుంది. దానికి కారణం, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండిచర్ కర్టైయిల్ చేయడానికి ఎంత మాత్రమూ అవకాశం లేదు. వెల్ఫేర్ యాక్టివిటీస్ కాని, ఉద్యోగుల జీతాలు కాని, లోన్స్ రీపేమెంట్ కాని, లోన్స్ మీద ఇంటరెస్ట్ రీపేమెంట్ కాని, ఏదైనా కాని, తగ్గించే చాన్స్ లేదు. మన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి వున్న గౌరవం ఏమిటంటే, లోన్స్ రీపేమెంట్ కాని, లోన్స్ మీద ఇంటరెస్ట్ రీపేమెంట్ కాని, ఎన్నడూ డిలేస్ కాని, జాప్యం కాని చేసిన దాఖలాలు లేవు, రాష్ట్ర చరిత్రలో ఎక్కడా అటువంటి అపఖ్యాతి లేదు. ఎప్పుడూ కూడా రీపేమెంట్స్ విషయంలో జాగ్రత్తగా వుంటాము. రెగ్యులర్ షెడ్యూల్ ప్రకారం లోన్స్ రీపేమెంట్స్ విషయంలో కాని, ఇంటరెస్ట్ రీపేమెంట్స్ విషయంలో కాని, ఆర్థిక క్రమశిక్షణ మనకు వుంది కాబట్టి ఆ విధంగా చేసుకుంటూ వస్తున్నాము.

కాబట్టి ప్లాన్ దగ్గరకు వచ్చేసరికి కొంత తగ్గుతుంది. అయినప్పటికీ కూడా ఉన్నంతలో మనం బెస్ట్ ఎఫర్ట్స్‌ను పెట్టాము. కేంద్ర ప్రభుత్వం రూ.500 కోట్లను వారు పంపిణీ చేసే డబ్బులో తగ్గించిన తరువాత అన్ని రాష్ట్రాలూ, దాదాపు లాస్ట్ మంత్ అనుకుంటాను, అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశాన్ని దేశవ్యాప్తంగా పెట్టుకుంటే దాదాపు అన్ని రాష్ట్రాల ఆర్థిక మంత్రులూ వచ్చారు, కొన్ని రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే ఆర్థిక శాఖను కూడా చూసే చోట్ల ముఖ్యమంత్రులు కూడా వచ్చారు. నేను కూడా మన రాష్ట్రం తరపున వెళ్లి వచ్చాను. వారందరూ ముక్త కంఠంతో చెప్పింది ఒకటే మాట. ప్రపంచ ఆర్థిక మాంద్యం వల్ల రాష్ట్రాల ఆదాయం తగ్గింది. కేంద్ర ప్రభుత్వం యొక్క జిడిపి మీద 6 శాతం లోన్స్ రెయిజ్ చేసుకుంటున్నారు. కాని మనం ఎఫ్ఆర్‌బిఎం కండిషన్స్‌కు లోబడి 3 శాతం మించకుండా లోన్స్ బారో చేసుకునే కండిషన్స్ మనంతట మనం పెట్టుకున్నాము, దానికి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కూడా పొందాము.

లాస్ట్ ఇయర్ అన్ని రాష్ట్రాలూ అడిగితే దానిని 3.5 గా చేసారు యూనిఫామ్‌గా. మొన్నటి సమావేశాల తరువాత లోన్ రెయిజింగ్ 4 శాతం వరకూ జిఎస్‌డిపి మీద ఇచ్చారు. మనకు గతంలో 3 శాతం వరకూ లోన్ తెచ్చుకోవచ్చునని చెప్పిన తరువాత కూడా ఏ ఒక్క రోజూ కూడా కంప్లీట్‌గా లోన్ ఫెసిలిటీని అవైల్ చేసుకోలేదు. దయచేసి దీనిని ఒక సిగ్నిఫికెంట్ ఫీచర్‌గా పరిగణించాలి. మనం రూ.10000 కోట్ల వరకూ తెచ్చుకోవచ్చునంటే, దానిని సాధ్యమైనంత వరకూ రూ.8000 కోట్ల వరకూ తగ్గించి, లేకపోతే రూ.8500 కోట్ల వరకూ తెచ్చుకున్నాము. అంటే ఏ పరిమితి అయితే పెట్టారో, ఆ పరిమితికి లోబడి బారో చేస్తూ వచ్చి, తద్వారా రూ.4000 కోట్లు లేక రూ.5000 కోట్లు తక్కువ డ్రా చేసుకున్నాము గతంలో.

ఎందుకంటే పరిస్థితి బాగుంది కాబట్టి. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగాము అవన్నీ క్యుములేటివ్‌గా, ఏ సంవత్సరం ఎంత పర్సంటేజ్ తెచ్చుకోవడానికి మీరు పర్మిషన్ ఇచ్చి, మేము తెచ్చుకోవలసిన మొత్తాలు వున్నాయో, వాటిని రిజర్వు బ్యాంకులో లెక్క వేసి, పర్మిషన్ ఇవ్వమంటే, వారు అంగీకరించలేదు. ఫైనాన్షియల్ ఇయర్ ఈజ్ ఫైనాన్షియల్ ఇయర్, ఏ సంవత్సరానిది ఆ సంవత్సరానిదే, దీనిని క్యుములేటివ్‌గా కలపడానికి కుదరదని చెప్పారు. అందుచేత 4 శాతానికి లోబడి, ఎఫ్ఆర్‌బిఎం కండిషన్స్‌కు లోబడి, జాగ్రత్తగా చర్యలు తీసుకుంటున్నాము.

మామూలుగా 34 మంది గౌరవ సభ్యులు ఎవరైతే మాట్లాడారో, వారందరూ గ్రామస్థాయి వరకూ వెళ్లి, దిగువన వున్న ప్రజల మధ్య వున్న సమస్యలను, మంచి చెడ్డలను అవగతం చేసుకుని మాట్లాడిన మాటలు. నేను ఇక్కడ కాని, అక్కడ కాని, ఆశించింది ఏమిటంటే, – ఇక్కడ ప్రధాన ప్రతిపక్షానికి చెందిన వీరభద్ర రావు గారు, ఆయన కూడా ప్రొఫెసర్, ఆయన ప్రతిపక్షనాయకులుగా వున్నా, నేను వారిని ఏమీ అనడం లేదు.

ఈ బడ్జెట్ బాగాలేదని అనేటపుడు, నేను చాలా శ్రద్ధగా వింటాను. విన్నపుడు ఆల్టర్‌నేటివ్‌గా ఇది కాదు, ఈ రకంగా వుంటే బాగుంటుందని ఎవరైనా చెబుతారేమో అనుకున్నాను. కాని ఇక్కడ వీరభద్ర రావు గారూ చెప్పలేదు, లోయర్ హౌజ్‌లోనూ ఏ పార్టీ పెద్దలూ చెప్పలేదు. మనకు శాసన సభా సమావేశాలు జరిగేటపుడు అప్పుడప్పుడు ప్రతిపక్షాల వారు మాక్ అసెంబ్లీ పెడతారు.

సా. 5.30

మాక్ పార్లమెంట్ అని, మాక్ అసెంబ్లీ అని పెడుతుంటారు. అందులో ముఖ్యమంత్రిగా రాజశేఖర్‌రెడ్డిగారు కాకుండా, ఏ దిలీప్ కుమార్‌నో కూర్చోబెట్టి, తలా ఒక పాత్ర తీసుకుంటారు. వాటిల్లో ఏం చేస్తారో తెలియదు. కాబట్టి ఇక్కడైనా ఆల్టర్‌నేటివ్ బడ్జెట్ గురించి చెపుతారనుకున్నా ! వైట్ పేపర్ పెట్టండి, వైట్ పేపర్ పెట్టండని అంటారు. మనం పెట్టేది అన్నీ వైట్ పేపర్లే ..........

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, మంత్రిగారు చెప్పారు. మన వ్యవస్థలో ఏమిటంటే, వారు బడ్జెట్‌ను తయారుచేస్తే, దాన్ని యధాతథంగా ఆమోదించడమే తప్ప, వారు ఒక్క అక్షరం కూడా మార్చరు. మేము అమెండ్‌మెంట్స్ ఇచ్చినా, సూచనలు చేసినా, వాటిని అడాప్ట్ చేసే విధానం ఇంతవరకు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ఇతర ఏ పార్టీలు అధికారంలో ఉన్నా, ఆ విధానం సాంప్రదాయంగానే కొనసాగుతూ వస్తోంది. ఒక్క అక్షరం కూడా మార్చే పరిస్థితి ఉండదు. అయితే బడ్జెట్ రూపకల్పనలో లోపాలున్నాయి అని చెప్పడం జరుగుతుంది. ఆర్థిక శాఖ మంత్రిగారు ఇప్పుడు ఎలాగూ బయటకు వచ్చారు కాబట్టి వారి అభిప్రాయం మాకర్థమయింది. భవిష్యత్తులో మరో నాలుగు సంవత్సరాలు వారే బడ్జెట్‌ను ప్రజంట్ చేస్తారు. కాబట్టి, వచ్చేసారి నుండి ప్రపోజల్స్ తయారుచేసే ముందు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్స్‌ను ఒక నెల ముందు పిలిచి ఏ యే డిపార్టుమెంట్లకు ఎంతెంత నిధులు కేటాయించాలో మా తాలూకు సలహాలు, సూచనలు ఇవ్వండి అని మమ్మల్ని పిలిచి అడిగే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టండి. ఆ క్రెడిట్ మీకే దక్కుతుంది. తప్పనిసరిగా మా అందరి కంట్రిబ్యూషన్ ఉంటుంది.

శ్రీ కె. రోశయ్య : మీ సలహాకు ధన్యవాదాలు. సాధారణంగా కౌన్సిల్ ఫైనాన్స్ బిల్లుకు సంబంధించి చేసే సవరణలు ఏవీ ఉండవు. అయితే మీ సలహాలు తప్పకుండా స్వీకరిస్తాము. మీరేమి చెప్పినా అక్కడ కాని, ఇక్కడ గాని, ఒకటి తక్కువ మరొకటి ఎక్కువ అని కాకుండా, అన్నింటిని కన్సిడర్‌లోకి తీసుకుంటాం.

అధ్యక్షా, 2004-05 సంవత్సరం నుండి 2007-08 వరకు కూడా పన్నుల వసూళ్లలో యావరేజ్‌గా ఇరవై శాతం మనకు వృద్ధి నమోదయింది. 2008-09 సంవత్సరంలో ఆర్థిక మాంద్యం పరిస్థితులున్నప్పటికీ కూడా పన్నుల ఆదాయం పదిహేను శాతం మాత్రమే పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే అకౌంట్స్ పూర్తి కాలేదు కాబట్టి అది ఎస్టిమేట్ మాత్రమే. ప్రపంచ ఆర్థిక మాంద్య ప్రభావం మన వ్యవస్థ పైన, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పైన ఊహించిన దాని కంటే ఎక్కువుగా ఉంది కాబట్టి, దాన్ని దృష్టిలో పెట్టుకుని, పదిహేను శాతం లెక్కగా వేయకుండా, కేవలం ఏడు శాతం మాత్రమే పెరుగుదల ఉంటుందని మేము ఎస్టిమేట్స్ వేసుకోవడం జరిగింది. పన్ను కాకుండా, పన్నేతర ఆదాయం ఉంది. 48 శాతం పెరగడానికి కారణం భూముల అమ్మకం ద్వారా లభించే మూడు వేల కోట్ల రూ.లను అకౌటెంట్ జనరల్ వారి సలహా మేరకు మూల ధన రాబడి పద్దు నుండి రెవిన్యూ ఖాతాకు మళ్లించడం జరిగింది.

సరే అందరికీ తెలుసు. దీనిలో రహస్యమేమీ లేదు. ఈ బడ్జెట్‌ను ప్రజెంట్ చేసినపుడే ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు వేల కోట్ల రూ.లు భూముల అమ్మకం ద్వారా వస్తుందని అనుకున్నాము. అక్కడ చర్చించినా, ఇక్కడ చర్చించినా, బయట ఎక్కువుగా అంటున్నారు -- ప్రభుత్వం భూముల్ని అమ్ముకోవడం మంచిది కానని. వారి అభిప్రాయంతో నేను నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను. కాని, 1995లో ఆనాటి ప్రభుత్వం, ఎవరు ఉన్నారని కాదు, ఒక జి.ఓ. జారీ చేసింది. అక్కడక్కడ ఉన్న ప్రభుత్వ భూముల్ని రక్షించుకోలేకపోతున్నాము, చాలా విలువైన భూములు పరాధీనం అవుతున్నాయి, కాబట్టి వాటిని మార్కెట్‌లో అమ్మి, ఆ నిధుల్ని బడ్జెట్‌లోకి తీసుకుని రావడం మంచిదని 1995 సంవత్సరలో ఒక జి.ఓ. జారీ చేశారు. ఆ జి.ఓ.నే కొంచెం మార్చి, 2002 సంవత్సరంలో మరొక జి.ఓ. కూడా జారీ చేశారు. అధ్యక్షా, మేము గత అయిదు సంవత్సరాల్లో ప్రజలపైన ఏ రకమైన కొత్త పన్ను వేసే దానికి సాహసించలేదు. ఉన్నటువంటి పన్ను శాతం దేన్నీ పెంచే ప్రయత్నం చేయలేదు. ఉదాహరణకు, ఆర్టీసి ఛార్జీలు. మీకు తెలుసు డీజిల్ ఛార్జీలు ఎన్నిసార్లు పెరిగాయో! కాని ఆర్టీసి ఛార్జీలను పెంచే దానికి ప్రభుత్వం అంగీకరించలేదు. ఆర్టీసి వాళ్లు అయ్యో, మేము దెబ్బతింటున్నాం, మాకు ఇబ్బందికరంగా ఉంది అని అంటే కూడా, గవర్నమెంట్ ఇతర మార్గాల్లో వారికి తోడ్పాటునిచ్చి, ఛార్జీలు పెంచకుండానే అడ్జస్ట్ చేశాము. అలాగే పవర్ టారిఫ్ తీసుకోండి. మేము అంతకు ముందు గవర్నమెంటులో ఉన్న రోజుల్లో కాని, వేరే వాళ్లు ఉన్నప్పుడు కాని చూసినట్లయితే, గత అయిదు సంవత్సరాల్లో కరెంట్ రేట్లు అప్‌వర్డ్‌గా పెరుగుతుండేవి. ప్రత్యేకంగా డొమెస్టిక్ టారిఫ్ పెంచకుండా చేశాము. Domestic consumption లో చాలా రాయితీలిచ్చాము. ఇండస్ట్రియల్ సెక్టార్‌కు సంబంధించి, భారతదేశంలోనే lowest tariff in Andhra Pradesh. ఎందుకంటే, ఇండస్ట్రీస్ రావాలి, ఉపాధి పెరగాలి, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావాలి పన్నుల రూపంలో అనే భావనతో. అలాగే స్పిన్నింగ్ మిల్స్‌కు కూడా చాలా తక్కువ రేటుతో విద్యుత్ సప్లయ్ చేశాము. అంటే అవి కూడా పెరగాలని. అలా చేసినందు వల్ల ఒక్క గుంటూరు జిల్లాలోనే 60 నుండి 70 స్పిన్నింగ్ మిల్స్ రావడం జరిగింది. దాని వల్ల కాటన్‌కు కూడా మంచి రేటు వస్తోంది. అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్గుతున్నాయి. సరే, ప్రభుత్వానికి రావలసిన ఎక్సైజ్ డ్యూటీ వస్తే, దాంట్లో మనకు షేర్ వస్తుంది. ఇలా పారిశ్రామికంగా మనం అభివృద్ధి చెంది కొత్త పరిశ్రమలు వస్తే, ప్రజలకు ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో కొన్ని రాయితీలిచ్చాం. కాబట్టి రేట్లు పెంచకుండా ప్రజల మీద భారం పడకుండా చేస్తున్నాము. భూముల అమ్మకానికి సంబంధించి మేము అనుకున్నది ఏమిటంటే, మొట్ట మొదట సంవత్సరం పన్నెండు వేల కోట్ల రూ.లు వస్తుందని అంచనా వేశాము. కాని కొంత మాత్రమే వచ్చింది. మార్కెట్లో స్లంప్ వల్ల ఆశించిన మేరకు ఆదాయం రాలేదు. అట్లాగే ఈ సంవత్సరం కూడా మూడు వేల కోట్ల రూ.లు వస్తుందని బడ్జెట్ ప్రపోజలో పెట్టుకున్నాము. దాంట్లో ఏ మాత్రం వచ్చే సావకాశం కనపడటం లేదు. ఏదో కొంత వస్తుంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో వెనుకటి జి.ఓ.లను దృష్టిలో పెట్టుకుని, అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను వేలం పెట్టి, అది కూడా కాంపిటిటివ్‌గా అందరికీ తెలిసే విధంగా ట్రాన్సపరెంట్‌గా బహింగ వేలం వేశామే తప్ప, మరొక రకంగా కాదు. అది శాస్త్రీయమా కాదా అంటే ఇవన్నీ ప్రజల తాలూకు ఆస్తులు, ప్రజల తాలూకు విలువైన ఆస్తుల్ని ఎవరో అన్యాక్రాంతం చేస్తున్నారు, అలా జరగకుండా చూడాలనే ఉద్దేశ్యంతో 1995, 2002 సంవత్సరాల్లో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేము కూడా ఆ నిర్ణయాన్ని దృష్టిలో పెట్టుకుని వేరే జి.ఓ. ఇవ్వలేదు. మార్పులు చేయలేదు. ఆ జి.ఓ.లను ఆధారంగా చేసుకునే భూముల్ని అమ్మకానికి పెట్టడం జరిగింది. ఏ మాత్రం కూడా ప్రజల మీద డైరక్టుగా భారం పడకుండా ప్రజల తాలూకు ఆస్తిని ఎవరో దురాక్రమణ చేస్తుంటే, వాటిని రక్షిస్తే, ఆర్థికంగా కొంత రాష్ట్రానికి ఉపయోగపడుతుంది అనుకుంటే, పెద్దగా ఉపకరించలేదు. ఇప్పుడే నేను వివరించాను. మామూలుగా మనకు లిమిట్ ఉంటుంది. బారోయింగుల మీద నాలుగు శాతం వరకు అనుమతి ఇవ్వడం వల్ల, 2009-10 సం.లో జిఎస్‌డిపిలో నాలుగు శాతం పెరిగింది. అంటే ఒక శాతం పెరిగినందు వల్ల నాలుగు వేల కోట్ల రూ.లు అదనంగా తెచ్చుకోవచ్చు. అంటే అంతకు ముందు ఉన్న పన్నెండు వేల

కోట్ల రూ.లు కలిపితే, 16 వేల కోట్ల రూ.ల రుణాలను స్వీకరించే అవకాశం ఉంది. దీని మీద కూడా పలు రకాల వాదనాలున్నాయి. అప్పు తెచ్చి పప్పు కూడా తినడమా అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నేను Chief Spokes Personగా ఉన్నప్పుడు నేను ఆనాటి ప్రభుత్వానికి అనేకసార్లు చెప్పడం జరిగింది. మీరు అప్పు తేవడంలో తప్పు లేదని. ఎందుకంటే, ఏ రాష్ట్రం గాని, ఏ దేశం గాని అభివృద్ధి చెందాలంటే, మన దగ్గర ఉన్న మూలధనంతోపాటు మరికొంత కూడా తీసుకుని వచ్చినట్లయితే సంపద పెంచుకునే అవకాశం ఉంటుంది, టాటాలు, బిర్లాలు, అంబానీలు వంటి ధనవంతులు అప్పులు తెచ్చి వ్యాపారాలు ఎందుకు చేస్తున్నారు? . వాళ్ల దగ్గర ఉన్న డబ్బు చాలకనా? అప్పుల కోసం ఎందుకు వెళ్లుతున్నారు? అంటే అప్పులు తెచ్చుకుని, వారి వ్యాపారాన్ని మరింత అభివృద్ధి పరచుకోవాలని. అలాగే రాష్ట్రంలో కూడా మనకు ఉన్న డబ్బుతో కాకుండా, మనకు ఉన్న దుప్పటిలోనే కాళ్లు ముడుచుకుందామనే పద్ధతిలో కాకుండా, అన్ని రకాలుగా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, మనకు ఉన్న వనరులకు తోడుగా పరిమితికి లోబడి, ఒక నియంత్రణకు లోబడి, ఎఫ్ఆర్బిఎం కండిషన్స్ ఉల్లంఘించకుండా, మనం ఋణాలు స్వీకరించవలసిన అవసరం ఉంది. ఆ రకంగానే మనం ఋణాలు స్వీకరిస్తున్నాం. దీని వల్ల నాలుగు వేల కోట్ల రూ.లు వచ్చే అవకాశం ఉంది. సెంట్రల్ సెక్టార్ నుండి 2008-09 సం.లో ఉపాధి హామి పథకం కింద నిధులు వచ్చాయి. మీ అందరికీ తెలుసు, ఎన్ఆర్ఇజిపి నిధుల్ని ఈ సంవత్సరంలో బాగా వాడుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద వారికి ఉపాధి కల్పించే అవకాశాలు ఆ గ్రామాల్లో దొరకనప్పుడు, వ్యవసాయ పనులు లేనప్పుడు, ఇతరత్రా జీవనాధారం దొరకనపుడు సంవత్సరానికి వంద రోజులు వరకు ఉపాధి హామి పథకం కింద అవకాశం కల్పించే దానికి వీలుంది.

సా. 5.40

దాని వల్ల రాష్ట్రానికి 3,219 కోట్లు మంజూరయింది. అయితే, 2009-10 సంవత్సరానికి అంచనా వేసింది, కేంద్ర ప్రభుత్వం 144 శాతం పెంచింది. గత సంవత్సరం కన్నా దేశం మొత్తం మీద 144 శాతం పెంచారు కాబట్టి మనం కూడా ఎక్కువ లిబరలైజ్ చేసుకోవచ్చునని ఆలోచించి లెక్కలు వేసుకొంటే రూ.5,500 కోట్లు లభించే అవకాశం ఉంది. అలాగే జియంయుఆర్ఎం., ఏఐబిడి.,బిజిఆర్ఎఫ్.,ఆర్కెవివై, ఐఏవై, ఆర్ఏవై ఇటువంటి పథకాలు కేంద్రంలో ఉన్నాయి. నేను ప్రణబ్ ముఖర్జీగారితో మాట్లాడినప్పుడు కూడా రాష్ట్ర పరిస్థితి దృష్టిలో పెట్టుకొని మాకు ఉన్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా ఒక తోడ్పాటు ఇవ్వాలని అంటే వారు ఒక మాట అన్నారు. మన రాష్ట్రం అంటే సంపూర్ణమైన సానుభూతి ఉందనీ, మన రాష్ట్రం నుండి 33 మంది పార్లమెంట్ సభ్యులను గెలిపించి పంపించామనీ, కాబట్టి ఈ రోజు యుపిఏప్రభుత్వం ఏర్పడిందనీ, తామంతా మంత్రులుగా ఉన్నామనే భావన తమకు ఉందని అన్నారు. కానీ డైరెక్ట్గా ప్రేమ ఉందొద్దు కాబట్టి రూ.20,000 కోట్లు, రూ.30,000 కోట్లు ఇవ్వడం పద్ధతి కాదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అనౌన్స్ చేసిన ప్రోగ్రామ్స్, ఇప్పుడు లిస్ట్ఔట్ చేసిన ప్రోగ్రామ్స్ ద్వారా గతంకన్నా ఎక్కువ లిబరలైజ్ చేసుకుంటూ మేము సహాయం చేస్తామని అన్నారు. ఎన్ఆర్ఇజిపి, క్రింద రూ.3,219 కోట్లు అయితే, ఈ సంవత్సరం రూ.5,500 కోట్లు రావడానికి అవకాశం ఉందని అన్నారు. మిగిలిన వారు ప్రధానమంత్రి కూడా మన రాష్ట్రం పట్ల సానుభూతి కలిగిన వారు, యుపిఏ., ఛైర్పర్సన్ సోనియాగాంధి గారిని మన ముఖ్యమంత్రిగారు కలిసి రెండు సార్లు ఈ విషయం ప్రస్తావన చేసినప్పుడు వారు కూడా సానుభూతిగా సహాయం చేస్తామని , ఉన్నటువంటి స్కీమ్స్ ద్వారా లిబరలైజ్ చేసుకోవాలితప్ప మాకు క్యాష్ అంతసాధ్యం కాదు అన్నారు. అంతేకాకుండా, పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందనేది కరెక్ట్ కాదు. కొంత లిబరలైజ్ చేసుకోవడానికి రాష్ట్ర నిధుల్లో అన్ని కార్యక్రమాలు అమలుచేయడంకంటే, రాష్ట్ర నిధులు ఉపయోగించి కేంద్రం ప్రైవేట్ పెట్టుబడుల నుండి అవకాశం ఉన్నంతవరకూ ఎక్కువ నిధులను సాధించడానికి ప్రయత్నం చేయడం సబబైన మార్గం. మరొకసారి ఆ ఆలోచన చేద్దాము. బడ్జెట్లో మనకు వచ్చిన మ్యాచింగ్ షేర్ క్రింద రూ.1,199 కోట్లు కేటాయించాము. ఒరిజినల్గా రూ.1700 కోట్లు వస్తుంది. ఇవన్నీ కలిపితే

కేంద్రం నుండి రూ.3,536 కోట్ల నిధులు లభిస్తాయి. ఇవి కాక, రూ.8,800 నేరుగా వివిధ శాఖలకు, ఇందాక చెప్పి నట్లు నిధులు లిబరైజ్ చేసుకొని చూస్తే, షుమారు 2009-2010 సంవంత్సరాలలో ప్రణాళిక క్రింద రూ.49,000 కోట్లు రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. జిఎస్‌డిపి, బాగా పెరిగితే అప్పు పెరిగే అవ కాశం ఉంది. దానితో లింక్‌అయి ఉంది కాబట్టి అది బాగా పెరిగితే అప్పు కూడా పెరగడానికి ఆస్కారం ఉంది.

రాష్ట్ర వార్షిక బడ్జట్‌లో సంఖ్యాపరంగా చూస్తే, ప్రతి సంవత్సరం మేము చేస్తున్న అప్పు గతంతో పోలిస్తే తక్కువ కూడా. ఏ సంవత్సరం ఎంత ఉందనే పర్సంటేజ్ నేను ఇస్తాను. ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందుతున్నప్పుడు బడ్జట్‌లో అప్పు పెరగడం సహజం. 1994-95లో జిఎస్‌డిపిలో 18.46 శాతం ఉన్న అప్పు తరువాత అంటే, 2003-04 సంవత్సరానికి రాష్ట్ర మొత్తం అప్పు జిఎస్‌డిపిలో 30.93 శాతానికి పెరిగింది. 1994-95లో 18.46 శాతానికి ఉంది. అక్కడి నుండి 2003-04లో వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి రాష్ట్ర పరిపాలన అప్పగించేనాటికి దానిని తిరిగి తగ్గించే ప్రయత్నం మొదలుపెట్టారు. 2008-09లో సవరించిన అంచనాల ప్రకారంగా 24.91 శాతం మాత్రమే. Yearwise comparision of debt to GSDP., చూసినట్లయితే, ఇక్కడ అందరూ బాగా పరిజ్ఞానం కలిగినవారు కాబట్టి ఇదంతా సంవత్సరవారీగా తీసుకున్నాము. దానిని చెబుతాను. 1994-95 అప్పు రూ.12,721 కోట్లు , జిఎస్‌డిపి రూ.68,923 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ చూస్తే, రూ.18.46 , 2003-04లో అప్పు రూ.58,770 కోట్లు, జిఎస్‌డిపి రూ.1,90,012 కోట్లు, పర్సంటేజ్ 30.9 శాతం, 2004-05లో రాజశేఖరరెడ్డిగారు పరిపాలనలోకి వచ్చారు. అంటే కొంత వారు , వీరు . ఎన్నికల ముందు ఉన్న ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు, పథకాలు తయారుచేస్తే, ఎన్నికలు కాగానే మార్పు చేయడం సహజం. 2004-05లో అప్పు రూ.66,393 కోట్లు, జిఎస్‌డిపి రూ.2,11,202 కోట్లు, పర్సంటేజ్ 31.35 శాతం. 2005-06 నుండి అప్పు రూ.70,405 కోట్లు, జిఎస్‌డిపి రూ.2,39,683 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ 29.38 శాతం. 2006-07 నుండి అప్పు రూ.75,421 కోట్లు, జిఎస్‌డిపి రూ.2,77,266 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ 27 శాతం. 2007-08 నుండి అప్పు రూ.92,465 కోట్లు, జిఎస్‌డిపి రూ.3,71,229 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ 24.91 శాతం. 2008-09 రివైజ్డ్ ఎస్టిమేట్స్ చూస్తే అప్పు రూ.92,465 కోట్లు, జిఎస్‌డిపి రూ.3,71,229 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ 24.91 శాతం. 2009-10 బడ్జట్ ఎస్టిమేట్స్ చూస్తే తెచ్చు కోబోయే అప్పు అంచనా ప్రకారంగా రూ.1,10,093 కోట్లు, జిఎస్‌డిపి రూ.4,83,052 కోట్లు, పర్సంటేజ్‌వైజ్ 26.96 శాతం. జిఎస్‌డిపికి మనం తెచ్చే బారోయింగ్స్‌కి అంతర్జాతీయంగా ఒక సమన్వయం ఉంది. జిఎస్‌డిపి ఆదాయం పెరిగినకొద్దీ అప్పు శాతం పెరిగుతుంది. తగిన స్టాండర్డ్‌కి చూస్తే, త గ్గుతుంది. దీనిలో కూడా ఆదాయం పెరుగుతూ వచ్చినా పర్సంటేజ్‌వైజ్ చూస్తే, క్రమక్రమంగా ఈ భారాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేశాము. ఒకవైపు రెసిషన్ ఉన్న సమయంలో కూడా మరీ ఉన్నంతలో మ్యానేజ్ చేశాము. మరొక ప్రధానమైన సూత్రం ఉంది. అప్పు తెస్తే దీనిని దేనికి ఖర్చు పెట్టామనేది చూడాలి. రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ కోసం ఖర్చు పెట్టడం శాస్త్రీయమైన పద్ధతి కాదు. ఆర్థిక వ్యయ నిర్ధారణని ఎవరూ అంగీకరించరు. తెచ్చిన అప్పు పెట్టుబడిగా పెట్టి మూలధనంగా వాడితే అది శాస్త్రీయమైన పద్ధతి. ప్రపంచ ఆర్థికవనరులు కూడా చూపితే కేంద్ర ప్రభుత్వం, మన రాష్ట్రం, లెఫ్టిస్ట్ పార్టీలు రాజ్యాలేలే చోట ఒకటే సూత్రం, తెచ్చిన అప్పును మనం ఆస్థుల పంపకానికి చేయాలి. కానీ జీతాల కోసం, భత్యాల కోసం, సంపద కోసం ఖర్చు పెడితే అది సరైన పద్ధతి కాదు. అంతేకాకుండా, 5 సంవత్సరాల కాలంలో మేము అప్పు తెచ్చిన ప్రతీ రూపాయి ఆస్థిగా మార్చాము. కాబట్టి అప్పుల గురించి ఆందోళన అవసరం లేదు. 2004-05 నుండి 2008-09 వరకూ దాదాపు రూ.33,717 కోట్లు అప్పుగా తెచ్చాము

సా. 5.50

అధ్యక్షా, ఇదే కాలంలో అంటే 2004-05 నుండి 2008-09 వ సంవత్సరం వరకు ప్రభుత్వం మూలధన వ్యయంలో రూ.49451కోట్లు ఆస్తులను సృష్టించింది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఈ ప్రభుత్వం అప్పు తెచ్చింది రూ.33717కోట్లు అయితే ఆస్తులు క్రియేట్ చేసింది రూ.49451 కోట్లు. 2000 సంవత్సరం నుండి 2004 వ సంవత్సరం వరకు అంటే 5 సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.34865 కోట్లు అప్పు తెచ్చి దానిలో కేవలం రూ.15853కోట్లు మాత్రం ఆస్తులకు ఉపయోగించింది. మిగిలిన రమారమి రూ.20000 కోట్లను రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. ఇది సరైన పద్ధతి కాదని గుర్తించి దానిని సవరించేదానికి అప్పుగా తెచ్చిన ప్రతి రూపాయిని ఆస్తులను పెంచడానికి వినియోగించామనే విషయాన్ని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, దీనిలో చాలా డేటా ఉంది. నెట్ బారోయింగ్స్, క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఆఫ్ నెట్ బారోయింగ్స్, ఇయర్-వైజ్ గా పెర్సెంటేజ్ ఆఫ్ నెట్ బారోయింగ్స్, రెవెన్యూ డెఫిసిట్ / సర్‌ప్లస్ అలాగే ఇయర్-వైజ్‌గా ఇంటరెస్ట్ పేమెంట్స్ వంటి కావలసినంత డాటా ఉంది. గౌరవ సభ్యులందరూ వీటిని చూడాలని కోరుతున్నాను. మీ దృష్టిని ఆకర్షించేందుకు రెండు, మూడు ఉదాహరణలు మాత్రం చదివి వినిపిస్తాను. 1994-95 సంవత్సరాల నుండి వరుసగా లోయెస్ట్‌గా ఉన్న సంవత్సరాల గురించే చెపుతాను. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా లోయెస్ట్‌గా ఉన్న సంవత్సరాల గురించి మాత్రమే చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. హైయస్ట్‌గా ఉన్న దాని గురించి చెప్పను. 1996-1997 లో నెట్ బారోయింగ్స్ రూ.2055.52 కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ కేవలం రూ.131.38కోట్లు. పెర్సెంటేజ్ వైజ్‌గా చూస్తే 6.39 శాతం. రెవెన్యూ డెఫిసిట్ రూ.3199.04 కోట్లు. అలాగే, 1998-99 వ సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రూ.3935.77కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.1385.24కోట్లు. పర్సెంటేజ్ వైజ్‌గా చూస్తే 35.02 శాతం. రెవెన్యూ డెఫిసిట్ రూ.2684.05కోట్లు. ఇలా క్రమక్రమంగా తగ్గుతూ వచ్చింది. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 2005-06 సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రూ.4014.35 కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.7661.68కోట్లు. పర్సెంటేజ్ వైజ్‌గా చూస్తే 190.86 శాతం. రెవెన్యూ డెఫిసిట్ రూ. 64.11కోట్లు. 2006-07 సంవత్సరంలో నెట్ బారోయింగ్స్ రూ.5013.89కోట్లు అయితే క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ రూ.9904కోట్లు. పర్సెంటేజ్ వైజ్‌గా చూస్తే 197.53 శాతం. రూ.2807.07కోట్లతో రెవెన్యూ సర్‌ప్లస్‌తో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఈ విధంగా టర్న్ చేయకలిగాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అధ్యక్షా, నాకు గుర్తుండి 1993-94 వ సంవత్సరంలో నేను ఆర్థికా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.238కోట్ల రెవెన్యూ సర్‌ప్లస్‌తో బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దరిమిలా ఈ మధ్య కాలంలో రెవెన్యూ డెఫిసిట్ తప్ప ఒక్క రోజు కూడా సర్‌ప్లస్ రాలేదు. మరల ఈ ప్రభుత్వం 2006-07 సంవత్సరానికే రెవెన్యూ సర్‌ప్లస్‌ను గణనీయంగా సాధించకలిగింది. అధ్యక్షా, 2007-08 వ సంవత్సరంలో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.158.97కోట్లుగా ఉంటే 2008-09 వ సంవత్సరంలో రెవెన్యూ సర్‌ప్లస్ రూ.2066.91 కోట్లకు చేరింది. ఇంత మెల్ట్ డౌన్ సిట్యుయేషన్‌లో కూడా 2009-10 సంవత్సరానికి బడ్జెట్ అంచనా ప్రకారం రెవెన్యూ సర్‌ప్లస్ రూ.2406.53 కోట్లుగా ఉండగలదనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

కేవలం ఆర్థిక క్రమశిక్షణను పాటించడం వల్ల ఇది సాధ్యమైంది తప్ప ఏదో అద్భుతాలను సృష్టించడం కాని, అర చేతిలో వైకుంఠం చూపించడం కాని కాదు. ఈ అంకెలన్నీ అందరి దగ్గర అందుబాటులో ఉన్నవే కాని ఏదో ప్రత్యేకంగా నా సొంత ఖాతా నుండి తీసుకువచ్చింది కాదు. ఇవన్నీ కూడా పబ్లిక్ డాక్యుమెంట్ల నుండి చదివి వినిపిస్తున్నాను. కేవలం 2008-09 సంవత్సరానికి మాత్రమే కాకుండా 1994-95 సంవత్సరం నుండి కూడా బడ్జెట్ కంటె అప్పులు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఆ శాతాన్ని క్రమక్రమంగా తగ్గించి 11.6 శాతానికి త గ్గించాము. 2003-04 సంవత్సరంలో అప్పులు బడ్జెట్ కంటే 35 శాతం ఎక్కువగా ఉంటే 2009-10 వ సంవత్సరంలో అప్పుల కంటె బడ్జెట్ 6.30 శాతం మాత్రమే ఎక్కువగా ఉందనే విషయాన్ని మనవి చేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

I am sure, గౌరవసభ్యులందరూ దీనిని అ ప్రెసియేట్ చేస్తారనుకుంటున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అలాగే, Year –wise comparison of Budget and Debt.

మిస్టర్ ఛైర్మన్ : సభ్యులందరికి జీతాలు సమానంగానే వచ్చినా ఒకాయనేమో కారు కొన్నాడు. మరొకాయనేమో కారు అమ్మేశాడు.

(నవ్వులు)

డా. కె. రోశయ్య : అధ్యక్షా, నేను చెప్పే కథ ఇంతకు ముందు కూడా సభలో చెప్పాను. ఒక తండ్రికి ఇద్దరు కొడుకులుంటే తండ్రి వారిద్దరికి చెరొక 5 ఎకరాల మాగాణి పంచి ఇచ్చాడు. మామూలుగా మొదటి కొడుకు తాను, తన భార్య కష్టపడి పొలంలో మట్టి పిసికి, శ్రమ చేసి పంట పండించడం ద్వారా ప్రతి సంవత్సరం అదనంగా అర ఎకరం పొలం కొంటూ వచ్చాడు. కాని రెండవ కొడుకు మాత్రం కొంచెం జలసాలకు అలవాటుపడి ప్రతిరోజు ఉదయం 11 గంటలకు కాని నిద్ర లేచేవాడు కాదు. నిద్ర లేచిన తరువాత త్రిఫైవ్ సిగరేట్ త్రాగేవాడు. సాయంత్రం 6 గంటలు అయిన తరువాత ఒక రిక్షా ఎక్కి ఎక్కడెక్కడో తిరిగి అర్ధరాత్రికి కాని ఇంటికి చేరేవాడు కాదు. రిక్షా దిగిన తరువాత వెనుకకు పంపించకుండా పర్మినెంట్‌గా రిక్షా అతనిని తన దగ్గరే ఉంచుకునే వాడు. ఇలా, మొదటి కొడుకు ప్రతి సంవత్సరం అదనంగా అర ఎకరం కొనుక్కుంటూ పోతే, రెండవ కొడుకు ఏమో ప్రతి సంవత్సరం ఎకరం చొప్పున అమ్ముకుంటూ తండ్రి ఇచ్చిన 5 ఎకరాలు పోగొట్టుకొని చివరికి ఖాళీ చేతులతో ఇంటికి వచ్చాడు.

(సభలో నవ్వులు)

కాబట్టి కుటుంబ నిర్వహణ ఎలా ఉంటుందో, ప్రభుత్వ నిర్వహణ కూడా అలానే ఉంటుందనే విషయం రాజకుమారి గారికి కూడా తెలుసు.

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, తమిళ హీరో శివాజీ గణేశన్ గారి అబ్బాయి ప్రభు దగ్గరకు అక్కడ క్రికెట్ మాచ్ జరుగుతుంటే అసోసియేషన్ వాళ్లు డొనేషన్ కోసం వెళ్లారు. వెళ్లితే వాళ్ల అబ్బాయి రూ.50 లక్షలు డొనేట్ చేశారు. మరల అదే టీమ్ శివాజీ గణేశన్ గారి దగ్గరకు వెళ్లి మీరు కూడా డొనేషన్ ఇవ్వండని అడిగితే ఆయన రూ.10 లక్షలు ఇచ్చారు. అదేంటి సార్, మీ అబ్బాయి గారు రూ.50 లక్షలు ఇచ్చారు. మీరు రూ.10 లక్షలే ఇస్తున్నారంటే He is the son of a rich fellow and I am the son of a poor fellow అని అన్నాడంట.

(సభలో నవ్వులు)

అందుచేత, ఇంత బడ్జెట్ వచ్చిన తరువాత ఈ రిచ్‌నెస్‌లో నుండి ప్రభుత్వం ఎంతైన దాచిపెట్ట వచ్చు, ఎంతైనా ఖర్చు పెట్టవచ్చు.

సా. 6.00

గతంలో రాష్ట్రం కరువుకాటకాలతో ఉన్నప్పుడు మా ప్రభుత్వం రాష్ట్రాన్ని నడపడం వేరు, ఇప్పటి పరిస్థితులలో మీరు నడపడం వేరు. ఇప్పుడు ప్రభుత్వాన్ని ఎవరైనా నడపగలరు. ప్రకృతి కూడా మీకు సహకరించింది. ఇందులో పెద్దగా కష్టపడాల్సింది ఏమీ లేదు.

శ్రీ కె. రోశయ్య : మీరు కరక్ట్‌గా క్లోజ్ చేశారు. ఇటువంటి పరిస్థితులలో ఎవరైనా నడపగలరని మీరన్నారు. ఆ నడపడంలో మీరు పనికిరారు, మేమైతే కరక్ట్‌గా పని చేస్తామని ప్రజలు అనుకున్నారు. అధ్యక్షా, వారు చెప్పిన సూచన కూడా కరక్టే. రిలయన్స్ కంపెనీ వారు తమ బిజినెస్ యాక్టివిటీస్‌ను ఎంతగా పెంచుకుంటున్నారో మనం చూస్తున్నాం. వారి యాక్టివిటీస్ గురించి విన్నప్పుడు నేను చాలా ఆశ్చర్యపోయాను. రిలయన్స్ ఫ్రెష్ అంటూ కూరగాయలు అమ్ముతుంటే బండ్ల మీద కూరలమ్ముకునే వాళ్లు లబోదిబోమన్నారు. అంతటితో ఆగితే ఫరవాలేదు. క్షవరశాల పెట్టాలని ఆలోచించారుట. ఆఖరికి ఎవరో పెద్దలు ఎవరినీ బతకనిచ్చేట్లు లేవని చెబితే వాళ్లకు చెప్పుల షాపులు పెడదామని సెకండ్ థాట్ వచ్చిందిట. అయితే ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో దానిని బాన్ చేశారట. ఆ కంపెనీ వారికి డబ్బులు లేకకాదు, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకు ని బిజినెస్‌ను పెంచుకుంటున్నారు. పదిమందికి ఉపాధిని ఇస్తున్నారు. తమ సంపాదన కూడా పెరుగుతోంది.

ఒకసారి నేను బిర్లాగారు బొంబాయిలో ఉన్నప్పుడు ఒకసారి వారిని కలవడానికి వెళ్లాను. ఇంట్లో ఏమీ శబ్దాలు లేవు, మనుషులు లేరు, ఒక చిన్న కర్ర కుర్చీ, చిన్న టేబుల్ ఉన్నాయి. ఇతనెవరో మామూలు మనిషి, బిర్లాగారు లోపల ఉన్నారనుకున్నాను. కానీ, ఆయనే బిర్లాగారు. నేను ఆశ్చర్యపోయాను. ఆయన what is the matter అన్నారు. "I am talking to you" అంటే నేను షాక్ అయ్యాను. నేను వారితో అడిగాను, ఇంత సంపద కలిగి ఉండి ఈ కుర్చీ ఏమిటి అన్నాను. The property does not belong to me. I am only a Trustee for the property. ట్రస్టీ గా ఇంతకంటే సౌకర్యాలకు నాకు అర్హత లేదన్నారు. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కూడా అన్ని జాగ్రత్తలు తీసుకొని నడపడానికి ప్రయత్నం చేశాము. గతంలో ఉన్నవారు వారి పద్ధతిలో కృషి చేశారుగానీ, రిజల్టు రాలేదు.

అధ్యక్షా, ఇయర్‌వైజ్‌గా బడ్జెట్ మరియు డెట్ చూసుకుంటే చాలా వివరాలు ఉన్నాయి గానీ, రెండు మూడు మాత్రమే చెబుతాను. 2003-04టోటల్ ఎక్స్‌పెండిచర్ రూ.43,480కోట్లు. ఈ రోజు ఒక లక్షా మూడువేల కోట్లు. అంటే ఎంత పెరిగిందో ఆలోచించండి. ఆ మోతాదులో పన్నులు పెంచామా మేము. కానీ డబ్బు ఎలా

వచ్చింది. పక్క దారిలో పోయే డబ్బును దారి మళ్లించి, ఉన్నవాటిని స్ట్రెంగ్తెన్ చేసి ప్రజలలోకి తీసుకురావడం, వారిపై భారం పడకుండా జాగ్రత్తగా చూడడం వల్లనే సంపద పెరిగింది. 2003-04లో రూ. 43,480కోట్లు బడ్జెట్ అయితే డెట్ రూ.53,770 కోట్లు. Increase of debt over budget 35.17 percent. 2007-08లో బడ్జెట్ రూ.80,997కోట్లు అయితే డెట్ రూ.82,479కోట్లు. Percent wise debt burden over the budgetary figure. 2008-09లో రెసిషన్ ఉన్న సమయంలో కూడా రివైజ్డ్ ఎస్టిమేట్స్ ప్రకారం1.73ఎక్సెస్ ఉన్నది. 2009-10లో6.38 శాతం ఉన్నది. గత సంవత్సరాలతో పోల్చి చూసుకున్నప్పుడు 27,35,16,18 ఇలా ఉన్నాయి. FRBM గతంలో లేదు. మేము వచ్చిన తరువాత దానిని చట్టం చేసి దానికి లోబడి సర్‌ప్లస్ తీసుకువచ్చాము. అలాగే ఫిజికల్ డెఫిసిట్ FRBM పెట్టిన రెండేళ్ల కంటే ముందుగానే చేయగలిగాము. ఇవన్నీ ఆర్థికరంగంలో క్రమశిక్షణ పాటిస్తూ ఉన్నందువల్ల చేయగలిగాము. ఇంటిముందు వాటర్ టాప్ ఉంటుంది. మునిసిపల్ వాటర్ వస్తుంటే టాప్‌లోకి ఎంతవస్తుంది, ఎన్ని ఇంచెస్ పైప్ ద్వారా వస్తుంది, ఎంత డెప్త్ ఉండాలి అనేది చూసుకొని, ఫస్ట్ ఫ్లోర్‌కి, మిగతా చోట్లకి పంప్ చేసుకుంటే ఫరవాలేదు. ఇన్‌ఫ్లో చూడకుండా ఆన్ చేస్తే మోటార్లు పాడైపోతాయి. It is a matter of regulation. మా ఆర్థిక శాఖ అంటే చాలామందికి కోపం. మావాళ్లకు కూడా. ఎందుకంటే ఏమీ తొందరగా శాంక్షన్ చెయ్యమని. ఉంటే ఇవ్వచ్చు. నా ఆప్తమిత్రులు, సహచరులు కూడా నువ్వు మరీ పిసినారిగా ఉంటావెందుకయ్యా, డబ్బడిగితే లేదంటావు అని అంటారు. వాళ్లు అనడం సహజం, కానీ నేనలా వ్యవహరించడం నా కర్తవ్యం .

శ్రీ దాడి వీరభద్రరావు : అందుకే కదా కౌన్సిల్ కట్టడానికి డబ్బులడిగితే లేవన్నారు.

( సభలో నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : మామూలుగా మా పీరియడ్‌లో తెచ్చిన అప్పు కంటే ఆస్థులు ఎక్కువగా చేశాము. 2007-08 and 2008-09 సంవత్సరాలలో కేవలం 9 శాతం నిధులను మాత్రమే అప్పు ద్వారా తెచ్చిన సొమ్మును ఖర్చు చేసింది మా ప్రభుత్వం. మిగతాదంతా కాపిటల్ ఎక్స్‌పెండిచర్ ఖర్చు పెట్టడం జరిగింది. అధ్యక్షా, మరొక స్టేట్‌మెంట్ year-wise comparison of expenditure to net borrowings: మనం ఎంత బారో చేశాము అందులోనుండి percentage of expenditure చెబుతాను. వేస్ అండ్ మీన్స్‌కు ఆరోజులలో అవకాశముండేది. ఆ అవకాశాన్ని వాడుకున్నారు. ఓవర్ డ్రాఫ్టకి అవకాశముండేది. దాన్ని వాడుకున్నారు. కానీ ఇప్పటికీ ఓవర్ డ్రాఫ్టకి అవకాశమున్నా, మరీ ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడితే మేము గర్వంగా చెప్పుకుంటున్నాము, వేస్ అండ్ మీన్స్‌కి గానీ, ఓవర్ డ్రాఫ్టకి గానీ ఎన్నడూ ఒక్క రూపాయికూడా తీసుకురాలేదు. కానీ గతంలో అవకాశమున్నది. తప్పని నేనడం లేదు.

Statement of expenditure excludes in ways and means

| Year | Expenditure (Amt in Crores) | Net Borrowings (Amt in Crores) | Percentage over borrowings |
|---|---|---|---|
| 2004-05 | 45,747 | 7,623 | 17% |
| 2005-06 | 48,628 | 4,014 | 8 % |
| 2006-07 | 56,502 | 5,014 | 9 % |
| 2007-08 | 74,671 | 7,079 | 9 % |
| 2008-09 (revised) | 89,208 | | 11 % |

2009-10 Budget estimate Rs.104085 Crores, estimated borrowings are Rs.16,291 Crores and borrowings 16%.

సా. 6.10

ప్రపంచవ్యాప్తంగా నేడు ఎంతో విపత్కర పరిస్థితి ఉన్నది. అన్ని రాష్ట్రాలతో పోల్చి చూడదల్చుకున్నప్పుడు.... చాలా డేటా ఉన్నది. క్లుప్తంగా చెబుతాను. అమెరికా లాంటి దేశాలలో మైనస్ గ్రోత్ , యు.కె.లో మైనస్ గ్రోత్. చైనా మరియు మరొక చిన్న దేశం మినహా అన్ని దేశాలలో మైనస్ గ్రోత్ ఉన్నది. కేంద్ర ప్రభుత్వం సమర్థవంతమైన నాయకత్వంలో పని చేస్తోంది కాబట్టి మనం మైనస్ జాబితాలోకి వెళ్లలేదు. అయితే గ్రోత్ గతంలో కంటే తగ్గిందనే వాదన వినిపించింది. గత సంవత్సరం ఉన్న పర్సంటేజ్ హైలో ఉంటే ఈ సంవత్సరం కొద్దిగా తగ్గినా ఎంతో తగ్గినట్లు కనబడుతుంది. ఇదెలా ఉంటుందంటే – ఇద్దరు పిల్లల్లో ఒకతనికి 90 శాతం మార్కులు వచ్చి డిస్టింక్షన్‌లో పాసయ్యాడు. రెండవ పిల్లవాడికి 10 మార్కులు వచ్చాయి. మళ్లీ పరీక్ష వ్రాస్తే 97 కి 95 వస్తే, 10 మార్కులు వచ్చిన పిల్లవాడికి 20 వచ్చాయి. అంటే పది మార్కులు వచ్చిన పిల్లవాడికి ఇరవై వచ్చి 100% అయింది. ఇదే లెక్కలలో ఉన్న కిటుకు. మామూలు లెక్కల్లో 100 బై చేస్తే ఒక రకంగా ఉంటుంది. తక్కువ వచ్చినవాళ్లకు చేస్తే ఇంకా ఎక్కువ కనబడుతుంది. అందువల్ల అలా కాకుండా మామూలు బడ్జెట్ అంచనాని రూ.78,964కోట్లు అంచనా వేశాం. కేంద్ర ప్రభుత్వం పన్నులు, గ్రాంట్లు అన్నీ చూపించాం. ఎక్కువ చెప్పి మిమ్మల్ని విసిగించం. ఒకటి రెండు మాటలు మీకు వివరించే ప్రయత్నం చేస్తాను.

జలయజ్ఞం క్రింద మొత్తం చిన్నా పెద్దా అన్నీ కలుపుకొని 81 ప్రాజెక్టులని ఒక కోటి 76 లక్షల అంచనాతో మొదలు పెట్టడం జరిగింది. ఇందులో 5 సంవత్సరాలలో నలభైవేల కోట్లు ఖర్చు చేయడం జరిగింది. మిగిలినది వచ్చే 5 సంవత్సరాలలో ఖర్చు చేయడం జరుగుతుంది. అందుకనుగుణంగా ఈ సంవత్సరం బడ్జెట్‌లో రూ.17,800కోట్లు కేటాయించాము. ఆర్థిక మాంద్యంవల్ల ఆదాయంలో పెద్దగా పెరుగుదల లేనప్పటికీ మాకున్నటువంటి ప్రాధాన్యతా రంగం ఇరిగేషన్ కాబట్టి దాని వన్నె తగ్గకుండా చేశాం. అంతేకాకుండా ఆర్థిక మాంద్యం ప్రభావం కొద్దిగా తగ్గి రాబడిలో వృద్ధిని చూడగలిగితే ఈ రంగానికి రాబోయే సంవత్సరాలలో మరింతగా ఖర్చు పెడతాం .

( ట్రెజరీ బెంచెస్ వైపునుండి హర్షధ్వానాలు)

చాలామంది జలయజ్ఞం కాదు ధన యజ్ఞం అని, ఇది కేవలం అవినీతి కోసం పెట్టారని, ధన సంపాదన కోసం పెట్టారని చాలా రకాలుగా అన్నారు. అలా కాకాండా భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకొని అత్యంత సాహసవంతమైన నిర్ణయం శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డి చేశారని శ్లాఘించినవారున్నారు. ఆ మాటకొస్తే పురాణాలలో భగవంతుడైన శ్రీరామచంద్రుని కూడా తప్పు పట్టిన వాళ్లున్నారు. సీతామాత మహాపతివ్రత అని తెలిసినప్పటికీ ఎక్కడో లంకలో ఉన్న సీతమ్మను తీసుకువచ్చి ఇంటిలో పెట్టుకొన్నాడు అని ఎవరో అంటారని అగ్ని ప్రవేశం చేయించాడు. అవి ఆనాటి పరిస్థితులు. సరే ఈ అవినీతిని మాకు అంటగట్టి మొన్న జరిగిన ఎన్నికలలో లబ్ధి పొందాలని ఎంతో ప్రయత్నం చేశారు. కొత్తగా చెప్పేదేమీలేదు. అన్ని పథకాలు అమలులో ఉన్నాయి. రెండు రూపాయలకి కిలో బియ్యం పథకం స్వర్గీయ శ్రీ రామారావుగారు ప్రవేశ పెట్టారు. దరిమిలా వారిని పక్కకు తప్పించిన తరువాత దాన్ని రూ. 350కు పెంచారు. చివరికి రూ.5.25లు చేశారు. ఒకప్పుడు చంద్రబాబు గారు – ఇది నా అంతట నేను చేసింది కాదు, అసలు ఈ విధంగా ఇవ్వడం నాకిష్టం లేదు, కానీ ఎక్కడకి వెళ్లినా ప్రజలు అడుగుతున్నారని ఇస్తున్నాం అని స్వయంగా అయనే అన్నారు.

(ప్రతిపక్షసభ్యులనుండి అంతరాయం)

1983-84వ సంవత్సరంలో రైస్ సబ్సిడీకి రు. 88కోట్లు మాత్రం కేటాయించారు. అప్పట్లో మార్కెట్ రేటు రూ.2.30పైసలు, 2.30, 2.40, నాణ్యమైన బియ్యం రూ.2.70పై ఉండేది. ముతకబియ్యం రూ.2.00 ఇస్తే సబ్సిడీ రు. 88 కోట్లు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లి) : అధ్యక్షా, ఇవాళ కిలో బియ్యం సూపర్ బజార్లలో కిలో రూ.45/-, 38/- ఒక్కోరకం ఒక్కో రేటు ఉన్నది. ఏదేమైనా రూ. 30/-పైన ఉన్నది. సామాన్యులు కొనేటట్లుగా లేదు.

శ్రీ కె. రోశయ్య : బాగా గుర్తుచేశావమ్మా, అంటే అప్పట్లో కిలో బియ్యం ధర రూ. 2.30/-, 2.75/- ఉన్నప్పుడు, ప్రభుత్వం రేషన్ షాపుల్లో కిలో రెండు రూపాయలకు ఇచ్చారు. పాతబియ్యం, సన్న బియ్యం ఒక్క వెరైటీ మాత్రం పంట తక్కువగా ఉంది. బిపిటీ, సోనామసూరి కేవలం నాలుగు జిల్లాలలో మాత్రమే పండుతుంది. దీన్ని పండించడానికి రైతులు అంత సుముఖంగా లేరనేది కూడా మనం ఆలోచించాలి. ఇందులో తీపిదనం ఎక్కువ కావడం వల్ల త్వరగా పురుగు అటాక్ చేస్తుంది. అన్ సీజనల్‌గా పంట చేతికివస్తే నూకు ఎక్కువ అవుతుంది. అందుకని మనమందరం రైతు పక్షాన ఆలోచించాలి. రైతు కష్టపడి పండించే పంటకి, ఏ పంట వేస్తే ఎక్కువ నాలుగు రూపాయలు అదనంగా వస్తుందని చూస్తాడు గానీ, నన్నపనేని రాజకుమారిగారికి ఈ రకం కావాలి, పువ్వాడ నాగేశ్వరరావుగారికి ఇంకో రకం కావాలి, రోశయ్యగారికి మరో రకం కావాలి అని చూసి మనం ప్రిఫర్ చేసే వెరైటీ వేస్తే ఆ రైతు నెత్తిన చెంగేసుకోవాల్సిందే. అతనెప్పుడూ తన ఆదాయాన్ని చూసుకొని ఏది ఎక్కువ long time వస్తుంది, ఏది త్వరగా రెండో పంట వేసుకోవడానికి వస్తుంది, ఏ పంట వెసుకుంటే నికర ఆదాయం వస్తుందనేది చూసుకుంటాడు. ఇటీవల వాడకం తగ్గిందని కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, రైస్ మిల్లర్లతో కలిసి మాట్లాడి రైతు బజార్లు, మార్కెట్ యార్డులలో కొన్ని పాయింట్లు ఓపెన్ చేసి బియ్యాన్ని తక్కువ ధరకు అందివ్వడం జరుగుతోంది. సెక్రటేరిట్‌లో కూడా ఒకటి పెట్టడం జరిగింది. అయితే ఒక మాట ఉన్నదేమంటే అన్ని బజార్లలో కూడా దొరకాలని, అసలు రెండు రూపాయలకు కిలో బియ్యం ఎక్కడిస్తారండీ – కార్డు ఉండి, నోటిఫైడ్ షాపుకి వెడితేనే ఇస్తారా? నా దగ్గర కార్డు ఉందని ఏ బియ్యం షాపులోకి వెళ్ళినా ఎవరూ ఇవ్వరు కదా. అలాగే లిమిటెడ్ నెం. ఆఫ్ షాప్స్ పెట్టి, ప్రిఫర్డ్ వెరైటీస్ అందిస్తున్న ప్రదేశానికి వెడితే, తప్పకుండా ఇస్తారు. కానీ బయట మనందరి మధ్య వినపడుతున్న మాట ఏమిటంటే, ఓపెన్ బజార్లో నేను అనకూడదు, రూ. 30, 35, 40 రూపాయలుగా ఉందనీ, దానికి నేను కాదనడం లేదు. ఈ ప్రిఫర్డ్ వెరైటీస్ ప్యాక్ చేసే సిస్టమును బట్టి, చాలా నైస్‌గా ప్యాక్ చేస్తే ...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, సూపర్ బజార్ గానీ, హెరిటేజ్ గానీ, ఏదైనా వ్యాపార సంస్థలకి రేటు ఉంటుంది, కానీ ప్రత్యేకించి హెరిటేజ్ సంస్థలకి ఎక్కువ ఉంది.

(అంతరాయం)

సా. 6. 20

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత, జిఎస్‌డిపి పెరిగిందని, తలసరి ఆదాయం పెరిగిందని, వ్యక్తుల ఆర్థిక స్థోమతు మేమే పెంచామని, పేద వారిని పేదరికం నుండి బయటకు తీసుకుని వచ్చామని రకరకాలుగా చెపుతున్నారు. గతంలో ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పావర్టీ చాలా ఉంది, కాబట్టి పూరెస్టు

ఆఫ్ ద పూర్‌కు మేలు చేకూర్చాలనే ఉద్దేశ్యంతో రెండు రూ.ల కిలో బియ్యం పథకాన్ని తీసుకుని వచ్చారు. మరి ఈవేళ ఇంత ఆర్థికంగా ప్రజల్ని మెరుగుపరిచామని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం రెండు కోట్ల మందికి రెండు రూ.ల కిలో బియ్యం పథకాన్ని పెట్టవలసిన పరిస్థితిని ఎందుకు కల్పించింది? అంటే పావర్టీని మీరు పెంచినట్లా? తగ్గించినట్లా? యూ ఆర్ అగ్రీయింగ్ పావర్టీని మీ ప్రభుత్వ హయాంలో ఈ అయిదేళ్లలో కూడా మీరు బాగా పెంచారని. పెంచడం వల్లనే ఈవేళ మీరు తిరిగి రెండు రూ.ల కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టవలసిన పరిస్థితి ఏర్పడింది. రిజల్టు ఓరియంటెడ్ అంటున్నారు. ఎక్కడ ఉంది రిజల్టు ఓరియంటెడ్? బజారులో నిత్యావసర వస్తువుల్ని కొనుక్కోలేని పరిస్థితికి మీ ప్రభుత్వం తీసుకుని రావడం జరిగింది. కాబట్టి మీరు పావర్టీ పెంచారు తప్ప, తగ్గించలేకపోయారు.

శ్రీ కె. రోశయ్య : సార్, ఎవరి పీరియడ్‌లో ఎంత పెరిగింది అనే వివరాలు ఇస్తాను. అప్పుడు మీరు పావర్టీ తగ్గిందని అంటారో, పర్‌క్యాపిటా ఇన్‌కమ్ పెరిగిందంటారో I will provide every information.. మీరు చాలా బాగా చెప్పారు. కాదనడం లేదు. మీ మనుస్సులోని మాటను దాచుకోకుండా బాగా చెప్పారు. మనుస్సులోని మాటగానే చెప్పారు సబ్సిడీలు పనికి రావని...

శ్రీ దాడి వీరభద్రరావు : పనికి రావని అనడం లేదు. పావర్టీ పెరిగింది. బిలో పావర్టీ పీపుల్ పెరిగారు అన్న దాన్ని మీరు యాక్సెప్ట్ చేసి, మీరు రెండు రూ.ల కిలో బియ్యం పథకాన్ని అమలు చేయవలసిన పరిస్థితిని మీరు సృష్టించారు.

శ్రీ కె.రోశయ్య : మీ అండర్‌స్టాండింగ్ అది. రాష్ట్రంలో తలసరి ఆదాయం గతంలో ఎంత ఉంది, ఇప్పుడు ఎంత ఉంది అని మీకు అన్ని వివరాలు ఇస్తాను. పెరిగిందో, తరిగిందో మీరే లెక్కలు వేసుకోవచ్చు. కాని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము. పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో ఉంచుకుని జీవిత ప్రమాణాలు పెంచడానికి సహాయం చేయాలనుకున్నాము. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ విషయానికి కూడా వస్తాను. కాని ఒక్కటి రాజకుమారిగారూ, హెరిటేజ్‌లో అమ్మే రేట్లుకు నేను వ్యతిరేకం కాదు. వారు ఇష్టం వచ్చిన రేట్లకు అమ్ముకోవచ్చు. కాని ఇక్కడకు వచ్చి అంతే రేటుకు అమ్ముతాము అని అంటే ఎట్లా ఎలా? అమ్ముకోవచ్చు. వ్యాపారం చేస్తున్నప్పుడు వారు కూడా గిట్టుబాటు ధర చూచుకొని, ఎస్టాబ్లిష్‌మెంట్ ఎక్స్‌పెండేచర్ చూచుకుని అమ్ముతారు. కాని ఇంట్లో ఉన్న డబ్బు తెచ్చి నష్టపోమని ఎవరు చెపుతారు. అలా కాకుండా, సాధారణంగా .......ట్రాక్ తప్పుతోంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి: సార్ వీరభద్రరావుగాని, రాజకుమారి గాని వారు చెపుతున్న మాటలు వారివి కాదు......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సార్, ఒక చిన్న కథ చెపుతాను. ఒకసారి అక్బర్, బీర్బల్‌ను పిలిచి, మన దేశంలో భార్య మాటలు భర్తలు వింటున్నారా, భర్తలు భర్తల మాటలు భార్యలు వింటున్నారా అనే విషయం తెలుసుకోవడానికి వారిని పిలిపించండి అని చెప్పాడు. బీర్బల్ అందర్నీ పిలిచాడు. జనం అంతా వస్తారు. అప్పుడు బీర్బల్ వాళ్లతో చెపుతాడు, భార్య మాటలు వినే వాళ్లంతా ఒక సైడ్, భార్య మాటలు వినని వాళ్లు ఒక సైడ్ ఉండండని. భార్యల మాటలు వినే భర్తలంతా ఒక దగ్గరకు వస్తారు. కాని భార్యల మాటలు వినని ఒకే ఒక వ్యక్తి ఒక సైడ్ ఉంటాడు. పోనీలే ఒకడైనా

భార్య మాట వినని వాడు నా రాజ్యంలో ఉన్నాడని అక్బర్ మీసాలు మెలేస్తాడు. అక్బర్ ఆ వ్యక్తిని పిలిచి అడుగుతాడు ఏమిటి నీ రహస్యం భార్య మాట వినకుండా ఎలా ఉంటున్నావని. అప్పుడు అతను అంటాడు, ఇంట్లో నుండి నేను ఎప్పుడు బయటకు వెళ్లినా ఒక మాట చెపుతుంది, అందరూ చెప్పే సైడ్‌కు వెళ్లకుండా, నువ్వు ఇంకొక సైడ్ ఉండమని. నేను అందుకే అందరూ ఉన్న సైడ్ కాకుండా, మరో సైడ్‌లో నిలబడ్డాను అని ......

(సభలో నవ్వులు. శ్రీమతి నన్నపనేని రాజకుమారి నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మీ గురించి మంచే చెప్పాడమ్మా ! కూర్చోండి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రెండు రూ.ల కిలో బియ్యం పథకం కాని, రాజీవ్ ఆరోగ్యశ్రీ కాని, పెన్షన్స్ కానివ్వండి లేకపోతే పూరర్ సెక్షన్స్‌కు ఇందిరా ఆవాస్ యోజన కింద ఇళ్లు ఇవ్వడం కానివ్వండి, ఇవన్నీ కూడా పేదరికం పెరిగింది కాబట్టి మేము కాని, మీరు కాని ప్రభుత్వంలో ఉన్నప్పుడు కాని ఏర్పాటు చేశారు అనే అపోహ తప్పు. ప్రజల అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి చేశామంటే, ఆ అభివృద్ధి ఫలాలు ఎవరికి దక్కాలి? ప్రజలకు దక్కాలి. ప్రజలకు అందించే ప్రయోగమే ఈ సౌకర్యాలు పెంచడం. వారి పేదరికం పెరిగింది కాబట్టి మేము ఆదుకోవడం కాదు. సాధారణంగా తండ్రి తన ఆస్తిని ఎవరికి ఇస్తాడు? పోతూ పోతూ తన బిడ్డలకు ఇస్తాడు. మంచివాడైతే దాన, ధర్మాలు చేస్తాడు. అంతేకాని సంపదను తన వెంట తీసుకునిపోడు కదా ! అలాగే ప్రభుత్వాలు కూడా ఆదాయం పెంచుకున్నప్పుడు, దాన్ని పంపిణీ చేసి, ప్రజలకు మరికొంత జీవన ప్రమాణాలు పెంచే దానికి తహతహలాడుతాయి. అది శాస్త్రీయమైనటు వంటి పద్ధతి. ఇప్పుడు ఈ రెండు రూ.ల కిలో బియ్యం పథకమే కాకుండా, వారు ప్రస్థావన చేశారు కాబట్టి, రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం విషయానికి వస్తాను. ఈ పథకం గురించి అక్కడ ఇక్కడా కూడా చాలా మంది అభినందించారు. అయితే, కొంత మంది దీన్ని తప్పుపట్టిన వారు కూడా లేకపోలేదు. బిజెపికి సంబంధించి దేశంలోనే అగ్ర నాయకుల్లో ఒకరైన వెంకయ్య నాయుడుగారు బాహాటంగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం చాలా బ్రహ్మాండంగా ఉందనే మాట చెప్పారు. అలాగే కొంత మంది, అంత స్థాయి కాకపోయినా, ఇటీవలే వచ్చిన వైస్ ప్రెసిడెంటు గాని ఎవరైనా సరే రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అభినందిస్తున్నారు. అనేక రకాలుగా ఆలోచనలు చేసి, పేద వారికి వైద్యం ఉచితంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక హాస్పిటల్స్ పెట్టింది. అందరికీ కూడా తెలుసు. సార్, పల్లెల్లో డాక్టర్లు దొరికే వారు కాదు. 1990లో నేను హెల్త్ డిపార్టుమెంట్‌ను చూసే అవకాశం వచ్చింది. అదే విధంగా మొన్న రెండేళ్లు కూడా చూశాను. మొత్తం మీద ఆ డిపార్టుమెంట్‌ను చూసే అవకాశం కల్గినపుడు, నాకు కల్గిన అభిప్రాయం ఏమిటంటే, డాక్టర్లు పల్లెల్లో ఉండటానికి ఇష్టపడరు. ఎందుకంటే వారి పిల్లల్ని కాన్వెంటుల్లో చదివించుకోవాలి. వారు హాస్పిటల్స్ పెట్టుకుంటే పది రూపాయలు రావాలి అనే లక్ష్యంతో జన సమర్థత గల పట్టణాలకు, నగరాలకు, మహా నగరాలకు లేకపోతే విదేశాలకు చాలా మంది వెళ్లిపోతున్నారు. మీరు చూడండి అధ్యక్షా, రైతులు ఎప్పుడైనా విదేశాలకు వెళ్లారా? విదేశాల్లో వేల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయి. ఆఫ్రికా దేశంలో కూడా వేలాది ఎకరాలు మనుష్యులకు ఇస్తారంట. అక్కడికి ఎవరైనా వెళ్లుతున్నారా? మన రాష్ట్రంలో కాని, దేశంలో కాని రైతులు ఎంత మంది ఉన్నారు? ఎవరైనా విదేశాలకు వెళ్లుతున్నారా?

సా. 6.30

కాని డాక్టర్ల కమ్యూనిటీలో ప్రత్యేకమైన తరహా ఏమిటంటే, వారు స్వంత డబ్బులతో చదువుకుంటే చాలా ఖర్చవుతుంది, గవర్నమెంట్ ప్రతి డాక్టరు చదువుకోడానికి సుమారు రూ.30 లక్షలు ఖర్చుచేస్తున్నారు.

ప్రైవేటుగా పిజి చేయాలంటే ప్రైవేటుగా డొనేషన్లు ఇచ్చి సుమారు రూ.1కోటి వరకు ఖర్చు చేయాలి . ఈ రాష్ట్రప్రభుత్వం గతంలో రూరల్ సర్వీసులు మూడు సంవత్సరాలు చేస్తే పిజికి ఎలిజిబుల్‌గా ప్రకటించేవారు. ఇపుడు రెండు సంవత్సరాలు రూరల్ ఏరియాలలో చేస్తే పిజికి ఎలిజిబిలిటి వస్తున్నది. ఎందుకంటే రిమోట్ ఏరియాలలో డాక్టర్లు ఉండడంలేదనే సత్యాన్ని గుర్తించి చేయవలసి వచ్చింది. 30 శాతం పిజి సీటు ఇదివరకు ఉంటే వాటిని 50 శాతానికి పెంచడం కూడా జరిగింది. ఇవన్నీ చేసినాగానీ వైద్యం సక్రమంగా అందడంలేదనే ఆక్రందనలు అనేకమాటలు వస్తున్నాయి ముఖ్యమంత్రిగారు స్వతహాగా డాక్టరు కాబట్టి అనేక విధాలుగా ఆలోచించి, ప్రెజెంటేషన్లు బెంగుళూరు నుండి, తమిళనాడు నుండి తెప్పించారు. వాటిని పెట్టుకుని చూచి, ఏ ప్రెజెంటేషన్‌లో చూచినా ప్రీమియం ఉంటుంది. వైఎస్ ఆర్‌గారి ధోరణి నాకు ఫైనాన్స్ మినిస్టరుగా వంద రెండు వందలు లెక్క పెట్టవద్దు. ఫ్రీగా ప్రీమియం లేకుండా ఇవ్వాలి తప్ప ప్రీమియం తీసుకుని చేయడం ఇష్టం లేదు. కర్ణాటకలో కొన్ని వ్యవసాయ సంఘాలకు లిమిటెడ్‌గా కొన్ని డిసీజెస్‌కు మాత్రమే ట్రీట్‌మెంట్ ఉంది. మనకు ఇక్కడ 942 రకాలైన వ్యాధులను గుర్తించి గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో తగిన సదుపాయాలు లేకుంటే, సూపర్ స్పెషాలిటీ, హాస్పిటల్స్‌కు పంపి చేయిస్తున్నాము. మెడికల్ సర్వీసెస్ ఈ రాష్ట్రంలో, దేశంలో ఏ రాష్ట్రంలో లేనంత అద్భుతంగా అందిస్తున్నామని సగర్వంగా మనవిచేస్తున్నాను. ఆరోగ్యశ్రీ, హెల్త్ ఇన్స్యూరెన్స్‌కు సంబంధించి సగటుగా రోజుకు 1100 సర్జరీలు అవుతున్నాయి. ప్రతిరోజు 10 వేల మందికి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి ప్రతి నెల 800 హెల్త్ క్యాంపులు స్పెషలిస్టుల ద్వారా పెడుతున్నాము. ఎమర్జెన్సీ 108 సర్వీసులు అధ్భుతంగా పనిచేస్తున్నాయి. 752 మొబైల్ వ్యాన్లు ఉన్నాయి, ఇఎంఆర్ఐ వారిది టెక్నాలజీ కాగా, ఫండింగ్ మనది. అందులో నాకు గుర్తున్నంతవరకు 50 వాహనాలు ఉంటే, మన గవర్నమెంట్ ట్రెజరీ నుండి మరొక 700 వాహనాలను కలిపాము. ఇందులో ప్రపంచవ్యాప్తంగా అధునాతన సౌకర్యాలతో పేషెంటుకు ప్రాథమిక చికిత్స అవసరమైనా అందులో ప్రొవిజన్ ఉంది. చేస్తున్నారు. ఒక కాల్ అందిన వెంటనే సగటున పదహారున్నర నిముషాలలో ప్రమాదంలో, ప్రాణాపాయంలో ఉన్న రోగిని హాస్పిటల్‌కు చేరుస్తుంది. 104 సర్వీసు, ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీసెస్‌కు సంబంధించి 470 వాహనాలు ఉన్నాయి. ఇందులో మిని హాస్పిటల్ ఆన్ వీల్స్ గా ఉంటుంది. దానికి ప్రత్యేకమైన ఫ్యాబ్రికేషన్, నర్సు, డాక్టరు ఉంటారు. ఇది పిహెచ్‌సి మూడున్నర కిలోమీటర్ల అవతల ఉన్న గ్రామాలకు నెలకు ఒకసారి వెళతారు. వెళ్లి ఆ టీం అక్కడ కూర్చుని టెస్టులు నిర్వహించి, మరొక నెలరోజులకు సరిపడ మందులు ఇచ్చి వస్తున్నారు. సీరియస్ కేసులు ఏమన్నా ఉంటే రిఫరల్ హాస్పిటల్స్‌కు పంపుతారు. 104 సర్వీసు ద్వారా రోజుకు 40 వేల మందిని ప్రతిరోజు చూస్తున్నారు. హెల్త్ ఇన్ఫర్మేషన్ హెల్ప్‌లైన్ ద్వారా టోల్‌ఫ్రీ నంబరు ద్వారా హాస్పిటల్‌కు, డాక్టరు దగ్గరకు వెళ్లనవసరం లేకుండా ఇంట్లో కూర్చుని టెలిఫోన్ చేస్తే అక్కడ క్వాలిఫైడ్ డాక్టరు ఉంటారు, లేకపోతే స్టాఫ్ నర్సు ఉండి కాలర్‌కు తలనొప్పి, డయేరియా, జ్వరం వంటి చిన్న ఎయిల్‌మెంట్స్ ఉంటే వాటికి ఎటెండయి, రోజుకు 23 వేల మందికి పరోక్షంగా వైద్యం అందించేదానికి ప్రయత్నం చేస్తున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను ఇగ్నోర్ చేస్తున్నారు అనే విమర్శ ఉంది. అది కరక్టు కాదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, 108 బాగానే పనిచేస్తుంది, ఆరోగ్యశ్రీ కూడా కొంతమందికి ఉపయోగపడుతుందని అంటున్నారు కానీ 100 పడకలు, 200 పడలక హాస్పిటల్స్‌లోను, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలోను పడుకోడానికి బెడ్ ఉందా? ఒక బెడ్‌మీద 4, 5 మందిని పడుకోబెడుతున్నారు. తినడానికి బ్రెడ్ లేదు, అవసరం వస్తే బ్లడ్ లేదు. మందులు ఉండవు, డాక్టర్లు ఉండరు, ఇది కూడా ఉపయోగించండి. గవర్నమెంట్ హాస్పిటల్స్‌ను నిర్లక్ష్యం చేస్తున్నారు. వీటిని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అడుగుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వారి ఆరోపణను సుస్పష్టంగా ఖండిస్తున్నాను. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో 2004కు ముందు అసలు డాక్టరు పోస్టులలో ఎంతమంది ఉన్నారు? నర్సులు ఎంతమంది ఉన్నారు? హాస్పిటల్స్‌లో ఎక్విప్‌మెంట్ ఎక్కడయినా ఉందా?

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : గాంధీ హాస్పిటల్ చంద్రబాబు నాయుడుగారు కట్టించారా లేదా? ప్రతి మండలానికి ప్రైమరీ హెల్త్ సెంటర్లు పెట్టించింది చంద్రబాబు నాయుడు గారు కాదా ?

శ్రీ పి. యాదగిరి (అసెంబ్లి) : ప్రతి మండలానికి రూ.2 కోట్లు పెట్టి హాస్పిటల్స్ కట్టించారు.

శ్రీ రోశయ్య : అధ్యక్షా, యాదగిరి గారు నాకు పాత మిత్రుడు. అప్పుడు వారు వందల లెక్క పెట్టేవారు. ఇపుడు కోట్లలో ఖర్చు చేస్తున్నారు. నేను వీలయినంతవరకు సమాచారం ఇద్దామని ప్రయత్నం చేస్తున్నాను.

శ్రీ కపిలాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, we appreciate for various programmes taken up by you. జాతీయ ఆరోగ్య విధానం ప్రకారం మన బడ్జెటులో 7 శాతం నిధులు కేటాయిస్తున్నారా? మనం ఎలొకేట్ చేసే ఫండ్ అంత ఉందా?

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గత సంవత్సరం జరిగిన జాతీయ అభివృద్ధి మండలి సమావేశంలో కూడా విద్యకు, వైద్యానికి ఇతోధిక పెట్టుబడులు పెట్టాలనీ, కేంద్రం కూడా అదేవిధంగా చేస్తుందని అన్నారు. మన రాష్ట్రంలో చాలా తక్కువగా ఉండేది. దానిని క్రమంగా మెరుగుపరుస్తున్నాము. హెల్త్ సెక్టారు మీద, రాజీవ్ ఆరోగ్యశ్రీ ఇతర కార్యక్రమాల ద్వారా గవర్నమెంట్, డిస్ట్రిక్ట్, ఏరియా, పిహెచ్‌సిలు అన్నీ కలుపుకుంటే మీరు చెప్పిన పర్సంటేజ్‌కి ఏ మాత్రం తగ్గదు. గవర్నమెంట్ హాస్పిటల్స్ గురించి రాజకుమారిగారు చెప్పారు. టీచింగ్ హాస్పిటల్స్ 34 రాష్ట్రంలో ఉన్నాయి. అవుట్ పేషెంట్స్‌ను రోజుకు 21 వేలమందిని సగటుగా చూస్తున్నారు. వైద్య విధాన పరిషత్ హాస్పిటల్స్, జిల్లా హాస్పిటల్స్ 16, ఏరియా హాస్పిటల్స్ 59 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 1570 పిహెచ్‌సిలు కలిపితే 73 వేల మందిని సగటుగా చూస్తున్నారు. ఇన్ పేషెంట్స్‌గా మొత్తం రూ.2 లక్షల47వేల800 మందిని సగటుగా రోజుకు పై హాస్పిటల్స్‌లో చూడడం జరుగుతున్నది.

సా. 6.40

ఏదో ఒక రకమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది. గవర్నమెంటు ఆసుపత్రులను స్ట్రెంగ్దెన్ చేయడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్నాము. రాజకుమారి గారు గాంధీ ఆసుపత్రి గురించి చెప్పారు. నిజమే, వారి కాలంలోనే నిర్మాణం చేసారు. వారి కాలం అంటే, చంద్రబాబు గారి కాలంలో. గాంధీ ఆసుపత్రిని అంతకు ముందున్న లొకాలిటీ నుంచి షిఫ్ట్ చేసి, మంచి విస్తృతమైన సౌకర్యాలతో కట్టారు. కాని రాజకుమారి గారు స్వయంగా కనుక్కోవలసిన విషయం ఒకటుంది. 10 లిఫ్ట్‌లను పెట్టారు అందులో. వాటిలో 9 లిఫ్ట్‌లు ఒక రోజున ఆగిపోయాయి. మా వారు వచ్చి గోల పెట్టారు. నిన్న కాక మొన్న కట్టిన ఆసుపత్రిలో 9 లిఫ్ట్‌లు ఆగిపోవడం ఏమిటి కారణం కనుక్కోమని చెప్పాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : మా కాలంలో చంద్రబాబు నాయుడు గారు కట్టిన బ్రిడ్జిలు చాలా బాగున్నాయి, ఏమీ కాలేదు. మరి మీ కాలంలో కట్టిన బ్రిడ్జిలను చూడండి. అవి కూలిపోతున్నాయి.

శ్రీ కె.రోశయ్య : రాజకుమారి గారూ మీరు వినండి. మరీ లీనియన్స్ తీసుకుని ఎక్కువగా అబ్‌స్ట్రక్ట్ చేయడం పద్ధతి కాదు. గవర్నమెంటు ఆసుపత్రులను గురించి మాట్లాడారు, నేను దాని గురించి మాట్లాడుతుంటే, మళ్లీ మీరు బ్రిడ్జిల గురించి మాట్లాడుతున్నారు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : సర్, పాయింట్ ఆఫ్ ఆర్డర్. వారు బడ్జెట్ మీద చర్చ చేస్తున్నారా లేక కాంగ్రెస్, తెలుగుదేశం పాలనపై చర్చ చేస్తున్నారా అనేది చెప్పాలి.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, హెల్త్‌కు సంబంధించి 2000-01లో రూ.1361 కోట్లు, 2001-02లో రూ. 1433 కోట్లు, 2002-03లో రూ.1336 కోట్లు, 2003-04లో రూ.1452 కోట్లు – ఈ నాలుగేళ్ల పీరియడ్‌లో రూ.5582 కోట్లు ఖర్చు పెట్టారు. మా హయాంలో 2004-05, 2005-06, 2006-07, 2007-08, మొత్తం రూ.7,516 కోట్లను ఖర్చు చేయడం జరిగింది. మీరు గతంలో 4 సంవత్సరాలలో రూ.5582 కోట్లను ఖర్చు పెడితే మేము మా హయాంలో రూ.7516 కోట్లను ఖర్చు పెట్టడం జరిగింది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : పర్సంటేజ్ ఎంతో చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : మీ దగ్గర కాలిక్యులేటర్ వుంటే కాలిక్యులేట్ చెయ్యండి, అందులో తప్పు లేదు.

ఇది కాక, డైరక్ట్‌గా హెల్త్ కాక, రాజీవ్ ఆరోగ్యశ్రీ కాని, ఎన్‌ఆర్‌హెచ్‌ఎం కాని, అవన్నీ సెపరేట్‌గా వుంటాయి. 2009-10లో మెడికల్‌కు మొత్తం కలిపితే రూ.3821.41 కోట్లు వున్నాయి. పర్సంటేజ్ వైజ్‌గా చూస్తే 3.69 శాతం. ఇది స్ట్రెయిట్ అవే దీని వరకూ వున్నది. ఇది కాకుండా మొత్తం మెడికల్ వరకూ చూడమని కోరుతున్నాను. దిలీప్ కుమార్ గారు కాని, మిగతా పెద్దలు కాని ఒక్క విషయం గ్రహించాలి. మన రాష్ట్రంలో పాత నిజాం ఏరియా కాని, 1956లో కలిసిన కోస్తా ప్రాంతం కాని, రాయలసీమ కాని, అన్నీ కలిపి, గవర్నమెంటు మెడికల్ కాలేజీలు ఎన్ని వున్నాయంటే కేవలం 11 మాత్రమే వున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్తగా 6 మెడికల్ కాలేజీలను శాంక్షన్ చేసింది, అవి డిఫరెంట్ స్టేజెస్‌లో వున్నాయి.

కడపలో వున్న కాలేజీలో బహుశ, సెకండ్ ఇయర్ అయిపోతోంది. ఏ రాష్ట్రంలో అయినా ఒకేసారి 6 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందా ? అది సాహసమే అవుతుంది. అంతే కాదు, ఎడ్యుకేషన్‌కు సంబంధించి పెద్దలు రామిరెడ్డి గారు కాని, రామయ్య కారు కాని, మీరు యూనివర్సిటీ పెట్టారు, కాని సౌకర్యాలు లేవు, జీతాలు సక్రమంగా రావడం లేదని అనవచ్చు, అట్లా అనడం న్యాయం కూడా. కాని పెద్దలు మీరు చెప్పండి.

పాత కాలంలో ఒక్క ఆంధ్రా యూనివర్సిటీ వుండేది. నేను 1950-54 సంవత్సరాల మధ్య కాలంలో గుంటూరు కళాశాలలో చదువుకునే రోజులలో ఆ కళాశాల ఆంధ్రా యూనివర్సిటీకి అఫిలియేట్ అయి వుంది. బ్రహ్మానందరెడ్డి గారి కృషితో నాగార్జునా యూనివర్సిటీ వచ్చింది, సంజీవరెడ్డి గారి కృషితో శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ వచ్చింది. అంటే ఒక ముఖ్యమంత్రి గారి పట్టుదలతో, కృషితో ఒక యూనివర్సిటీ కాని, లేక 2 యూనివర్సిటీలు కాని వచ్చేవి. ఎన్‌టి రామారావు గారి కృషితో, పట్టుదలతో ఒక యూనివర్సిటీ వచ్చింది. ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ ఆయన చొరవవల్లనే వచ్చింది. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ, పద్మావతి

యూనివర్సిటీ ఇట్లా మొత్తం 3 లేక 4 యూనివర్సిటీలు వేసుకున్నా నాకు అభ్యంతరం లేదు. I want to be liberal in that.

కాని వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో 17 యూనివర్సిటీలు స్థాపించడం ఎప్పుడైనా మనం విన్నామా? నా వరకూ నాకు వారు ప్రకటన చేస్తూ వుంటే, నేను ఇంటికి వెళ్లిన తరువాత ఏమిటిది, ఎక్కడకు పోతున్నాము, ఇన్ని యూనివర్సిటీలు 5 సంవత్సరాల కాలంలో చేయగలుగుతామా, ఎట్లా, ఏ విధంగా అనే తపన వుంటుంది. అది ఎట్లా నడుస్తుందనేది తరువాత చూద్దాము. అసలు మొదలు పెట్టడానికైనా ధైర్యం కావాలి కదా.

శ్రీ పి. యాదగిరి : మీరు 81 ప్రాజక్టులను కడతామని అన్నారు. అవుతున్నాయా ?

SRI K. ROSAIAH : Mr.Yadagiri Garu, I must have my say. మీరు 34 మంది మాట్లాడిన తరువాత నేను సమప్ చేసి మాట్లాడుతున్నాను. ఒకసారి మీరు ఒకటంటారు, మరొకసారి రాజకుమారి గారు ఒక మాట అంటారు. ఇది న్యాయం కాదు, నేను చెప్పిన తరువాత ఏ ఫాక్ట్ అయినా తప్పయితే నన్ను నిలదీయండి. ఇది తప్పని చెప్పండి. దయచేసి వాస్తవాలను మీరు కూడా అంగీకరించాలి. మేము హార్టీకల్చర్ యూనివర్సిటీని కూడా పెట్టడం జరిగింది. వీటన్నిటికీ కావలసిన నిధులు లేవు. ఉన్న వాటిలోనే సర్దాల్సి వస్తుంది. పశు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వెటర్నరీ యూనివర్సిటీని స్థాపించడం జరిగింది. మన దేశంలో వ్యవసాయమంటే, కేవలం భూమి దున్నడం, పంట పండించడం మాత్రమే కాదు, పశు సంపదను, గొర్రెలు, మేకల పెంపకం వంటివి అన్నిటినీ కలిపి వ్యవసాయానికి అనుబంధమైన వృత్తులు అవుతాయి. వీటన్నింటిలో మనం బాగుండాలనే ఉద్దేశ్యంతో ఒక వెటర్నరీ యూనివర్సిటీని కూడా స్థాపించడం జరిగింది.

ఇన్ని స్థాపించాలంటే ధైర్యం వుండాలి. వారికి ధైర్యం వుంది, నా వరకూ నాకు ధైర్యం లేదు. నేనైతే ఏర్పాటు చేసే వాడినే కాదు. అందులో అనుమానం కూడా అక్కర లేదు. కాని వారు స్థాపించారు. అయితే స్థాపించిన తరువాత ఫుల్ఫ్లెడ్జ్డ్ సౌకర్యాలు వచ్చాయా ? రాకపోతే రాలేదని అంటారు, రిక్రూట్‌మెంట్ పూర్తి కాకపోతే పూర్తి కాలేదని అంటారు. అది కరెక్ట్ కాదు, రిక్రూట్‌మెంట్ విషయం కూడా నేను చెప్పాలని అనుకున్నాను.

ఒకప్పుడు, అంటే 2004కు ముందు ఎపిపిఎస్‌సి తలుపులు మూసివేసి, రిక్రూట్‌మెంట్ అనేది లేకుండా చేశారు. మేము వచ్చిన తరువాత ప్రజల అనుగ్రహంతో ప్రభుత్వం మారిన తరువాత, ఆ బిల్డింగ్‌ను మార్చి, తలుపులు తెరచి, మెంబర్లను వేసి, రిక్రూట్‌మెంట్‌ను మొదలు పెట్టాము. మొన్నటి వరకూ వున్న అంకెలను తీసుకుంటే సుమారుగా నోటిఫై చేసి పిలిచినవి కాని, ఎపిపిఎస్‌సి ఒక్కటే కాదు, కాన్‌స్టేబుల్స్ కాని, టీచర్లు కాని, వీరందరినీ కలిపితే 1.73 లక్షల మందికి కాల్ లెటర్స్ వచ్చాయి, అపాయింట్‌మెంట్స్ చేస్తున్నాము. వెనుకటి రోజులలో ఎపిపిఎస్‌సి అంటే ఏమో అనే వారు.

అన్ని రకాలుగా, అన్ని రంగాలలో శ్రద్ధ తీసుకుంటున్నాము. అది ఒకటే కాదు. అట్లాగే గవర్నమెంటు ఆసుపత్రులను గురించి ఒక మాట మనవి చేయాలి. టీచింగ్ ఆసుపత్రులలో కాని, వైద్య విధాన పరిషత్తులో కాని, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద ప్రైవేటు ఆసుపత్రులలో వైద్యం చేస్తే డబ్బు ఏ విధంగా అయితే ఇస్తున్నామో, గవర్నమెంటు ఆసుపత్రులలో చేసినా డబ్బులు అదే విధంగా ఇస్తున్నాము. ఆ ఆసుపత్రులలో ఒక రోగికి శస్త్ర చికిత్స చేసారని

అనుకుందాం . ఆ డాక్టరుకు కాని, తోడుగా వుండే నర్సుకు కాని, అనస్తీషియా ఇచ్చిన డాక్టరుకు కాని, కొంత ఇన్‌సెన్టివ్ వస్తుంది. కొంత హాస్పిటల్ డవలప్‌మెంట్‌కు వెళుతుంది.

ఏ ఆసుపత్రికైనా వెళ్లి మీరే కనుక్కోండి. గాంధీ ఆసుపత్రికి కాని, ఉస్మానియా ఆసుపత్రికి కాని వెళ్లి కనుక్కోండి. నిధుల కొరత అనే మాట లేకుండా ఏ గవర్నఆమెంటు ఆసుపత్రిలోనైనా రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద వస్తున్న ఆదాయం కొంత వెసులుబాటు కల్పిస్తుంది. ఎక్విప్‌మెంట్ కావాలంటే కొత్తవి ఖరీదు చేస్తున్నారు. కొత్తగా పేషంట్లను చేర్చుకునేందుకు వారికి కావలసిన సకల ప్రయత్నాలూ గవర్నమెంట్ ఆసుపత్రులలో జరుగుతున్నాయనే మాటను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

సా. 6.50

సార్, ఈ గవర్నమెంట్ యొక్క ధ్యేయం Health for all. కేవలం బలహీన వర్గాల వారికి మాత్రమే వైద్యం అందించాలని కాదు. మా స్లోగన్ Health for all. ఈ రాష్ట్రంలో ఉన్న ఎనిమిది కోట్ల మంది ప్రజానీకం అంతా ఆరోగ్యవంతులుగా ఉండాలి. సరే, సంపన్నులు ఎటు తిరిగి వారి వైద్యం వారు చేయించుకున్నా, తక్కువ ఆదాయం గల మధ్యతరగతి వారు కూడా ప్రభుత్వం నుండి కొన్ని సౌకర్యాలు పొందుతారు. కాబట్టి , ఈ గోల్స్ అన్ని అచీవ్ చేయాలనే ఉద్దేశ్యంతో చాలా ప్రయత్నం చేస్తున్నాం మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్‌లో కానివ్వండి, అలాగే ఎడ్యుకేషన్‌లో కానివ్వండి......

SRI KAPILAVAI DILEEP KUMAR: We appreciate your efforts Sir. ఒక చిన్న విషయం మీ దృష్టికి తీసుకుని వస్తాను. జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం కింద మనకు ప్రతి సంవత్సరం ఫండ్స్ వస్తున్నాయి. అయితే గత సంవత్సరం అక్కడి నుండి వచ్చిన గ్రాంట్ల నుండి రూ. 116 కోట్లు ఖర్చు కాలేదు. కాబట్టి, ఆ విషయాన్ని మీ ద్వారా అధికారులకు చెప్పండి. ఎక్కువ వాడితే ఎక్కువ వస్తుంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇప్పుడే నేను మీ ఎదుటే అధికారులకు చెపుతున్నాను చెకప్ చేయమని. To the best of my knowledge, అంటే అకౌంట్స్ ఇంకా ఫైనలైజ్ కాలేదు కాబట్టి, మీకు ఆ ఫిగర్ రాలేదేమో కాని, కేంద్రం నుండి వచ్చే ఒక్క రూపాయిని కూడా మురగబెట్టడం గాని, ఆలస్యం చేయడం గాని ఉండదు. తర్వాత చాలా మంది అక్కడ, ఇక్కడ చెపుతున్నారు పన్నులేవీ పెంచలేదని ప్రభుత్వం చెపుతోంది, కాని ఎక్సైజ్ ద్వారా ఆదాయం పెంచుకున్నదని, బారులు బార్లా తెరిచారని అంటున్నారు. మొబైల్ వ్యాన్స్ పెట్టి అమ్మిస్తున్నారని కూడా నిన్న ఒకరు ఎవరో అన్నారు. .....

(అంతరాయం)

ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలకు, బయట వినపడుతున్న మాటలకు ఈ సభ ద్వారా ప్రజలకు జవాబు చెప్పాలి కదా! 2003-04 సంవత్సరంలో ఎక్సైజ్ ఆదాయం రూ.1914 కోట్లు. ఆ సంవత్సరంలో రాష్ట్ర ఆదాయం రూ.26,868 కోట్లలో అది 7.12 శాతం. 2009-10 బడ్జెట్‌లో రూ. 6260 కోట్లు ఎక్సైజ్ ఆదాయంగా అంచనా వేశాము. అది మొత్తం రాష్ట్ర ఆదాయంలో అంటే రూ. 78,903 కోట్లు రాష్ట్ర ఆదాయం అయితే, పర్సేంటేజ్ లెక్క వేస్తే, 7.92 శాతం. అంటే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం 2003-04 లో రూ. 26,868 కోట్లు ఉన్న రోజున, రూ.1914 కోట్లు వస్తే, అది 7.12 శాతం అయితే, ఇప్పుడు మేము వచ్చిన తర్వాత అది 7.92 శాతమయింది. ఇదెట్లా పెరిగింది? ప్రభుత్వం ప్రోత్సహిస్తే పెరిగింది అనుకుంటున్నారు. అయితే మేము చేసింది, ప్రభుత్వానికి రావలసిన

ఆదాయం పక్కదారి పట్టకుండా, ఇల్లిసిట్ డిస్టిలేషన్ పేరుతో విచ్చలవిడిగా చేయకుండా, కొంచెం డ్రైవ్ పెట్టి, గట్టిగా చేసి రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని ఖజానాలోకి తెప్పిస్తున్నాం కాబట్టే కొంచెం అధిక ఆదాయం రాగల్గింది. అధ్యక్షా, ఎక్సైజ్ విధానంలో ఎలాంటి మార్పు లేదని నేను సభ వారికి తెలియచేస్తున్నాను. 2005 సంవత్సరంలో 6594 మద్యం షాపులున్నాయి. ఆ నంబరు ఇప్పటికీ అలాగే ఉంది. ఈ సంవత్సరం బార్ల సంఖ్య 1413 నుండి 1363 కు తగ్గిపోయాయి.....

(అంతరాయం)

బహుశా మీకు ఇందులో ఇంటరెస్టు లేకపోతే......... నాకు కూడా అది పడేది కాదు.....

శ్రీ చేరుపల్లి సీతారాములు : షాపులు అన్నే ఉన్నాయి కాని తాగుడు ఎక్కువైంది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఇందాక గౌ.సభ్యులు తలసరి ఆదాయం మాట ఎత్తారు. గతం కంటే ఇప్పుడు పేదరికం పెరిగిందా లేక తగ్గిందా, ఏమిటి మీ మాట అని అన్నారు. దానికి the per capita income of the State was increased by Rs.18,400 in the last five years during the period 2004-05 to 2009 as against an increase of Rs.6,000 during the early period of five years. అధ్యక్షా, గతంలో మన రాష్ట్రంలో పర్ క్యాపిటా ఇన్‌కమ్ అయిదేళ్లల్లో ఆరు వేల రూ.లు మాత్రమే పెరిగితే, ఇప్పుడు రూ. 18,400 లకు పెరిగింది. అంటే పర్ క్యాపిటా ఇన్‌కమ్ మూడు రెట్లు పెరిగింది. Inflation కొంత ఉంటుంది. నేను కాదనను. కాని inflation ను పక్కన పెట్టినా కూడా, growth is there. Nobody can dispute it.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : పర్ క్యాపిటా ఇన్‌కమ్‌ను ఎలా లెక్కిస్తున్నారు? మన దేశంలో రోజుకు ఇరవై రూ.లు కన్నా తక్కువ ఆదాయం వస్తున్న వారి సంఖ్య 2008-09 నుండి 2009-10 సంవత్సరానికి పెరిగింది. అయితే రూపాయి తెచ్చుకునే వారి ఆదాయాన్ని, రోజుకు వంద రూ.లు ఆదాయం తెచ్చుకునే వాడితే కలిసి, పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఎట్లా లెక్క కడతారు? నన్ను, రిలయన్స్ అంబానీలను కలిపి యావరేజ్ తీస్తే ఎట్లా? పేదరికం తగ్గిందని అని అంటున్నారు. వాటి వివరాలు ఇస్తే, అది న్యాయంగా ఉంటుంది.

శ్రీ కె. రోశయ్య : శర్మగారూ, మీరు కొంత లెఫ్టిస్టు భావాలు కల్గిన వారు. మీ కేరళలోగాని, వెస్ట్ బెంగాల్‌లో గాని పర్ క్యాపిటా ఇన్‌కమ్‌ను ఎట్లా కాలిక్యులేట్ చేస్తారు? వాళ్ల సిస్టమ్ వేరా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : పేదరికాన్ని బట్టి పర్ క్యాపిటా ఇన్‌కమ్ లెక్కిస్తారని అన్నారు.

శ్రీ కె. రోశయ్య : నేను ఆ మాట చెప్పలేదే ! దయచేసి మీరు అపార్థం చేసుకోవద్దు. వారు పర్ క్యాపిటా ఇన్‌కమ్ తగ్గింది అని అంటే, కాదంటూ కంపేరిటివ్ ఫిగర్ ఇస్తానని నేను ఇందాకే చెప్పాను. ఆ ఫిగర్స్ ఇప్పుడు ఇచ్చాను. అంతేకాని, నేను అలా చెప్పానేమో అని బహుశా మీరు ఊహిస్తున్నారేమో ! నేను అలా అనలేదు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా కాలిక్యులేషన్స్‌కు ఒక పద్ధతి ఉంటుంది. పర్ క్యాపిటా ఇన్‌కమ్‌కు కానివ్వండి, గ్రోత్ రేటుకు కానివ్వండి, ఆదాయం లెక్క తీసే దాంట్లో కానివ్వండి, ప్లాన్, నాన్ ప్లాన్ ఎక్స్‌పెండేచర్‌కు సంబంధించిన లెక్కలు కానివ్వండి, they are existing all over the country. కమ్యూనిస్టు రాష్ట్రంలో ఒక పద్ధతి, కాంగ్రెస్ రాష్ట్రంలో ఒక పద్ధతి ఉండదు. లేకపోతే, మాయావతికి మరో సిస్టమ్ అని ఉండదు........

(శ్రీ ఎం.వి.ఎస్. శర్మ నుండి అంతరాయం)

అంటే తెలుగుదేశం గురించి మేము చెప్పితే మీకు రుచిస్తుందా? ఎంత స్నేహంగా ఉన్నా, తెలుగుదేశం గురించి చెప్పొద్దా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : తెలుగుదేశం పార్టీ గురించి చెప్పితే మాకేమి అభ్యంతరం లేదు.

శ్రీ కె. రోశయ్య : 2009-10 సంవత్సరంలో ఇండికేషన్స్ కనపడుతున్నాయి. మీకు ఏది కావాలంటే, అదే చెపుతారా? పార్లమెంట్‌లో కమ్యూనిస్టులకు ఉన్న ఆధిక్యత ఏమిటో, ఎంత పెరిగిందో, ఎంత తరిగిందో నా కంటే విజ్ఞులు మీరు లెక్కేసి చెప్పండి. నేను చెప్పనక్కర్లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : 2009-10 బడ్జెట్ లెక్కల గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : అంటే number of seats అక్కర్లేదా? పావర్టీ గురించి వివరాలు అక్కర్లేదా? మీకు ఏది కావాలంటే అదే చెపుతారండీ !

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, సీట్లు అంటే ఒక్కొక్కసారి తగ్గుతాయి, ఒక్కొక్కసారి పెరుగుతాయి. దాని గురించి కామెంట్ ఎందుకు?

శ్రీ కె. రోశయ్య : కాదూ సీతారాములుగారూ, మీరు పెద్దలు, శర్మగారు ఏం మాట్లాడారో చెప్పండి. వారికేమో ఫ్రీడమ్ ఉంటుంది, నేను మాట్లాడకూడదా? ఎట్లాగండీ ఈ పెద్ద మనిషి తరహా ! ఇది న్యాయం కాదు. వాళ్లకూ చెప్పండి, నాకు చెప్పండి. నేను పర్ క్యాపిటా ఇన్‌కమ్ గురించి ఒకటి చెప్పితే,......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ పి. యాదగిరి : మొన్నటి ఎలక్షన్స్ సంగతి చెప్పండి. మీకు 40 సీట్లు తగ్గాయి. దాని గురించి చెప్పండి.

శ్రీ కె. రోశయ్య : సార్, ఆ చర్చలో కనుక వెళ్లితే, ఒ.కే. నేనేమి కాదనడం లేదు. 2004 ఎన్నికల్లో మాతోపాటు టిఆర్‌ఎస్, సిపిఐ, సిపిఐ(ఎం) కలిసి పోటి చేసినపుడు, మాకు 185 సీట్లు వచ్చాయి. టిఆర్‌ఎస్ ఆ తర్వాత మమ్మల్ని వదిలిపెట్టి, వదిలిపెడితే వదిలిపెట్టారు, వారు వచ్చి మీతో కలిసారు. ఆ తర్వాత సిపిఐ, సిపిఎం వాళ్లు కూడా కేంద్రంలో మైనార్టీలో ఉన్న మా ప్రభుత్వానికి అనేకసార్లు మద్ధతు ఇచ్చిన వారు మమ్మల్ని వదిలి పెట్టి పోయారు. పోతే పోయారు. మిమ్మల్ని కలుపుకున్నారు. ఏమైంది? తొమ్మిది సీట్లకు ఒకటి అయింది. అంతే కదా!

రా. 7.00

సిపియం., వారు మమ్ములను వదిలిపెట్టారు. వారి దగ్గరకు వెళ్లారు. తొమ్మిది సీట్లలో ఒకటే అయింది అంతేకదా?

( అంతరాయం )

అంతకుముందు చరిత్ర చెప్పండి, అది చెప్పండి.

శ్రీ దాడి వీరభద్రరావు: పర్ క్యాపిటా ఇన్‌కమ్ చెప్పమనండి.....

( అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: శర్మ, సీతారాములుగారికి, కమ్యూనిస్టులకు ఎప్పుడూ పేదరికం పెరగాలి, కుళ్లుబోతుతన వ్యవహారం. ........

( అంతరాయం )

పేదరిక నిర్మూలన జరుగుతుంది, అది వద్దంటారా? ఎందుకంటే....

( అంతరాయం )

శ్రీ చేరుపల్లి సీతారాములు: కుళ్లుబోతుతనంఅని ఎందుకు అంటారు?

MR. CHAIRMAN: No, I am not allowing anybody.......

(అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: ఎవరి స్థాయి ఏమనేది తెలుసు....

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు: రోశయ్యగారు చాలా సేపటి నుండి గంట నుండి రాజకీయాలు టచ్ చేయకుండా సమాధానం చెబుతున్నారు. తరువాత డీవియేట్ అవుతున్నారు. తమ ద్వారా మంత్రిగారికి చెప్పేదేమంటే, మొన్న నేను బడ్జట్ మీద మాట్లాడాను. ఇందాక మాట్లాడాను. కొంత మంది చేతుల్లో సంపద వెళుతోంది. దీని వల్ల టోటల్‌గా అగ్రిగేట్‌గా పర్ క్యాపిటా ఇన్‌కమ్ చూస్తే, పెరగవచ్చు. అంత మాత్రాన పేదలు తగ్గడం లేదు. పేదరికం తగ్గలేదని మొన్న బడ్జట్ మీద మాట్లాడేటప్పుడు చెప్పడం జరిగింది. ఇప్పుడూ అదే చెప్పడం జరిగింది. పర్ క్యాపిటా ఇన్‌కమ్ చూసుకొని మన రాష్ట్ర ప్రజలు బాగుపడ్డారు. తరువాత ఆర్థికంగా లక్షాధికారులు, కోటీశ్వరులు అయ్యారని అనుకుంటే అది మన భ్రమ. అది సరైన పద్ధతి కాదు.

MR. CHAIRMAN: Let the Finance Minister complete the reply. మీరు రిప్లై ఇస్తే క్లోజ్ చేద్దాము.

శ్రీ దాడి వీరభద్రరావు: అందుకు కేవలం పర్ క్యాపిటా ఇన్‌కమ్ ఆధారం చేసుకొని పేద ప్రజలందరూ బాగుపడాలని అనుకుంటే మాత్రం సరికాదు. పావర్టీ ఉంది. అడ్మిట్ చేయాలి. దానిలోంచి వారిని ఎలా బయటకు తీసుకురావాలో ఆలోచించాలి. కొందరు కోటీశ్వర్లు అవ్వవచ్చు, సంపద అంతా వారి చేతుల్లో ఉంది. దాని వల్ల మిగతా వారు బాగు పడింది ఏమిటి? వారి వద్ద కూలిపని చేసుకునే పరిస్థితులు ఉన్నాయి.10 మంది ధనవంతులయితే, 90 మంది పేదవారున్నారు. ఆ పావర్టీని ఎరాడికేట్ చేయడానికి ప్రయత్నం చేయమంటున్నాను.

శ్రీ కె. రోశయ్యః ప్రతిపక్ష నాయకులు మాట్లాడితే, ఆలోచించి మాట్లాడవలసిన అవసరం ఉంది. 100 మందిలో 10 మంది సంపన్నులు, 90 మంది పేదవారు అన్నప్పుడు ఎప్పటి నుండి , ఈ నాలుగు సంవత్సరాల నుండా? అంతకుముందు 50 ః 50 ఉన్నారా?

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు మాట్లాడుతూ రాజకీయం లేకుండా మాట్లాడలేకపోతున్నారు. వారు 5 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్నారు. ఇంకా ఎప్పటి నుండి వివరాలు కావాలో తీయమనండి. 1947 నుండి తీయమనండి. పెద్దలు రోశయ్యగారు మాటిమాటికి ఎప్పటి నుండి ఉంది అంటున్నారు? గత 5 సంవత్స రాలలో లేదా? ఈ 5 సంవత్సరాల గురించి చెప్పమనండి. 5 సంవత్సరాల చరిత్ర చెప్పమనండి. ఎంతసేపూ, చంద్ర బాబునాయుడిగారి పేరు చెప్పి బ్రతకడానికి ఈ రోజు కూడా ఉంటే, ఇంకెందుకు? It is shame for the Government. అకడమిక్‌గా కొన్ని ప్రశ్నలు అడుగుతున్నాను. వారిని సమాధానం చెప్పమనండి. ప్రతీ దానిని రాజకీయం చేయవద్దు. ఒక క్వశ్చన్ కూడా రాజకీయంగా పొలిటికల్‌గా నేను మాట్లాడానా, విమర్శించానా? వారు ఎందుకు బ్యాలెన్స్ తప్పిపోతున్నారు? వారు బ్యాలెన్స్ తప్పిపోయి మాట్లాడడం ఇష్టం లేదు. తరువాత వారి ఇష్టం.

శ్రీ కె. రోశయ్యః వారికి ఆగ్రహం రావడం న్యాయం కాదు. ఆగ్రహం వద్దు. ఒకవేళ మీకు నాపై ఆగ్రహం ఉంటే నేను దిగమింగుతానుతప్ప తిరిగి మీ మీద ఆగ్రహించను. చంద్రబాబు పేరు చెప్పుకుని బ్రతకడంఅని అన్నారు. నా సమాధానం మొత్తంలో ఒక్కసారి తప్ప రెండవసారి చంద్రబాబుపేరు చెప్పలేదు. తెల్లవారులేస్తే వారు బాబు,బాబు, బాబుఅని బజార్లో ఆయన బొమ్మ పెట్టుకొని తిరిగేది వారు. అలా మాకేమి పట్టిందండీ?

శ్రీ దాడి వీరభద్రరావుః చంద్రబాబునాయుడు అలా చేశారు, ఇలా చేశారని, ఈ రోజుకు కూడా 10 నిమిషాలు మాట్లాడితె, 5 నిమిషాలు తెలుగుదేశం ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నారు. వారి ప్రభుత్వం గురించి మాట్లాడమనండి. ఎంతసేపూ ఇదా?

( అంతరాయం )

ప్రజలు జడ్జిమెంట్ ఇచ్చారు. వారిని గెలిపించారు. ఈనాడు కూడా తెలుగుదేశం ప్రభుత్వం ఇలా ఉంది, పర్ క్యాపిటా అప్పటి నుండి, ఈనాటి నుండిఅని చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు అలా ఉంది, ఇంతకుముందు ఎలా ఉంది అది కాదు. ఈ రోజుది చెప్పమనండి. పబ్లిక్ ఇంట్రస్ట్ గురించి మాట్లాడమనండి.

శ్రీ కె. రోశయ్యః పబ్లిక్ ఇంట్రస్ట్ తప్ప ప్రైవేట్ ఇంట్రస్ట్ కాదు.

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావుః అకడమిక్‌గా మాట్లాడమనండి. రాజకీయాలు మాట్లాడవద్దు. బడ్జెట్ గురించి చెప్పమనండి. వారంటే ఎంతో గౌరవం ఉంది. నేను ఒక్క విషయం కూడా పొలిటికల్‌గా మాట్లాడలేదు.

శ్రీ కె. రోశయ్యః వారు బడ్జెట్ స్పీ చ్‌లో పెట్టిన శాపనార్థాలు ఉన్నాయి. వారు ఏమి మాట్లాడారో అంతా ఉంది. ఇదంతా బోగస్అని ఎన్నోసార్లు అన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః మేము బడ్జెట్‌లో వారిని పొగడాలా? వారిని మేము పొగడాలా?

( అంతరాయం )

శ్రీ కె. రోశయ్య: ఎవరు పొగడాలి. వారి చేత పొగిడించుకునే ఖర్మ మాకేంపట్టింది? పొగడ్తలు అవసరం లేదు. సవ్యంగా మాట్లాడమనండి.

( అంతరాయం )

ప్రజలను తప్పు పట్టవద్దు.

( అంతరాయం )

వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారికి చంద్రబాబునాయుడుగారికి పోలికే లేదు. చంద్రబాబునాయుడు ఔరంగజేబు.....

(అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి (అసెంబ్లి) : పొగడ్తలు అవసరం లేదు.......

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు: ముఖ్యమంత్రిగారి మీద మాట్లాడకూడదని అంటున్నారు. వారు రాజకీయాలు మాట్లాడితే, మేమూ రాజకీయాలు మాట్లాడతాము. మేము రోజూ వారిని పొగడడానికి రాలేదు. వారు చేసే తప్పొప్పులు చెప్పడానికి వచ్చాము. ఈ రోజు వారి ప్రభుత్వం పరిపాలనలో ఉంది. నిజంగా వారు బాధ్యతగా ప్రవర్తించాలి.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: వారు సోనియా గాంధిగారి మీద కామెంట్ చేశారు.ముఖ్యమంత్రిగారి మీద కామెంట్ చేయలేదా?

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావు: ఎమర్జెన్సీ విధిస్తున్నారా? ఏమిటిది మాట్లాడితే ఇలా?

( అంతరాయం )

MR CHAIRMAN: Nothing should go on record. I am not giving mike to anybody.

శ్రీ దాడి వీరభద్రరావు: ముఖ్యమంత్రి మీద మాట్లాడకూడదని సభలో అంటున్నారా? ఎమర్జెన్సీ విధిస్తారా? ముఖ్యమంత్రిని పొగడాలా? వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఇంద్రుడు, చంద్రుడని పొగడాలా?

( అంతరాయం )

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: సోనియాగాంధి, ముఖ్యమంత్రిగార్ల మీద కామెంట్ చేశారుకదా?

( అంతరాయం )

( శ్రీ దాడి వీరభద్రరావుగారు మైక్ లేకుండా, వారికి చేతకాక ఇటలీ నుండి తెప్పించుకున్నారు. చంద్రబాబు నాయుడుగారు ఆంధ్రప్రదేశ్ నుండి వచ్చారుఅని అనసాగారు )

MR CHAIRMAN: I am not giving mike to anybody.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః ఎన్.టి.రామారావును అప్పుడు......

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావుః ఎన్.టి. రామారావుగారి గురించి మాట్లాడే హక్కు వారికి లేదు.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః వారు ఎక్కువ మాట్లాడారు...

మిస్టర్ ఛైర్మన్ః ఎవరెవరు ఎక్కువ, తక్కువ వద్దు.

రా. 7.10

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, వీరభద్రరావు గారు అంటే నాకు చాలా గౌరవం. ఆయన కించిత్తు ఆవేశానికి లోనయ్యారు. వారు అన్న మాటలే కాకుండా నేను చెప్పే మాటలను కూడా వింటే కదా మీకు తెలిసేది. వారు అంగీకరించినా అంగీకరించకపోయినా, వారికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని నాకు తెలుసు. ఇక్కడున్న కొంతమంది నాయకులు వాళ్ల పార్టీ అధినాయకత్వం దగ్గరకు వెళ్ళి వీరభద్రరావు గారు సభలో ఏమీ తిట్టడం లేదని చెపుతారు. అంటే, వీరభద్రరావు గారు కోపం తెచ్చుకొని తిట్టవలసి వస్తోంది. అంతకంటె వీరభద్రరావు గారిని నేను ఇంకో రకంగా అనుకోను.

మిస్టర్ ఛైర్మన్ : రోశయ్య గారూ, కొన్ని సార్లు మీరు కూడా చాలా ప్లెయిన్.

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, డాటా అనేది 5 సంవత్సరాలకు ఒకసారి జాతీయ స్థాయిలో లెక్కలు వేస్తుంటారు. మనకు 2004-05 వ సంవత్సరానికి సంబంధించి అందుబాటులో ఉంది. ఇప్పుడు 2009-10 వ సంవత్సరానికి సంబంధించి ఇంకా డాటా తయారుకాలేదు. అది వచ్చిన తరువాత మనకు యాక్చ్యువల్ పొజిషన్ తెలుస్తోంది. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో కంబైన్డుగా రూరల్, అర్బన్ కలిపితే 15.80 శాతం ప్రజలు బిలో పావర్టీ లైన్‌లో ఉన్నారు. ఇదే జాతీయ స్థాయిలో చూస్తే 27.50 ఉంది. అంటే మన రాష్ట్రం బాగా పనిచేస్తుందనే దానికి ఇంతకంటె ఉదాహరణ ఏమీ అక్కరలేదు. This is Socio Economic Survey. It is an Official document. సభ్యులందరకీ దీనిని ఇవ్వడం జరిగింది. ఒకసారి చూడమని సభ్యులందరినీ కోరుతున్నాను.

సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో మా ప్రభుత్వం ఇళ్లు కట్టించే కార్యక్రమం, పేదవారికి బియ్యం ఇచ్చే కార్యక్రమం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం, సోషల్ సెక్యూరిటీ మెజర్స్, పేదవారి కుటుంబాలలోని పిల్లలు బాగా ఉన్నత చదువుకోవడానికి కాను ఇచ్చే ఫీజు రీ-ఇంబర్స్‌మెంట్, సంక్షేమ హాస్టల్స్ మొదలైన సౌకర్యాలను కల్పించడమే కాకుండా వివిధ రకాల పెన్షన్స్ కూడా ఇస్తున్నాం. ఏ ఆధారం లేనటువంటి వృద్ధులకు, వింతంతువులకు నెలకు రూ.200లు, 40 శాతం పైన వికలాంగత ఉన్న వికలాంగులకు నెలకు రూ.500లు పెన్షన్ ఇస్తున్నాం. హ్యాండ్‌లూమ్ వీవర్స్‌కు అయితే 50 సంవత్సరాలు పైబడినవారికి పెన్షన్ ఇచ్చే పథకాన్ని ప్రవేశపెట్టాం. భారతదేశంలో ఎన్నడూ, ఎవ్వరూ ఊహించనటువంటి పథకం ఇది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అసలు 50 సంవత్సరాలకు పెన్షన్ ఏమిటి అనే అడిగేవారున్నారు. అక్కడ ఉండే డస్ట్, కెమికల్ పవర్ మొదలైన వాటితో లంగ్స్ అన్నీ దెబ్బతినడం వల్ల 50 సంవత్సరాలకే హ్యాండ్‌లూమ్ వీవర్స్ ఆరోగ్యం బాగా క్షీణిస్తోంది. అందువల్ల 50 సంవత్సరాలకే హ్యాండ్‌లూమ్ వీవర్స్‌కు పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం తీసుకొని వారికి పెన్షన్ ఇస్తున్నాం. అలాగే, వికలాంగులకు రకరకాలు పెన్షన్లు ఇస్తున్నాం. గతంలో వితంతువులకు, వృద్ధులకు రూ.75లు పెన్షన్ ఇస్తుంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత రూ.100లకు పెంచాం. దానిని ఇప్పుడు రూ.200లు ఇస్తున్నాం. గత ప్రభుత్వం ఇచ్చిన దానిని ఎంత మొత్తానికి పెంచామని చెప్పడం కోసమే కంపారిజన్ చేస్తున్నాను. వీరభద్రరావుగారు మరల అప్పటి సంగతులు చెపుతున్నారంటారేమో. ఆ రోజుల్లో మొత్తం అన్ని క్యాటగిరీలకు కలిపి 18 లక్షల మంది ఉన్నారు.

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, పెన్షన్ పథకాలను ఎవరు ప్రవేశపెట్టారో కూడా తెలియచేయమనండి.

(ట్రెజరీబెంచెస్ నుండి అంతరాయం)

శ్రీ కె. రోశయ్య : నారాయణరావు గారూ మంచి మాట అడిగారు. స్వర్గీయ పి.వి. నరసింహారావు గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన పెన్షన్ స్కీమ్ ఇది.

(ట్రెజరీబెంచెస్ నుండి హర్షధ్వానాలు)

నారాయణ రావుగారూ, మీరు పెద్ద వారు. రాజీవ్‌ఆరోగ్యశ్రీ రాష్ట్రంలో ఎవరు ప్రవేశపెట్టారు?

శ్రీ బొమ్మిడి నారాయణరావు : అధ్యక్షా, రాజశేఖరరెడ్డి గారు ప్రవేశపెట్టారు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఏ రాష్ట్రంలో అయినా ఇంతకు ముందు ఉందా అని నారాయణరావు గారిని అడుగుతున్నాను.

శ్రీ బొమ్మడి నారాయణరావు : అధ్యక్షా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం మరే రాష్ట్రంలో లేదంటున్నారు కాని, ఇంతకంటె మంచి పథకం గోవాలో అమలులో ఉంది. గోవా వెళ్లినప్పుడు మాకు తెలిసింది. ఇక్కడి మీ పార్టీ సభ్యులు కూడా మాతో వచ్చారు. భారతదేశంలోనే మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీని ఈ ప్రభుత్వమే ప్రవేశపెట్టినందులకు మేము సంతోషిస్తున్నాం. కాని, 10 సంవత్సరాల నుండి ఒక్కొక్క పేషెంటుకు ఐదు లక్షలు చొప్పున ఖర్చు పెట్టే పథకముందని గోవా ప్రభుత్వం తెలియచేసింది.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇతర రాష్ట్రాలలో వేరే టైపులో ఉంది. మన స్కీమే బాగుంది.

(నవ్వులు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒక్కొక్క కంటికి ఒకరు చాలా అందంగా కనబడతారు. ఒకరి కంటికి మరొక రకంగా కనపడతారు. వారిద్దరు గోవా వెళ్లి వచ్చినవారు. నేను అయితే గోవా వెళ్లలేదు. ఏదో తెలుసుకుందామని అడుగుతున్నాను. ఈ వృద్ధాప్య పెన్షన్లు ఒక్కొక్కరికి నెలకు రూ.200 చొప్పున 71.62 లక్షల మందికి ఇస్తున్నాం.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఈ ఫిగర్ కాన్‌స్టెంట్‌గా ఉండదు. నాలుగు రోజులు ఆగితే కొంత తగ్గవచ్చు. అంటే మృతి చెందిన వారుంటే కొంత నంబరు తగ్గుతుంది. కంటిన్యూయస్‌గా కొనసాగే పథకం కాబట్టి అదనంగా పెరగవచ్చు. గత ఐదు సంవత్సరాల కాలంలో 18 లక్షలు మాత్రమే ఉండేవాటిని ఇప్పుడు 71.62 లక్షలకు చేరింది. 80 లక్షలకు తీసుకురావాలనే లక్ష్యాన్ని ప్రభుత్వం పెట్టుకొంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఐటీకి సంబంధించినంతవరకు, ఈ ప్రభుత్వం ఐటీని విస్మరించిందని, ఐటీ పట్ల శ్రద్ధ లేదని కొందరు అపోహ పడుతుంటారు. అటువంటి అపోహలకు ఏ మాత్రం ఆస్కారం లేదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఐటీ ఎక్‌పోర్ట్స్ 2000-01 వ సంవత్సరంలో రూ.2001 కోట్ల రూపాయలు , 2001-02 వ సంవత్సరంలో 2895 కోట్లు, 2002-03లో రూ.3668కోట్లు, 2003-04లో రూ.5025కోట్లు ఉంది. 2000-01 నుండి 2003-04 వ సంవత్సరం వరకు నాలుగు సంవత్సరాలకు మొత్తం ఐటీ ఎక్స్‌పోర్ట్స్ రూ.13589 కోట్లు. 2004-05 వ సంవత్సరంలో రూ.8145 కోట్లు. ఒకసారే ఎంత జంప్ వచ్చిందో చూడండి. అయితే దీనికి అంతకు ముందు చేసిన ఎఫర్ట్ కూడా కలిసి వచ్చింది. నేను కాదు అనను. తరువాత ఫరదర్‌గా గ్రోత్ ఎట్లా ఉందనే దానికి 2005-06 వ సంవత్సరానికి రూ.12,521 కోట్లు, 2006-07 సంవత్సరానికి రూ.18582 కోట్లు, 2007-08 సంవత్సరానికి 26122 కోట్లు. 2008-09 వ సంవత్సరానికి సంబంధించి ఇంకా ఫిగర్స్ రాలేదు. ఈ నాలుగు సంవత్సరాలకు కలిపి రూ.65370 కోట్లు ఐటీ ఎక్‌పోర్ట్సు మన రాష్ట్రం నుండి జరిగాయి. ఐటీ డిపార్ట్‌మెంట్‌కు కూడా తగిన ప్రోత్సాహకాలు ఇస్తూ ఐటీ ఇండస్ట్రీ బాగా పనిచేయడానికి, ఐటీ కున్న ప్రాముఖ్యత తగ్గకుండా ఉండటానికి చూసేదానికి కూడా ప్రయత్నం చేస్తున్నామనే మాటను మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్‌హెచ్‌జి గ్రూపులకు కవరేజి అండర్ బ్యాంకు లింకేజీ విషయానికి వస్తే ఇది ఒక పెద్ద ఉద్యమంలాగా వచ్చింది. పెద్దలు నారాయణరావుగారు అన్నట్లు ఇది పీవీ గారి ఆలోచన. దీనిని ప్రారంభించిన ఆది పురుషుడు ఆయన. సరే, అంతకు ముందు మన రాష్ట్రంలో కూడా ఇటువంటి పథకం అమలుజరుగుతోంది. కాకపోతే ఇప్పుడు మల్టీఫోల్డ్‌గా పెరిగింది. యాక్టివిటీస్ కాని, బ్యాంక్ లింకేజెస్ కాని, బాగా పెరిగాయి. యాక్చ్యువల్‌గా ఇక్కడ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వడంలో ఉద్దేశం ఏమిటంటే ఇక్కడ ఉన్న వారంతా మేధావులు కాబట్టి వారు బయటకు అప్రిసియేట్ చేయలేకపోయినా లోపల మనస్సులో అయినా బాగానే చేస్తున్నారని అనుకుంటారు కదా. అందరూ బయటకి అనలేరు. కొందరికి రెస్ట్రిక్షన్స్ ఉంటాయి కదా.

(నవ్వులు)

అధ్యక్షా, వీరభద్రరావు గారు కాలాతీతమవుతుందంటున్నారు కాబట్టి చాలా స్కిప్ ఓవర్ చేస్తున్నాను. 1999-2000 వ సంవత్సరం నుండి 2003-04 వ సంవత్సరం వరకు కూడా ఐదు సంవత్సరాల కాలంలో టోటల్‌ప్లాన్ మీద బడ్జెట్ ఎక్స్‌పెండిచర్ రూ.43751. 84 కోట్లు అయితే దానిలో యాక్చ్యువల్ ఎక్స్‌పెండిచర్ రూ.38524.38కోట్లుగా ఉంది. అంటే పెర్సెంటేజ్ వైజ్‌గా చూస్తే 88.05 శాతం. అధ్యక్షా, ఇంత ఇబ్బందికరమైన పరిస్థితులలో కూడా ఆ పెర్సెంటేజ్ తగ్గకుండా 83.26 శాతం అమలు చేస్తున్నాం.

రా.7.20

అధ్యక్షా, నేను చాలా మెటీరియల్ తెచ్చానుగానీ, వినే ఓపిక మిత్రులలో పోతుంది. నాకు కూడా గడియారం వంక చూస్తే....... ఒక ఎడ్ల జత పొలాన్ని బాగా దున్నిందట. దున్నిన తరువాత వెనక్కి తిరిగి చూసి అమ్మో ఇంత దున్నామా అని గుండె ఆగి చనిపోయిందట. అలాగే నేను కూడా మాట్లాడడం మొదలు పెట్టి రెండు గంటల పదిహేను నిముషాలు అయింది. అందువల్ల నేను గౌరవ సభ్యులను కోరేది రాష్ట్ర రెవెన్యూని, స్టేట్ వెల్ఫేర్‌ను దృష్టిలో పెట్టుకొని పార్టీలకతీతంగా ఎవరు ఏ రకమైన సలహా ఇచ్చినా స్వీకరించడానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందని తెలుపుతున్నాను. నిర్మాణాత్మకమైన సలహాలు, అలాగే మంచి ఎక్కడ నుండి వచ్చినా, ఏ పార్టీ వైపు నుండి వచ్చినా వినడానికి, ఆలోచించడానికి అవసరమైతే మా విధానాలను ఆ మేరకు మార్చుకోడానికి మాకేమీ భేషిజం, అభ్యంతరం లేదని తెలియచేస్తున్నాను. రాష్ట్ర ప్రగతికోసం కృషి చేసేటువంటి ప్రయాణంలో మీ అందరి తోడ్పాటు కావాలని వినయపూర్వకంగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The House is adjourned to meet again tomorrow at 10.00 a.m.,

(The House then adjourned at 7.21 p.m. to meet again at 10.00 a.m., on Thursday the 6th August, 2009)